అమృతాంజనవారి
గ్రామరమంధు
అన్ని చర్మ వ్యాధులకు

ఆంధ్రపత్రిక

అమృతాంజనము
అన్ని నొప్పులకు దివ్యామృతము

The Andhra Patrika - Madras సంపుటం 43. సంచిక 329 FOUNDER: DESODHARAKA K. NAGESWARA RAO మంగళవారం 5-3-1957 Reg. No. M. 1118 6 పేజీలు 1 అణా

పారిశ్రామిక వివాదాల పరిష్కార వ్యవస్థకు పరీక్ష

అపెలేట్ ట్రిబ్యునల్ తీర్పుపై బొగ్గుగనుల యజమానుల అప్పీలు

సుప్రీంకోర్టులో త్వరలో విచారణ ప్రారంభం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

న్యూఢిల్లీ, మార్చి 4: బొగ్గుగనుల పనివారి కోరికలపై విచారణ జరిపి లేబర్ అప్పిలేట్ ట్రిబ్యునల్ ఇచ్చిన తీర్పుపై బొగ్గుగనుల యజమానులు సుప్రీమ్‌కోర్టుకు అప్పీలు చేశారు. ఈఅప్పీలు వచ్చేవారం సుప్రీంకోర్టులో విచారణకు రావచ్చునని తెలుస్తున్నది. అప్పీలుపై తీర్పు ఇచ్చేవరకు ట్రిబ్యునల్ తీర్పు అమలులోనికి రాకుండా ఉత్తర్వు జారీచేయమని యజమానులు అభ్యర్థించారు.

ఈ సందర్భంలో సుప్రీంకోర్టుఇచ్చే తీర్పును విశేషమైన శ్రద్ధతో పరిశీలించవలసి ఉంటుంది. ఈ తీర్పు అమలు జరగడంమీద దేశంలో పారిశ్రామిక వివాదాలను నిష్పాక్షికమైన ట్రిబ్యునల్స్ నిర్ణయాలద్వారా పరిష్కరించడానికి నెలకొల్పిన వ్యవస్థ భవితవ్యం ఆధారపడి ఉంటుంది.

ఈ సందర్భంలో లోగడ బాంకు పనివారి విషయంలో ట్రిబ్యునల్ ఇచ్చిన తీర్పువిషయం పరిశీలించడం అవశ్యకం. ట్రిబ్యునల్ ఇచ్చిన తీర్పును భారతప్రభుత్వం మార్చు చేసినది. దానితో బాంకుపనివారు ఆందోళన ప్రారంభించారు. భారత ప్రభుత్వ వర్గాలు మరొక పర్యవసానం ఏమంటే అప్పట్లో కేంద్ర ప్రభుత్వ కార్మిక శాఖ మంత్రిగా ఉన్న శ్రీ వి. వి. గిరి తమపదవికి రాజీనామా ఇవ్వడం అప్పీలేట్ ట్రిబ్యునల్ ఇచ్చినతీర్పు తమ కోరికలను సంతృప్తిపరచ లేకపోయిన కారణంచేత బాంకుపనివారు సమ్మె సాగించారు. అంతిమంగా భారతప్రభుత్వం లొంగి, బాంకుపనివారి కోరికలు అన్ని తీర్చుతూ ఆ తీర్పును మరల మార్పుచేసినది.

ఇంకొక విధంగా చెప్పాలంటే నిష్పాక్షికమైన మధ్యవర్తి నిర్ణయం కార్మికుల ప్రయోజనాలను మాత్రమే దృష్టిలో పెట్టుకుని మార్పు చేయడమైనది. ఈ దృష్ట్యా పరిశీలించితే, మధ్యవర్తి నిర్ణయంద్వారా కార్మిక వివాదాల పరిష్కారానికి నెలకొల్పిన వ్యవస్థ ఉపయోగం, విలువ కొంత తగ్గినట్లు గోచరించగలదు.

"ఈ రకమైన వివాదాలు పరిష్కరించడంలో కార్మికులు, యజమానుల క్షేమమే కాక ప్రజల క్షేమంకూడా దృష్టిలో పెట్టుకోవాలన్న అభిప్రాయం మాకు వచ్చినది. ప్రజాక్షేమం కొపాడవలసిన బాధ్యత మామీదఉన్నది. అదే విధంగా ప్రజాభిప్రాయాన్ని మన్నించవలసిన బాధ్యతకూడా మాపై ఉన్నది. ప్రజలలో కలిగిన మానసిక వికాసానికి మేముకూడా కొంతవరకు వారుకూలము. ప్రజా క్షేమానికోసం క్రమంచి కష్టపడి పనిచేసేవారికి తినుమాత్రం జీవనాధారం కల్పించకపోతే ప్రజలు సంతృప్తి చెందరు. సోషలిస్టు సామాజిక వ్యవస్థానిర్మాణంలో ఇది మొదటి మెట్టు మాత్రమే."

ద్వివిధాభిప్రాయాలు

ఈ పరిస్థితి దృష్ట్యా రెండు విధాలు అయిన అభిప్రాయాలు ఇక్కడ ప్రచారంలోనికి వచ్చినవి. ట్రిబ్యునల్స్ మీద అధికారం భారతప్రభుత్వ కార్మికశాఖకు లేకుండాచేసి, వాటిని న్యాయశాఖ అధికారంక్రింద ఉంచాలని కొందరి మతం. ఆనాడు ట్రిబ్యునల్స్ కేవలం తమకు నివేదన జరిగిన జవాబులు మాత్రమే పరిశీలించడానికి అవకాశం ఉంటుందని, సోషలిస్టుసమాజ వ్యవస్థానిర్మాణానికి కంకణం కట్టుకున్న వాటివలె అవి నటించడానికి అవకాశం ఉండదని వారు చెబుతున్నారు.

మరికొందరు హైకోర్టులలో న్యాయమూర్తులుగా వ్యవహరించి ఆ పదవుల నుంచివిరమించుకున్నారని, ఇతరన్యాయమూర్తులను మాత్రమే ట్రిబ్యునల్స్‌కు నియమించడాన్ని ఆక్షేపిస్తున్నారు. ప్రభుత్వ నిర్వహణంలో అనుభవం గడించుకున్న అధికారులను ట్రిబ్యునల్స్‌కు నియమించినట్లయితే వారు తమ నిర్ణయానికి వచ్చిన సమస్యల మంచి చెడ్డలు పరిశీలించి సక్రమమైన పరిష్కార మార్గాలు సూచించగలరని వారి అభిప్రాయం.

భారత ప్రభుత్వం కార్మిక రంగంలో, అనుసరిస్తున్న విధానం ఇంతవరకు ఉత్పత్తి విషయాన్ని పట్టించుకొన లేదని కొందరు భావిస్తున్నారు. వారు ఆర్థికశాఖా మంత్రి శ్రీ టి. టి. కృష్ణమాచారి చేసిన ప్రతిపాదనను బలపరుచుతున్నారు. కార్మికులు అందరికి వర్తించే జాతీయ కనీస వేతనం నిర్ణయించాలని, దానికి తక్కువగా ఏ కార్మికునికి వేతనం లభించకుండా హామీ ఇవ్వాలని శ్రీ కృష్ణమాచారి సూచించారు. దానికి మించి ఉత్పత్తి పెరుగుదలకు అనుగుణంగా కార్మికుని వేతనం కూడా పెరగాలని శ్రీ కృష్ణమాచారి ప్రతిపాదించారు. కార్మికుని పని పట్టి వేతనం ఇవ్వడమే ఈవిధాన లక్ష్యం.

బొగ్గుపనివారి కోర్కెలు

బొగ్గు పనివారి విషయంలో ట్రిబ్యునల్ ఇచ్చిన తీర్పు ముఖ్యంగా గతించిన కాలానికి కూడా వర్తించే విషయంలో చాల తీవ్రమైన భేదాభిప్రాయాలు ఏర్పడినవి. అయినా భారత ప్రభుత్వం ఆనిర్ణయాన్ని మార్పుచేయలేదు.

రేపు సుప్రీమ్ కోర్టు ఇచ్చే తీర్పు విషయంలో కూడా ప్రభుత్వం అట్టి వైఖరినే అవలంబించే పక్షంలో, మధ్యవర్తి నిర్ణయం ద్వారా కార్మిక వివాదాలు పరిష్కరించడానికి నెలకొల్పిన వ్యవస్థ పట్ల విశ్వాసం పెంపొందడానికి అవకాశం అధికంగా ఉంటుంది.

పారిశ్రామికవివాదాల చట్టసవరణ?

బొగ్గుపనివారి తగాయిదా విషయంలో ప్రభుత్వం మొదట పారిశ్రామిక వివాదాల చట్టం సవరణచేయాలని అనుకున్నది. తాను ఇవ్వబోయే నిర్ణయం ఫలితంగా బొగ్గు పరిశ్రమలో సంభవించే ఆర్థిక పరిణామాలుకూడా ట్రిబ్యునల్ పరిశీలించడానికి అవకాశం కల్పించడమే సవరణ ఉద్దేశ్యం. ఇట్టి సూచన మొదటిసారి 2 గంటల్ క్రింటట జరిగినది. అయినా అది నేటి వరకు ఆలోచనలో ఉన్నది.

ట్రిబ్యునల్ తీర్పు ఇవ్వడంలో అవలంబించిన వైఖరి పట్ల పరిశ్రమల యజమానులు, ప్రభుత్వ శాఖలుకూడా కొంత ఆందోళన వెలిబుచ్చుతున్నట్లు తెలుస్తున్నది. ముఖ్యంగా బొగ్గుపనివారి తగాయిదా విషయంలో ట్రిబ్యునల్ అవలంబించిన వైఖరిని వారు ప్రత్యేకంగా ఉదాహరిస్తున్నారు.

తీర్పుఇస్తూ ట్రిబ్యునల్ ఈ క్రింది విధంగా చెప్పినది:

న్యాయమూర్తిగా సర్కార్ పదవీ స్వీకారం

న్యూ ఢిల్లీ, మార్చి 4: సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా కలకత్తా హైకోర్టు న్యాయమూర్తి శ్రీ అమల్ కుమార్ సర్కార్ ఈరోజు పదవీ స్వీకారం చేశారు. సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి శ్రీ యస్.ఆర్. దాస్ ప్రమాణ స్వీకారం చేయించారు.

బ్రిటన్ అమెరికాలకు మళ్లీ ఒకే విధానం

బెర్ముడా చర్చలపై బ్రిటిష్ ప్రధాని ఆశలు

లండన్, మార్చి 4: ఈ నెల 21న బెర్ముడాలో అమెరికా అధ్యక్షుడు ఐసెన్‌హోవర్‌తో జరిగే చర్చలపై, కొండంత ఆశపెట్టుకొని ఉన్నానని బ్రిటిష్ ప్రధాని శ్రీమాక్మిలన్ చెప్పారు. ఈ సంప్రదింపుల వల్ల ఇక ముందు ఈ ఉభయ దేశాలు ఒకే విధానాన్ని అవలంబించడానికి తగిన పునాది ఏర్పడగలదని ఈయన భావిస్తున్నారు. అమెరికా, బ్రిటన్ పరస్పరం విస్పష్టంగా అవగతం చేసికొనడం అన్నది ప్రాథమికంగా అవసరమని కూడా ఈయన అన్నారు. వచ్చే గురువారం నాడు జరిగే పశ్చిమ బ్రిస్టల్ ఉప ఎన్నికలో కన్సర్వేటివ్ అభ్యర్థి రాబర్ట్ కుక్ కు వ్రాసిన లేఖలో ఈ విషయాలను శ్రీ మాక్మిలన్ పేర్కొన్నారు.

నాగార్జున సాగరం కాల్వలకు ఇద్దరు ప్రధాన ఇంజనీర్లు కావాలి

ప్రవీణుల అభిప్రాయం: రెండు వైపుల పనికీ ఒకేరకం టెండర్లు

('ఆంధ్రపత్రిక' ప్రతినిధి)

హైదరాబాదు, మార్చి 4: నాగార్జునసాగరంప్రాజెక్టు కుడికాలవ తవ్వకంపని టెండరుధరలూ, ఎడమకాలవతవ్వకం పని టెండర్లూ సమంగా ఉండేట్టుచూడాలని ప్రవీణులసంఘం చేసిన సిఫార్సును నాగార్జునసాగరంప్రాజెక్టు నిర్వహణసంస్థ ఆమోదించింది. కంట్రాక్టర్లకు తాత్కాలికంగా కొన్ని ధరలను నిర్ణయించి, ఏప్రిల్ మొదటితేదీనుంచీ మళ్లీ ఖరారు ధరలను నిర్ణయించవలసిందిగా ప్రభుత్వం ఉత్తరువులు జారీ చేసింది.

ఎడమకాలవ టెండరు ధరలు కుడికాలవ టెండరు ధరలకు రెట్టింపుగా ఉన్నవనే ఆందోళన కంట్రాక్టర్లలోనూ అధికారులలోనూ బయలుదేరింది. దానిపై నాగార్జున సాగరం ప్రాజెక్టు నిర్వహణసంస్థ నియమించిన ప్రవీణుల సంఘం సిఫార్సుల ననుసరించి రెండు వైపుల కాలవలకూ ఒకేరకం ధరలను నిర్ణయించారు.

ప్రస్తుతం కుడి, ఎడమ కాలవల పని ఒకే ఒక ప్రధాన ఇంజనీరు ఆధ్వర్యాన జరుగుతోంది. రెండు కాలవల పనిచురుగ్గా జరగాలంటే ఇద్దరు ప్రధానఇంజనీర్లుండాలనీ, ఒకరు చాలరనీ అధికారవర్గాలలో ఒక అభిప్రాయం ఉన్నది.

ఆంధ్రప్రదేశ్ ఏర్పాటయ్యేవరకూ కుడి, ఎడమ కాలవలకు విడి విడిగా ప్రధాన ఇంజనీర్లుండేవాళ్లు.

రు 30 కోట్లు ఖర్చు అయ్యే ఆనకట్టకు ఒక ప్రధాన ఇంజనీరున్నప్పుడు రు 60 కోట్లు వెచ్చించాలనే కుడి కాలవకూ, రు 30 కోట్లు వెచ్చించాలనే ఎడమ కాలవకూ విడి విడిగా ప్రధాన ఇంజనీర్లను నియమిస్తే పని చురుగ్గా జరగడానికి దోహదమేర్పడుతుందని ప్రవీణులు అభిప్రాయపడుతున్నారు.

1957-58 సం॥రానికి కుడికాలవకు రు 1½ కోటి, ఎడమ కాలవకు రు 1 కోటి మాత్రమే కేటాయించినందున ఇప్పుడు 2 కాలవలకూ విడివిడిగా ఇద్దరు ప్రధాన ఇంజనీర్లు అనవసరమని ప్రభుత్వం అభిప్రాయం పడిందట.

కుడికాలవతవ్వకంపనిలో రోజుకు ఇప్పుడు 12 వేల మంది కూలీలు పనిచేస్తున్నారు. పని ముమ్మరంగా జరిగేప్పుడు రోజుకు 20 వేలమంది జాకా పనిచేస్తారు.

ఆనకట్టనుంచి మొదటి అయిదు మైళ్ళూ కొండలు చదునగొట్టి గోడలను కట్టాలి కనుక ఆపని కొంత ఆలస్యంగా ప్రారంభించాలని నిర్ణయించారు. ఇప్పుడు కుడికాలవ రెండు మైళ్లు నుంచి 17వ మైలుదాకా తవ్వకం పని జరుగుతోంది. హీరాకుడ్ నుంచి తవ్వకం యంత్రాలు వస్తున్నాయి.

ఎడమ కాలవ 8 మైళ్ళ తవ్వకం పనిని భారత సేవక్ సమాజ్‌కు ప్రభుత్వం కేటాయించింది. ఆ పని చక్కగా జరగడం లేదని ప్రభుత్వం అభిప్రాయ పడిందట. అందువల్ల కుడివైపు పెద్ద కాలవ కాక పిల్ల కాలవ తవ్వితే మని భారతసేవక సమాజ ఆంధ్రశాఖ అనగా అందుకు ప్రభుత్వం సుముఖంగా లేదని తెలుస్తోంది.

ఆంధ్రప్రదేశ్‌లో విద్యాపథకాలు

తెలంగాణకు 95 లక్షలు ఆంధ్రకు రు 119 లక్షలు

హైదరాబాదు, మార్చి 4: 1957-58 లో తెలంగాణా ప్రాంతంలో విద్యాభివృద్ధికి వివిధ రంగాలకు కొత్త పథకాలకు రాష్ట్రప్రభుత్వం రూ 95 లక్షలు కేటాయించిందని తెలిసింది. ప్రాథమిక విద్య, సెకండరీ విద్య, కళాశాల విద్యాపథకాలన్నీ ఇందులో ఉన్నవి.

1957-58 వ సంవత్సరానికి ఆంధ్ర ప్రాంతానికి ఈ పద్దున రు 119 లక్షలు కేటాయించారు. రెండు ప్రాంతాలకు కలిపి రు 214 లక్షలు కేటాయించారట.

మూడువందలూ, అంతకు మించిన జనాభాగల ప్రతిగ్రామానికీ ప్రాథమిక పాఠశాల ఒక దానిని ఏర్పాటు చెయ్యాలనే పథకాన్ని క్రమంగా ప్రభుత్వం అమలు చేస్తున్నది. ఉన్నత పాఠశాలకు గ్రంథాలయాలూ, పరికోధనల పరికరాలను వచ్చే రేడు ఎక్కడగా ఏర్పాటు చేస్తారని తెలుస్తున్నది.

జూన్‌లో అఖిలాంధ్ర పరిషత్తు యేర్పాటు

రెండు నెలల్లో నిబంధనావళి పూర్తి అవుతుందని రామానుజరావు ప్రకటన

హైదరాబాదు, మార్చి 4: "ఇక రెండు నెలల్లో అఖిలాంధ్ర సాహిత్య పరిషత్తు నిబంధనావళి ముసాయిదా తయారవుతుంది. ఈ నిబంధనావళిని ఆమోదించి, అఖిలాంధ్ర సాహిత్యపరిషత్తును ఏర్పాటు చేసేందుకు బహుశా జూను నెలలో సమావేశం జరుగుతుంది. ఆంధ్ర సాహిత్య రంగంలో కృషిచేస్తున్న రక రకాల సంస్థలకూ జూన్‌లో జరిగే సమావేశంలో ప్రాతినిధ్యంఇచ్చేందుకు అవసరమైన ప్రయత్నాలు జాగ్రత్తగా చేస్తున్నాం." అని అఖిలాంధ్ర సాహిత్య పరిషత్తు నిర్మాణం సందర్భంలో ఇటీవల ఏర్పాటు చేసిన సంఘం సమావేశకర్తలలో ఒకరయిన శ్రీ దేవులపల్లి రామానుజరావు ప్రకటిస్తున్నారు.

ప్రకటనలో ఇట్లా ఉన్నది: "అఖిలాంధ్ర సాహిత్యపరిషత్తు నిర్మాణం సందర్భంలో ప్రముఖ వ్యక్తులూ, సాహిత్య సంస్థల ప్రతినిధులు అనేకమంది నాకు చాలా జాబులు వ్రాశారు. అఖిలాంధ్ర సాహిత్య పరిషత్తు నిబంధనావళిని రూపొందించి, ఆ నిబంధనావళిని ఆమోదించేందుకు సాహిత్యరంగంలో పని చేస్తున్న రకరకాల సంస్థల ప్రతినిధుల సభను ఏర్పాటుచేసేందుకు నియమించిన సంఘం సమావేశకర్తలలో నేను ఒకణ్ణి. కనుక ఆహోదాలో ఈ ప్రకటన చేస్తున్నాను. యావధాంధ్రుల ప్రాతినిధ్యం వహించే సంస్థగా అఖిలాంధ్ర సాహిత్యపరిషత్తును ఏర్పాటు చెయ్యాలనే ఏకగ్రీవాభిప్రాయం నాకు వచ్చినజాబులలో స్పష్టమయింది; ఇంకా అనేక సూచనలు కూడా ఈజాబులలో వచ్చినవి. ముసాయిదా నిబంధనావళిని తయారుచేసే సందర్భంలో ఈ సూచనలన్నింటినీ సమగ్రంగా పరిశీలిస్తాం. అభిరుచి, ఆసక్తిగల వారందరూ సూచనలు చేయవచ్చునని విన్నవిస్తున్నాను.

ఈ నెలాఖరులోగా ఉపసంఘం సమావేశ ముపుతుంది; ముసాయిదా నిబంధనావళి రెండునెలల్లోతయారవుతుంది. ముసాయిదా నిబంధనావళిని ఆమోదించి, అఖిలాంధ్ర సాహిత్యపరిషత్తును ఏర్పాటుచేసేందుకు ఆంధ్రసాహిత్య రంగంలో కృషి చేస్తున్న రకరకాల సంస్థల ప్రతినిధుల సమావేశం బహుశా జూన్‌లో జరుగుతుంది. ఈ సమావేశాన్ని ఎప్పుడు జరిపితే బాగుంటుందనే విషయంగురించికూడా సూచనలు చేయవలసిందిగా కోరుతున్నాము."

"మన పత్రికల్లో ఈ విషయమై వెలువడిన అభిప్రాయాలనుకూడా చూచాను. అఖిలాంధ్ర సాహిత్య పరిషత్తు ఏర్పాటును అనికూడా సమర్థిస్తున్నవి. పత్రికలు కూడా కొన్ని సూచనలు చేసినవి. ముసాయిదా నిబంధనావళిని తయారుచేసేప్పుడు వీటన్నింటినీ పరిశీలిస్తామని హామీ ఇస్తున్నాను. ఫీబవరిలో ఏర్పాటయిన సంఘం కేవలం హైదరాబాదు నగరాన్ని మాత్రమే దృష్టిలో పెట్టుకుని పనిచేయ్యదని స్పష్టంగా చెబుతున్నాను. ఈసందర్భంలో ఏ సంఘం ఏర్పాటయినా యావదాంధ్ర ప్రాంతానికీ అందులో ప్రాతినిధ్యం ఉండితీరాలి. ఆంధ్ర సాహిత్య రంగంలో పనిచేస్తున్న సంస్థలన్నింటికీ ఆహ్వానాలు పంపించే ఏర్పాట్లు జరుగుతున్నవి; కనుక యీ సందర్భంలో సందేహాలు అవసరం. ఆంధ్ర సాహిత్యరంగంలో కృషి చేస్తున్న వారందరి సహకారమూ అభ్యర్థిస్తున్నాను. వారందరి సహకారంలో తెలుగు సాహిత్యరంగంలో పనిచేస్తున్న వారందరికీ ప్రాతినిధ్యం వహించే అఖిలాంధ్ర సాహిత్య పరిషత్తును ఏర్పాటు చేసుకోగలమని ఆశిస్తున్నాను."

ప్రజాస్వామ్యానికి మచ్చుతునక

అంబాలా, మార్చి 3: భారత ప్రజాస్వామ్యంలో మతానికి ప్రాధాన్యం లేదన్న అంశం, యీనియోజకవర్గంలో జరిగిన ఎన్నికద్వారా స్పష్టం అయింది. నగర నియోజకవర్గంలోని 57,928 మంది ఓటర్లలో ఒకే ఒక ముహమ్మదీయ ఓటరు ఉన్నాడు. ఇతడే ఇక్కడ కాంగ్రెస్ అభ్యర్థి కూడా. శ్రీ అబుల్ గఫార్ ఖాన్ అనే యీ కాంగ్రెస్ అభ్యర్థి, 6 వేల ఓట్ల తేడాతో జనసంఘం అభ్యర్థిని ఓడించి శాసనసభకు ఎన్నిక అయినారు.

ఓట్లపెట్టెకుపూజ, నైవేద్యం

బోరంగబాద్, మార్చి 3: భోపాల్ రాష్ట్ర నియోజకవర్గంలో యిహాళ ఒక స్త్రీ నోటరు ఓట్లపెట్టెలను పసుపు కుంకుమతో పూజచేసి గోధూమపుంట నిరివిగా పంపటానికిగానూ, ఓట్ల పవిత్ర అనుగ్రహంకోసం దీర్ఘసమాధిలో మునిగిపోయింది.

ఈ ఓటరు లోపలినుంచి ఎంతకూ బయటకు రాకపోయేసరికి అధికారి లోనికివెళ్లి చూచగా యీ దృశ్యం ఆయన కంటపడింది.

ఇదేమని అధికారి అడిగేసరికి ఓటు కానిచోటంలోపాటు, ఓట్ల దేవతకు నైవేద్యంగా యిన్ని గోధుమలు గూడా పెట్టెలలో పోశానని యీమె జవాబు.

మరల్లో చేరిన ఉద్దేశ్యం

పాకిస్తాన్ విదేశాంగ విధానంయొక్క అసలు అర్థాన్ని వివరిస్తూ, ఈ అన్ని దేశాలూ కలిసి, మనకు ఆ కాశ్మీరును కాస్తా ఇప్పిస్తాయనే, ఈ పాశ్చాత్య రాజ్యాల ముఠాలో చేరాముఅన్నారు. "మీరు బ్రిటన్‌ను ఏమీ అనబోకండి. మనం గూడా తిడితే ఆ దేశం ఏమైపోతుంది. శ్రీ నెహ్రూ తిడుతున్నాడు చాలే! మనం తిడితే, బ్రిటన్ భారతదేశంతో కలుస్తుంది. అప్పుడు మనపని సున్నా అవుతుంది. మనవల్ల బ్రిటన్‌కు ఏమీ లాభం లేదు. మనం లాభంకోసమే బ్రిటన్‌ను ఏమీ అనకూడదు అన్నారు.

నెహ్రూ పట్టుదల సడలిందట

కాశ్మీర్‌ను గురించి మాట్లాడుతూ, శ్రీ సురావర్దీ చెప్పిన మాటలు ఇవి: "కాశ్మీర్ సమస్యగురించి మన ప్రయత్నం సాగుతూనే వుంటుంది. కాశ్మీర్ పాకిస్తాన్‌లో చేరిపోయేదాకా, ఈ ప్రయత్నం సాగుతుంది. ఇప్పుడు భారతదేశంలో ఎన్నికలు జరుగుతున్నవి. ఎన్నికల విషయంలోకాని, ఉత్తరప్రదేశ్ మంత్రులు కాంగ్రెసు ప్రముఖులు స్వాగతమిచ్చారు.

అమెరికా కొత్తరాయబారి బంకర్

న్యూఢిల్లీ, మార్చి 4: భారతదేశంలో అమెరికా రాయబారిగా నియమితుడైన శ్రీ ఎల్స్‌వర్త్ బంకర్ ఈరోజు ఉదయం రాష్ట్రపతి రాజేంద్రప్రసాద్‌కు తమ అధికారపత్రాలను సమర్పించారు. భారతదేశంలో జరుగుతున్న ఎన్నికలు భారతదేశానికి వ్యక్తులపైనగల గౌరవానికీ, స్వేచ్ఛా సూత్రాలకు నిదర్శనమంటూ, ఈ సమయంలో భారత, అమెరికాలు ఒకే దృక్పథంతో ఉన్నాయన్నారు.

ప్రధాన మంత్రి నెహ్రూ

అలహాబాదు, మార్చి 4: ప్రధాన మంత్రి శ్రీ జవహర్‌లాల్ నెహ్రూ విమానంలో కాన్పూరు వెళుతూ యీ మధ్యాహ్నం యిక్కడికి దిగారు.

వధువు కావలెను

"శూన్యమియు, కామర్సు గ్రాడ్యుయేటు, ఇంకను పైకి చదువుచున్న ఆంధ్ర బ్రాహ్మణ (22) యువకునికి అందమైన విద్యావతియు, గృహకార్యములందు తీర్థురాలునగు బ్రాహ్మణ యువతి కావలెను. బాక్సు నం. 490, C/o "ఆంధ్ర పత్రిక" మద్రాసు-1 కి వ్రాయుడు.

సింధియా

మదరాసు/రంగూన్

ఎం. వి. "సోనావటి"

6-3-57 తేదీన ప్రయాణమగును.

పూర్తి స్వేచ్ఛద్వ మ. 4 గంటలకు ప్రయాణీకులు నౌకలో ఎక్కుటకు ఏర్పాట్లు ప్రారంభింపబడును. స్టీమరు సా. 6 K॥ లకు బయలుదేరును.

ఇతర వివరములకు ఏజెంట్లకు వ్రాసి తెలిసికొనవలెను.

ఏజెంట్లు:

కే. పి. వి. మేక్ మహమ్మద్ రావుధర్ & కంపెనీ,

41, లింగిచెట్టి వీధి, మదరాసు1.

ఫోన్: నెం. 4972/8.

వేలము నోటీసు

విశాఖపట్టణములో వున్న కింగ్ జార్జి హాస్పిటల్ ఆవరణమునందు, 14-3-57 సాయంత్రము 3 గం॥లకు 1940 మోడలు పెట్రోలువల్ల నడుపబడు షెవర్‌లెట్ ఆంబులెన్సు వాన్ A D V 103 బహిరంగముగా వేలము వేయబడును. ఈ వేలము కమీషనరు, టాన్సుపోర్టు, ఆంధ్రప్రదేశ్ వారిచే భాగం చేయవలసియుంటుంది. వివరములకు యీ క్రిందివారికి తమ స్వంత అడ్రస్సు గల కవరు పంపి తెలుసుకొనవచ్చును.

సూపరింటెండెంటు,
కింగ్ జార్జి హాస్పిటల్
విశాఖపట్టణము.

భారత తంతితపాలా శాఖ

కర్నూలు యింజనీరింగ్ డివిజనులలో 1957-58 వ సం॥నకు మూడు జోనులుగా విభజింపబడిన అనగా గుంటూరు, నెల్లూరు, కడప, చిత్తూరు, అనంతపూరు కర్నూలు జిల్లాలలోని భారత తంతి తపాలా భవనములకు రూ 5000 అంతకన్న తక్కువ కిమ్మత్తుచేసే బారిక మరమ్మత్తులకు, చిన్న చిన్న పనులు చేయుటకుగాను స్టేట్ పబ్లిక్ వర్క్సు డిపార్టుమెంటు, మిలిటరీ యింజనీరింగ్ వర్క్సు, హైవేస్ సెంట్రల్ పబ్లిక్ వర్క్సు డిపార్టుమెంటు, మరియు రైల్వేలచేత ఆమోదింపబడిన కంట్రాక్టర్ల వద్దనుండి కర్నూలు డివిజనల్ ఇంజనీరు, టెల్స్, వారిచేసీల్డు టెండర్లుకోరబడుచున్నవి. టెండర్లు అందుకొనబడుటకు ఆఖరు తేది 24-3-57. టెండరుఫారములు, తదితర వివరములు ఫారము 1-కి రూ 2 చెల్లించి పై తెలిపిన వారినుండి పొందవచ్చును. DA 80 (2)

ప్రకటన

1957-58 వ సంవత్సరమునకు పేటపాలెం పంచాయతీ (బాపట్ల తాలూకా) మార్కెట్టు, కార్టుస్టాండు జంతువుల వధశాలలో (స్లాటర్ హౌస్) ఫీజు వసూలుచేసుకొనేహక్కు పంచాయతీ ఆఫీసువద్ద యీ దినవ సంతకము చేసినవారిచే ది 20-3-57 వ తేది సాయంత్రం 3 గంటలకు వేలము వేయబడును. వేలము షరతులు వివరములు ఆఫీసులో తెలుసుకొనవచ్చును.

ధరావత్తులు రు 300/- రు 200/- రు 100/- క్రమముగా కట్టవలయును.

మరియు పంచాయతీ ఊడ్పు పన్ను వసూలుకు బండి 1-కి నెల 1-కి ఎద్దుకు రూ॥వర్తోపాటు కంట్రాక్టు పద్ధతిపైన 1957-58 వ సంవత్సరము సరఫరా చేయుట కు న్నూ కిరసనాయిలు (నాలుగాలనులుకలది) టిన్ (నాలుగాలనులుకలది) 1-కి ఎంతరేటుకు సప్లయిచేయునది ది 20-3-57 తేది సాయంత్రం వరకు వేలపాటలకు ఈదినవ సంతకము చేసిన వారిచే "టెండర్లు" తీసుకొనబడును. పైదరు వసులకు ధరావత్తు రు 50/-లు చెల్లించవలయును.

(Sd) M. లక్ష్మీకాంతరావు,
ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు,
పేటపాలెం పంచాయతీ, 2-3-57.

టెండరు నోటీసు

తూర్పు గోదావరి జిల్లాబోర్డువారి యాజమాన్యములో నున్న యీ దిగువ సూచింపబడిన భోజనశాలలకు వానికి అనుబంధముగా నున్న విద్యార్థి భోజన వసతులకు కావలసిన భోజనసామగ్రి ది 1-4-1957 తేది లగాయతు 31-3-58 ఆఖరువరకు సప్లయి చేయుటకుగాను సీలుచేసిన టెండర్లు వేర్వేరు రు ది 12-3-1957 తేది సాయంకాలము 4 గంటలవరకు కాకినాడ తూర్పు గోదావరి జిల్లాబోర్డు ఆఫీసులో తీసుకొనబడును.

(1) పెద్దాపురం.
(2) కత్తిపూడి.
(3) నల్లచెరువు.
(4) రాజానగరం.
(5) పాదగట్లపల్లి.
(6) సామర్లకోట.
(7) కిర్లంపూడి.
(8) ద్రాక్షారామాయలపల్లి.

టెండరు మరతులు, వివరములు గలవో సులు టెండరు ఫారములు జిల్లాబోర్డు ఆఫీసులోను, ఆయా పత్రముల లోను ఉచితముగా దొరకును.

(Sd) ఎ. వెంకటస్వామి,
జిల్లా బోర్డు స్పెషల్ ఆఫీసర్
ప్రతినిధి, తూర్పుగోదావరిజిల్లా బోర్డు ఆఫీసు, కాకినాడ, ది 28-2-1957.

గ్రామీణుల జీవనస్థితి

మరో 1900 గ్రామాలలో నమూనా సర్వే

మద్రాసు, మార్చి 3: గ్రామ జీవనానికి సంబంధించిన వివిధరకాల భోగట్టా సేకరణ కార్యక్రమం నుంచి కొన్ని గ్రామాలలో యీ నెల 15 వ తేదీనుంచి జాతీయ నమూనా సర్వే కార్యాలయం వారు మొదలుపెట్టనున్నారు. పునర్నిర్మితమైన యీ జాతీయ నమూనా సర్వే కార్యాలయం దక్షిణమండలపు కేంద్రం క్రింద మద్రాసు ఆంధ్ర ప్రదేశ్, ఒరిస్సా రాష్ట్రాల విభాగాలు యిమిడి ఉంటాయి. ఆంధ్రప్రదేశ్ ప్రధాన కార్యాలయం హైదరాబాదులో ఉన్నది. దేశములో మొత్తం పైన అయిదు మండల కార్యాలయాలు ఉన్నాయి. దక్షిణ మండల ప్రధాన కార్యాలయం మద్రాసులో ఉన్నది. శ్రీయస్. జగన్నాథరావునాయుడు తాత్కాలికఅసిస్టెంటు డైరెక్టరుగా నియమితులై ఉన్నారు.

గత 6½ యేళ్లుగా ఈ సర్వేపని వివిధ భోగటాల సేకరణ నిమిత్తం 11 ఘట్టాలలో సాగింది. ఇరవల కడపటిఘట్టం లో 1848 గ్రామాల సర్వే గతమాసమే ముగిసింది. గ్రామవాసుల సాంఘిక ఆర్థిక పరిస్థితులకు సంబంధించిన వివరాలు సేకరించటానికి యీ నెల ప్రారంభం కానున్న 12 వ ఘట్టంలో కూడా 1848 గ్రామాలలో యీపని సాగిస్తున్నారు.

పంటల పరిశీలన

ప్రజల సాంఘిక ఆర్థిక స్థితి గతుల వివరాలేగాక మరి 6288 గ్రామాలలో భూముల సర్వే కూడా జరుపుతారు. భూములలో యే యే పంటలు సాగుచేస్తున్నదీ, సాలుకు ఎన్ని సార్లు పంటలు పండేదీ, పల్లపు భూములు మెట్ట భూములవి నీర్దేశం, సాగవుతున్న భూములవి నీర్దేశం మొదలైన వివరాలు సేకరిస్తారు.

గ్రామజీవన భోగట్టా సేకరణకు సంబంధించినంతవరకు, వ్యవసాయ కూలీల ఆదాయము ఖర్చు కూలీల వేతనాల ప్రమాణాలు, వారికి గల ఋణాలు జీవనం అవకాశాలు వంటి వివరాలు తీస్తారు. ఇవే గ్రామాలలో గల కంకరరోడ్లు, మార్కెట్లు, తపాలా ఫీసులు, నూతులు, గొట్టపునూతులు, చెరువులు, రేడియోలు, గ్రంథాలయాలు, వార్తాపత్రికలు సంఖ్యా వివరాలుకూడా సేకరిస్తారు. ఈనమూనా సర్వే పని దేశం మొత్తం పైన సాగుతుంది. వివరాల సేకరణ ఉద్యోగులకు ఆ విషయాలలో తర్ఫీదు అయిన వెంటనే మార్చి 15 తేదీ నుంచి విషయసేకరణ కార్యం ప్రారంభమౌతుంది.

రాష్ట్రంలో చెరుకు పంట

నిరుటికన్నా ఈయేడు ఎక్కువ

హైదరాబాదు, మార్చి 4: 1956 సెప్టెంబరు 25వ తేదీవరకూ రాష్ట్రంలో మొత్తం 98,300 ఎకరాలలో ఈయేడు చెరుకుతోటలు వేశారు. కిందటి సంవత్సరం 87,400 ఎకరాలలో చెరుకుతోటలు వేశారు. అంటే ఈయేడు నూటికి 9.8 ఎక్కువ ఎకరాలలో చెరుకుతోటలు వేశారు. తూర్పుగోదావరి, కడపజిల్లాల్లో ఈయేడు తక్కువ భూములలో చెరుకు తోటలు వేశారని అంచనా. నెల్లూరు జిల్లాలో పంట అసలు లెఖ్ఖకు రాదనవచ్చు; పోతే మిగతా జిల్లాలలో ఈయేడు చెరుకు తోటలువేసిన భూమి ఎక్కువయింది. శ్రీకాకుళం, విశాఖపట్టణం, ఉభయ గోదావరి, చిత్తూరు జిల్లాలలో నే రాష్ట్రం మొత్తంమీదపండే చెరుకులో నూటికి 85 వంతులు పండుతుంది. మొత్తం 2,86,00 టన్నుల బెల్లం తయారుచేయడానికి కావలసిన చెరుకు ఈయేడు పండుతుంది. కిందటి సంవత్సరంకంటే ఈ యేడు నూటికి 5.2 వంతులు ఎక్కువపంట పండుతుందని అంచనా. సగటున ఎకరానికి 6517 టన్నుల చెరుకు పండింది.

82-2/7 పౌనుల మణుగు బెల్లం కాకినాడలో రు. 11-11-0 ఆనకాపల్లిలో రు. 14-2-0, చిత్తూరులో రు. 15 అమ్మింది. కిందటిసంవత్సరం కంటే ధర పెరిగింది.

శ్రీమతి హన్నాసేన్ కాలధర్మం

ప్రముఖ సంఘసేవకురాలు

న్యూఢిల్లీ, మార్చి 4: ప్రముఖ సాంఘిక సేవా కార్యకర్త శ్రీమతి హన్నా సేన్ ఈరోజు ఉదయం మరణించారు. ఈమె వయస్సు 62 ఏండ్లు. ఇటివరలో ఈమె భారతి మహిళా సమావేశానికి అధ్యక్షురాలుగా కూడా వ్యవహరించారు. భారత విద్యాశాఖ ఏర్పాటు చేసిన కేంద్ర విద్యా సలహాసంఘసభ్యులుగా ఉన్నారు. సాంఘికసేవ, శిశు సంక్షేమ కార్యక్రమాలకు సంబంధించిన అంతర్జాతీయ సమావేశాలలో ఈమె భారత ప్రతినిధినిగా పాల్గొన్నారు. ఇక్కడి లేడీ ఇర్విన్ కళాశాలకు ఎన్నికైన ప్రప్రథమ మహిళా డైరెక్టరు. ఈమె కేంద్ర సాంఘిక సంక్షేమసంస్థ సభ్యురాలుకూడా.

పత్రికా రచయితల బాధ్యతలు

యజమానులచేత గుర్తింపజేయాలి

మద్రాసు, మార్చి 3: పత్రికా రచయితలు పత్రికాధిపతులు వ్యవస్థాపకులతో కలిసిమెలిసి వ్యవహారాలను జరుపుకుంటూ తాము వారికి అవసరమనే సంగతిని గుర్తింపచేయాలని డా॥ పి. పి. రామస్వామి అయ్యర్ నిన్న సాయంత్రం రాజాజీ హాలులో మద్రాసు పత్రికారచయితల తృతీయ వార్షిక మహాసభ ప్రారంభోత్సవం చేస్తూ చెప్పారు.

భారత పత్రికారచయితల సమాఖ్య ఉపాధ్యక్షుడు శ్రీ జె. పి. చతుర్వేది సభకు అధ్యక్షత వహించారు.

డా॥ రామస్వామి అయ్యర్ యిలా అన్నారు: "పత్రికా విచారణ సంఘం సిఫార్సులకు ఆధారమైన సాక్ష్యాలను ప్రచురించక ఆ సిఫార్సులను మాత్రమే ప్రచురించడం కొంత అసంగతమైన విషయంగా తోస్తోంది. సిఫార్సులకు మూలాధారాలైన సాక్ష్యాలు లేకుండా సిఫార్సులను చక్కగా అవగాహనం చేసుకోడం కష్టం."

"విచారణ సంఘం సిఫార్సు చేసిన పత్రికల సలహా సంఘం పనులు, బోర్డులు, మెడికల్ కౌన్సిల్ భాగ్యతలకు పోలి ఉంటాయి. పత్రికా రచయితల ఉద్యోగ వ్యవహారాలు, పత్రికల నిర్వహణ విషయాలలో ఏర్పడే సమస్యలను పరిష్కరించుకోటానికి ఈ సంఘానికి అధికారం ఉంటుంది. పత్రికలు ప్రజావాణి కాబట్టి సక్రమమార్గంలో ప్రజాస్వామ్యం సాగటానికి అవి ప్రధాన సాధనాలుగా ఉండవలసి ఉన్నది. అందువల్ల సంపాదకీయ విధానాలేమైనప్పటికీ వార్తల ప్రచురణమాత్రం సరిగా ఉండేటట్లు చూడాలి. ఈ బాధ్యత పత్రికావిలేఖరుల మీదనే గాక వార్తాప్రసార సంస్థలపై ఎక్కువగా ఉన్నది.

ప్రజాస్వామ్యంలో పత్రికా రచయితలకు పత్రికలలో ఉన్నాసరే రేడియో, టెలివిజన్, వార్తాసంస్థలలో ఉన్నాసరే మహోజ్వల భవిష్యత్తు ఉన్నది. వారు తమపని సరిగా చేయటంకన్నా ఘనత వేరేలేదు. ఆ ధర్మములను ఉత్సాహంతో నిర్వర్తించటానికి తగిన హోదా, సంపద అవకాశాలు మీకు లభించగలవని ఆశిస్తున్నాను."

అధ్యక్షోపన్యాసం

శ్రీ జె. చతుర్వేది తమ అధ్యక్షోపన్యాసంలో యీ విధంగా చెప్పారు:

"పత్రికా విచారణసంఘం నివేదికను పార్లమెంటు ఆమోదించినందువల్ల ఆ సిఫార్సులను అమలు పరచవలసిన సైతికబాధ్యత ప్రభుత్వంమీద ఉన్నది. పత్రికా రచయితల కాసనం నిబంధనలు ఆమోదింపచేయటానికి ప్రభుత్వం కాలయాపనం చెస్తోంది. ఈ విషయంలో జోప్యం కలగకుండా ఉండటానికి పత్రికా రచయితలు జాగ్రత్తవహించాలి. పత్రికా రచయితల వేతన నిర్ణాయకసంస్థ తీర్పుకూడా త్వరలో వెలువడి పత్రికా రచయితల స్థితిగతులు చక్కబడగలవని ఆశిస్తున్నాను. పత్రికా రచయితలు అధికుల మధ్య ఉత్పన్నమయ్యే విభేదాలను పరిష్కరించుకోటానికి తమ స్థితిగతులు వృద్ధికావటానికి ఏకమత్యంతో కృషి చేయాలి. పత్రికా రచయితలు యీ విషయాన్ని గుర్తించి అందరూ ఒకే సంఘంలో సభ్యులుగా ఉంటూ దానిని బలపరచాలని కోరుతున్నాను."

మద్రాసు పత్రికా రచయితల సంఘాధ్యక్షుడు శ్రీయస్. ఏ. గణపతి స్వాగతంఇస్తూ పత్రికారచయితలు ఉన్నతత్వృత్తి ప్రమాణాలను అలవరుచుకొని గౌరవ ప్రదంగా తమ విద్యుక్త ధర్మాలను నిర్వహించాలని కోరారు.

ఉప్పాడలో హరిజన సంక్షేమ దినోత్సవం

ఉప్పాడ, మార్చి 1: ఉప్పాడ గ్రామంలో హరిజన సంక్షేమ దినోత్సవం నిన్న జరిగింది. జిల్లా హరిజన సేవక సంఘ నాయకత్వం క్రింద ఉదయం హరిజనులు, సవర్ణులు కలసి గ్రామంలోని వీధులన్నిట ఊరేగింపు జరిపారు. తరువాత గ్రామంలోని మూడు దేవాలయాలలో హరిజనులు, సవర్ణులు కలసి భోజనాలు చేశారు. సాయంకాలం గ్రామ కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ పాలంకి సుబ్బారావు అధ్యక్షతలను బహిరంగ సభ జరిగినది. జిల్లా హరిజన సేవక సంఘ కార్యదర్శి శ్రీ కొ. శేషగోపం, శ్రీ ఫణిశాస్త్రి ప్రసంగించారు.

ఉద్యోగసాధక ఉద్యోగి పర్యటన

హైదరాబాదు, మార్చి 1: నికిందరాబాదులోని అదనపు అసిస్టెంట్ రిక్రూటింగ్ అధికారి శ్రీ తార్‌జిత్‌సింగ్ మార్చి 22 న ఎరుపాలెం, 24, 25 తేదీలలో మధిర, 24, 27 ఖమ్మంమెట్టు, 28, 29 దోర్నకల్ ప్రాంతాల్లో పర్యటిస్తారు.

అదే హోదాలోగల శ్రీ ఎ. ఎ. నుందన్న మార్చి 6, 7 తేదీలలో తాండూరు, 8, 9 గుర్మిట్కల్, 11, 12 యాదగిరి, 13, గుల్బర్గా, 15 అలంద్ లలో పర్యటిస్తారు.

అసిస్టెంట్ రిక్రూటింగ్ అధికారి కెప్టెన్ సి. కె. గోపాల్ మార్చి 16 గజవల్లి, 16 సిద్దిపేట, 17 నర్సాపూర్, 18 జోగిపేట, 19 జహీరాబాద్, 20 సంగారెడ్డి, 21 నుండీ 23 వరకు మెదక్ ప్రాంతాల్లో పర్యటిస్తారు.

కోవెలకుంట్ల ఉన్నత పాఠశాల వార్షికోత్సవం

కోవెలకుంట్ల, ఫిబ్రవరి 28: స్థానిక బోర్డుఉన్నతపాఠశాలల 33వ వార్షికోత్సవం శాసనసభ్యుడు శ్రీ బి. వి. సుబ్బారెడ్డి అధ్యక్షతనను ఈనెల 23 వ తేదిని జరిగినది. కోవెలకుంట్ల పంచాయతి అధ్యక్షులు శ్రీ కె. అంకిరెడ్డి జాతీయ పతాకం ప్రతిష్ఠాపన చేశారు. శాసన సభ్యుడు శ్రీ పి. పి. తిమ్మారెడ్డి ఉపాధ్యాయులకు, విద్యార్థుల తల్లిదండ్రులకు సన్మానితి సంబంధం ఉండాలని సూచిస్తూ విద్యార్థుల కర్తవ్యం గురించి ప్రసంగించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీ జి. గోపాలరావు వార్షిక నివేదిక సమర్పించారు. శ్రీయుతులు పి. రామనాథశాస్త్రి, ఎమ్. మాధ్యా విద్యార్థులలో క్రమశిక్షణ పెంపొందవలసిన ఆవశ్యకతను గురించి మాట్లాడారు. వార్షికోత్సవ సందర్భంలో జరిగిన ఆటలపోటీలలో గెలుపొందిన విద్యార్థులకు శ్రీ సుబ్బారెడ్డి బహుమతులు పంచిపెట్టారు. విద్యార్థులచే విచిత్ర వేషధారణము, వినోద ప్రదర్శనము జరిగినవి. శ్రీ పి. వంకట సుబ్బయ్య వందనసమర్పణ చేశారు.

(స్వ. వి.)

కాకినాడలో మార్కెట్ నిర్మాణం

కాకినాడ, ఫిబ్రవరి 27: స్థానిక పురపాలక సంఘం క్రిందటి ఆదివారం సాయంకాలం ఉపాధ్యక్షుడు శ్రీ గట్టా నారాయణస్వామి అధ్యక్షతనను సమావేశమై ద్వితీయ పంచవర్షప్రణాళిక క్రింద నిర్మించ తలపెట్టిన సూర్యారావుపేట మార్కెట్ అంచనాలను ఆమోదించినది. సిమెంటుధర పెరిగిన కారణంచేత మార్కెట్ నిర్మాణానికి అయ్యే ఖర్చు 1,42,500 రూపాయలకు పెరిగినట్లు అంచనా వేయడమైనది.

పట్టణంలో కలరావ్యాప్తి నిరోధించడానికి ఆధనపు సిబ్బందిని నియమించడానికి పురపాలక సంఘం తీర్మానించినది.

విద్యుచ్ఛక్తి బిల్లులకు చెల్లించవలసిన నిర్బంధం ప్రభుత్వశాఖలకువర్తించకుండా చేసినట్లే పురపాలక సంఘాలకు కూడా వర్తించకుండా చేయమని ప్రభుత్వాన్ని అభ్యర్థిస్తూ సమావేశంలో మరొక తీర్మానం చేయడమైనది. ఆ పౌకర్యం పురపాలకసంఘ అధీనంక్రింద ఉన్న ప్రాంతంలోని ప్రజలకుకూడా కల్పించాలని సభ్యుడు శ్రీ కెండా అప్పారావు సూచించగా, ఆ సూచన ప్రభుత్వానికి నివేదించడం అవుతుందని ఉపాధ్యక్షులు చెప్పారు. స్వ. వి.

ఆకివీడులో బీమా ఏజెంట్ల సమావేశం

ఆకివీడు, ఫిబ్రవరి 28: ఆకివీడు, ఉండి ఫీర్కాలలోని జీవితభీమాసంస్థ ఏజెంట్లు భీమాసంస్థ ఇన్‌స్పెక్టరు శ్రీ నందిగామ రామశేషగిరిరావు గృహంలో నిన్న సమావేశం జరిపారు. బందరు అసిస్టెంట్ డివిజనల్ మానేజరు శ్రీ భాస్కర్ల గోపాలకృష్ణమూర్తి, భీమవరం సబ్‌బ్రాంచిఅసిస్టెంట్ మానేజరు శ్రీ ఎమ్. వి. శాస్త్రికూడా ఈ సమావేశానికి హాజరైనారు. శ్రీ గోపాలకృష్ణమూర్తి ఏజెంట్ బాధ్యతలు వివరిస్తూ ప్రసంగించారు. బాధ్యతలు ఫీర్కాలలోని ఏజెంట్లకు అనతి కాలంలో హెచ్చుమొత్తం భీమా చేయించిన శ్రీ ముదునూరి వెంకట సత్యనారాయణరాజును ఆయన ప్రత్యేకంగా అభినందించారు. ఏజెంట్లకు అధికారులకు శ్రీరామశేషగిరిరావు తేనీటి విందు చేశారు. (స్వ. వి.)

కాళహస్తిలో పంచవర్ష ప్రణాళిక ప్రదర్శనలు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

కాళహస్తి, ఫిబ్రవరి 28: భారత ప్రభుత్వ సమాచారశాఖవారు కాళహస్తిలో మహాశివరాత్రి ఉత్సవాల సందర్భంలో ఏర్పాటుచేసిన పంచవర్ష ప్రణాళిక ప్రదర్శనానికి స్థానిక పంచాయతీ అధ్యక్షులు శ్రీ జయరామరావు గత సాయంకాలం ప్రారంభోత్సవం జరిపారు. ఈ ప్రదర్శనం ఇక్కడి బోర్డు మాధ్యమిక పాఠశాలలో ఏర్పాటు చేశారు.

ఈ ప్రదర్శనంలో అయిదు శాఖలు ఉన్నవి. అవి నీటి పారుదల, విద్యుచ్ఛక్తి శాఖ, వ్యవసాయము, సామాజిక అభివృద్ధిశాఖ, పరిశ్రమలశాఖ, ట్రాన్స్‌పోర్ట్, కమ్యూనికేషన్సుశాఖ, సాంఘిక సేవశాఖ.

ప్రచార శాఖాధికారి శ్రీ సి. రంగారెడ్డి ప్రదర్శనమునుగురించి వివరిస్తూ ప్రసంగించారు.

నిన్న చాలమంది ప్రదర్శనం చూచారు.

కాళహస్తిలో ఆత్మహత్య

కాళహస్తి, ఫిబ్రవరి 28: ఇక్కడి బాలాజి పంతులు అగ్రహారంలో నివసించే దొరస్వామి అనే ఆతడు నిన్న శివరాత్రి పర్వదినం మధ్యాహ్నం స్వస్తి ముఖి ఆనకట్టకు దగ్గరగా చింతి చెట్టుకు ఉరిహాసుకుని ఆత్మహత్య చేసుకొన్నాడు. ఆతని వయసు 30 సంవత్సరాలు.

ఆతనివద్ద ఉత్తరం దొరికినది దానిలో తన ఆత్మహత్యకు ఇతరులు ఎవరు బాధ్యులుకారని దొరస్వామి తెలియపరచాడు.

శవ పంచాయతిలో ఆత్మహత్య చేసుకుని ఆతడు మరణించాడని నిర్ణయించడమైనది.

రాష్ట్ర వార్తలు

చెరుకూరు

బాపట్లతాలూకా చెరుకూరు గ్రామంలోని చెరిళ్ళ సుబ్బయ్య ఓరియంటల్ సెకండరీపాఠశాల భవనానికి, దేవాలయముల పేరిట పానిక దేవాలయాల మానేజింగ్ ట్రస్టి శ్రీ కుందుర్తి భాస్కర నారాయణ నిర్మిస్తున్న భవనానికి, శ్రీ చెరిళ్ళ సుబ్బయ్య నిర్మిస్తున్న భవనానికి శ్రీ ఎన్. జి. రంగా ఫిబ్రవరి 24 వ తేదిని శంకుస్థాపన చేశారు. ఆ సందర్భంలో జరిగినసభలో ప్రసంగిస్తూ శ్రీ రంగా సంస్కృతి భాష ఆవశ్యకతను గురించి ముచ్చటించారు. శ్రీ చెరిళ్ళ సుబ్బయ్య దాతృత్వాన్ని ఆయన ప్రశంసిస్తూ, పాఠశాల అభివృద్ధికి ఉదారంగా విరాళాలు ఇవ్వమని గ్రామప్రజలకు విజ్ఞప్తి చేశారు. శ్రీ అబ్బరాజు గోపాలరావు వందన సమర్పణచేశారు.

రాజ్యలక్ష్మీపురం

బ్రాంచి పోస్టాఫీసుకు గతనెల 22 న పొబ్బిలి సబ్ డివిజన్ పోస్టల్ ఇన్‌స్పెక్టరు ప్రారంభం చేశారు.

చిలకలూరిపేట

మాఘోత్సవ సందర్భంలో పోతుకూచి వీరబ్రహ్మం గుడివద్ద శ్రీ ద్రోణాదుల వెంకటప్పయ్యగారి దశం పదరోజులు బ్రహ్మంగారి జీవితం బుర్రకథగా చెప్పారు. భక్తులు శ్రీ వెంకటప్పయ్య గారికు రు 116/- నదివించి సత్కరించారు. శ్రీ అర్వపల్లి లక్ష్మయ్య వందన సమర్పణ చేశారు.

తిరువళ్లూరు

స్థానిక రావుబహదూరు కలవల కన్నన్ శ్రేష్ఠి ఉన్నత పాఠశాల ఆంధ్ర సాహిత్యసంఘం యాజమాన్యం క్రింద ఫిబ్రవరి 24 వ తేదిని జరిగిన సమావేశంలో శ్రీ రాళ్లపల్లి ఆనంతకృష్ణశర్మ 'తెలుగుసాహిత్యము, సంగీతము' గురించి ఉపన్యసించారు. శ్రీ ఎన్. అప్పలరాజు స్వాగత వచనాలు పలికారు. శ్రీ చల్లా రాధాకృష్ణశర్మ కూడా ప్రసంగించారు. విద్వాన్ ఎమ్. రామసుబ్బయ్య వందన సమర్పణ చేశారు.

కోవెలకుంట్ల

ఉన్నతి పాఠశాలలో ఫిబ్రవరి 23 వ తేదిని పాఠశాల మాజీ ప్రధానోపాధ్యాయులు శ్రీ ఎమ్. గణేశరత్నం చిత్రపటాన్ని శాసనసభ్యుడు శ్రీ సి. పి. తిమ్మారెడ్డి ఆవిష్కరించారు. ఆ సందర్భంలో జరిగిన సభకు పాఠశాల ప్రధానాధ్యాపకులు శ్రీ జి. గోపాలరావు అధ్యక్షతవహించారు. శ్రీ పి. రామనాథశాస్త్రి, శ్రీ కె. అంకిరెడ్డి, శ్రీ ఎమ్. మాధ్యాగారలు శ్రీ గణేశరత్నం సేవను కొనియాడుతూ ప్రసంగించారు. శ్రీ కె. అంకిరెడ్డి వందన సమర్పణ చేశారు.

(స్వ. వి.)

జగన్నాథపురం

పశ్చిమ గోదావరి జిల్లా కొవ్వూరు, పోలవరం తాలూకాల బీద విద్యార్థుల సహాయసంఘ యాజమాన్యము క్రింద జగన్నాథపురం గ్రామంలో ఫిబ్రవరి 27 వ తేదీని శ్రీ అల్లూరి నాగరత్నాంబ బాలబాలికల గ్రంథాలయానికి, బాలానంద సంఘానికి శ్రీ కోడూరి భీమరాజు ప్రారంభోత్సవంజరిపారు. శ్రీ కోడూరి వెంకట రమణరావు పతాక ప్రతిష్ఠాపన చేశారు. ఈ సందర్భంలో జరిగిన సభకు శ్రీ బి. డి. లివింగ్ స్టన్ అధ్యక్షతవహించారు. సంఘ కార్యదర్శి శ్రీ తానికి వెంకటరత్నం గ్రంథాలయ ఆవశ్యకతను గురించి ప్రసంగించారు. గ్రంథాలయ నిర్మాణానికి శ్రీమతి కోడవారి వెంకటరత్నమ్మ 30 సెంట్ల భూమి దానం చేశారు. శ్రీ అల్లూరి సర్వారాయుడు గ్రంథాలయ భవననిర్మాణానికి సహాయంచేయడానికి వాగ్దానం చేశారు.

బీదవిద్యార్థుల సహాయసంఘంవారు జగన్నాథపురం, జీలుగుమిల్లి గ్రామాలలో నివసిస్తున్న రెండు గ్రంథాలయాలకు ఆర్థికసహాయం చేయమని కేంద్ర రాష్ట్రసాంఘిక సంక్షేమ సంఘాలవారిని కోరుతూ సమావేశంలో తీర్మానించడమైనది. శ్రీ వెంకటరత్నం వందనసమర్పణచేశారు. (స్వ. వి.)

రైల్వే ఇంజనీరింగ్ ట్రాఫిక్ సిబ్బంది కోర్కెలు

ఒంగోలు, ఫిబ్రవరి 27: దక్షిణ రైల్వే బెజవాడ డివిజన్ ఇంజనీరింగ్ (ట్రాఫిక్, కమర్షియల్ సిబ్బంది (నాల్గవ శ్రేణి) సమావేశం యీనెల 24-న శ్రీ జి. యల్. నరసింగరావు అధ్యక్షతన జరిగింది.

శ్రీయం. వేణుగోపాలరావు స్వాగతమిస్తూ సిబ్బంది తమకోర్కెల సాధనకు ఏకమత్యంతో పనిచేసేందుకు బలమైన సంఘం ఏర్పాటు చేసుకోవాలని కోరారు. అధ్యక్షుడు ప్రసంగిస్తూ రైల్వేమంత్రి ప్రకటన బహుకొద్దిమందికే లాభకరమని, సిబ్బంది తమ జాతీయ సమాఖ్యద్వారా ఆందోళన చేయాలని చెప్పారు. శ్రీ అలెగ్జాండర్ డేవిడ్, శ్రీ ఏ. వి. రంగారావు కాలవ్యవధితగిన సిబ్బంది అదనపు బాధ్యతలు వివరించారు. శ్రీయుతులు పి. కృష్ణమూర్తి మస్తాన్, టి. వెంకటేశ్వర్లు, సోమయ్య అంకయ్య, వీరబ్రహ్మం మాట్లాడారు.

క్రొత్తగా పెరిగినసంఘం నియమించాలని, అదనపు పనిచేసే పార్టర్లకు అదనపుబత్తెం ఇవ్వాలని, రాత్రి కాపలాకు ఇద్దరిని నియమించాలని ఎ. తరగతి గేట్లు కాపలాకాసే గ్యాంగ్‌మన్‌లకు శ్రేణి పెంచాలని కోరుతూ తీర్మానాలు చేశారు.

శ్రీ యం. యస్. జి. కృష్ణమూర్తి వందనమర్పించారు. (స్వ. వి.)

కళ్లేపల్లిరేగ

కళ్లేపల్లిరేగ బోర్డు ఉన్నతపాఠశాల వార్షికోత్సవము ఫిబ్రవరి 24 వ తేదిని జరిగినది. బి. శాఖ పట్టణంలోని మిషన్ ఎ. వి. ఎస్. కళాశాల ప్రధానాధ్యాపకులు శ్రీ వి. వి. ఆర్. ఎస్. నారాయణ అధ్యక్షతవహించారు. విద్యార్థులు క్రమశిక్షణ అలవరచుకొనవలసిన ఆవశ్యకతను గురించి శ్రీ నారాయణ ప్రసంగించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ కందుకూరి సద్యనాథ వంకటరత్నం స్వాగతివచనాలు పలికారు. శ్రీయుతులు వాణిశ్రీవు చలమయ్యపంతులు, చాగంటి అప్పయ్యపంతులు ప్రసంగించారు. విద్యార్థినాయకుడు శ్రీ సింగంపల్లి మల్లు నాయుడు పాఠశాలను గురించి నివేదిక సమర్పించారు. ఆరవధారం విద్యార్థులకు పిడోక్కులు ఉపన్యాసం అల్లంరాజు సీతారామారావు ఇవ్వగా, ఆరవధారమ్ విద్యార్థులు తిరుపున కందుకూరి ఆక్కిరాజు యధోచితంగా సమాధానం ఇచ్చారు. ఆటల పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ఇవ్వడమైనది. తరువాతి విద్యార్థులు నాటికలు ప్రదర్శించారు. శ్రీ వంకటరత్నం వందన సమర్పణ చేశారు.

కల్యాణదుర్గం

హిందీ పరీక్షల పట్టప్రదానోత్సవం గతనెల 22 న శ్రీ యస్. సుబ్బారెడ్డి అధ్యక్షతనను జరిగినది. శ్రీ కె. సి. సుబ్బారావు ప్రసంగిస్తూ జాతీయభాషగా హిందీ ఆవశ్యకత, ప్రాధాన్యం, విస్తరించాయి. అధ్యక్షుడు మాట్లాడుతూ విద్యార్థులు వుత్సాహంతో హిందీ నేర్చుకోవాలని కోరారు. హిందీ ప్రారంభి పరీక్షలలో వుత్తీర్ణులైన వారికి యోగ్యతాపత్రాలు బహుమతులు పంచిపెట్టారు.

శనగపాడు

బ్రాంచి పోస్టాఫీసుకు విజయవాడ పశ్చిమ సబ్ డివిజన్ పోస్టల్ ఇన్‌స్పెక్టరు శ్రీ నరసింహారావు ప్రారంభం చేశారు. శ్రీ కట్టా రామనరసయ్య పోస్టుమాస్టరుగా నియమితులైనారు.

బాపట్ల

త్యాగరాజ ఉత్సవాలు గత నెలలో శ్రీ దేవతి సుబ్బారావు ఆధ్వర్యాన నైభవంగా జరిగాయి. హరికథ, సంగీత, పురాణ కాలక్షేపాలు నిర్వహించారు. శ్రీ ద్వారం నరసింగరావు, శ్రీ మహావాది వెంకటప్పయ్యశాస్త్రి, శ్రీ

గృహనిర్మాణ పథకాలు ఏ శాఖలో ఉండాలి

ఆంధ్ర సచివాలయంలో మీమాంస

('ఆంధ్ర పత్రిక' ప్రతినిధి)

హైదరాబాదు, మార్చి 3: గృహనిర్మాణ పథకాలన్నిటిని కలిసి ఏశాఖ అధ్వర్యంలో ఉంచాలి? రకరకాల గృహవసతి అభివృద్ధి పథకాలనూ కలిపి ఏశాఖ అమలు జరిపితే బాగుంటుందనే మీమాంస ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వ సచివాలయంలో బయలుదేరింది.

ప్రస్తుతం ప్రభుత్వ భవనాల నిర్మాణ వ్యవహారాన్ని భవనాలశాఖ మంత్రి శ్రీ మందుముల నరసింగరావు చూస్తున్నారు. మురికివాడల నిర్మూలన సందర్భంలో ఇళ్ళను కట్టించే పనిని సాంఘిక సంక్షేమ శాఖమంత్రి శ్రీ సంజీవయ్య జరిపిస్తున్నారు. ఇళ్ల మంత్రి ఆయనను అంటారు. నగరాభివృద్ధి పథకాలకింద వచ్చే ఇళ్ల వ్యవహారాన్ని స్థానిక పరిపాలనా శాఖ మంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి చూస్తున్నారు. కార్మికుల గృహవసతి వ్యవహారం కార్మికశాఖ మంత్రి శ్రీ బసవరాజు పర్యవేక్షణలో ఉన్నది. సహకార గృహనిర్మాణ పథకాలు సహకార శాఖ మంత్రి శ్రీ సంజీవయ్య పర్యవేక్షణలో ఉన్నవి. గ్రామీణ గృహవసతి పథకాలు స్థానిక పరిపాలనాశాఖ మంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి పర్యవేక్షణలో ఉన్నవి. సహకారశాఖ స్థానిక పరిపాలనాశాఖ, సాంఘిక సంక్షేమశాఖ, కార్మికశాఖ మరమ్మతులశాఖ వంటి ఇన్ని శాఖల మధ్య గృహనిర్మాణ పథకాలను విభజించడం కంటే వీటన్నింటినీ కలిపి ఒకటిక శాఖ అధ్వర్యాన పని జరిపించడం మంచిది అన్న ఆలోచన బయలుదేరింది. ఇళ్ల మంత్రి అని అన్నారు. కనుక సాంఘిక సంక్షేమశాఖ మంత్రికే వీటన్నింటినీ ఒప్పగించాలని సాంఘిక సంక్షేమశాఖ వాదిస్తోంది. సహకార గృహవసతి కూడా తమకే ఉన్నది. కనుక మిగతా గృహనిర్మాణ వ్యవహారాలు కూడా తమకే ఇవ్వాలని ఈశాఖ అంటున్నదట.

జంటనగరాలలో ఆరువేల ఇళ్లు కట్టించిన ఖ్యాతి, అనుభవం తమకు ఉన్నవి కనుక గ్రామీణ గృహనిర్మాణ పథకాల వ్యవహారం కూడా తమకే ఇవ్వాలని స్థానిక పరిపాలనా శాఖ అంటోంది. సర్వాంగీణ తత్వానికి ఈవ్యవహారం ఏమిటో ఖచ్చితంగా పైచెయ్యి అవుతానన్న నేడు ఇక్కడ [illegible]

[illegible] జిల్లా వైద్య [illegible] సమావేశం

[illegible] అంటే గిన్నీ బ్రవరి 27: గుంటూరు [illegible] కొంతమందులి సమావేశాన్ని ఈ [illegible] రోజు వారం లో జరపాలనీ, [illegible] గుర్కా, పట్టణసంఘాల [illegible] వైద్య మండలి కార్యదర్శి [illegible] నెల 10 వ తేదీలోగా [illegible] నిర్ణయించింది. ఈ సమావేశానికి [illegible] నారాయణరావు అధ్యక్షత వహిస్తారు. శ్రీయుతులు యస్. జేకంలాలు, డి. పుల్లయ్య, యస్. [illegible] కార్యదర్శులు, వి. యల్. నరసింహులు, పి. జగన్మోహనరావు సభ్యులుగా ఈ తీర్మానాలను ఆచరణలో పెట్టేందుకు ఒక సంఘాన్ని ఏర్పాటుచేశారు.

వేటపాలెం

బండ్లబాపయ్య ఉన్నతపాఠశాలబాలుర పాఠశాల అధ్యాపకులు శ్రీ అచ్యుతుని వెంకటరావు, శ్రీ బందా పిరయ్య గారలు యిక్కడికి ఒకమైలుదూరంలో నున్న నాగవరపమ్మ గుడిపట్ట ఫిబ్రవరి 24 వ తేదీన బాలభక్తులకు శిబిరము ప్రారంభించారు. శ్రీ గుంటూరు వెంకటేశ్వర్లుగారు పతాకము నెగురవేశారు.

శ్రీ కొమ్మిరెడ్డి సూర్యనారాయణ మూర్తి, శ్రీ రామిశెట్టి రాధాకృష్ణమూర్తి, శ్రీ లాల్లా శ్రీరామమూర్తి గారలు ఉపన్యసించారు.

చెండరు నోటీసు

విశాఖపట్నంజిల్లా, చింతపల్లిలోని ప్రభుత్వ పశుపోషణ కేంద్రమునకు, పశువుల గ్రాసము సప్లయికి టెండరు: 1957 ఏప్రిల్ 1 వ తేదీ నుండి ప్రారంభమగు సం॥నకు చింతపల్లి యందలి ప్రభుత్వ పశుపోషణ కేంద్రమునకు అవసరమైన పశువుల గ్రాసము సప్లయి చేయుటకు సీలువేసిన టెండర్లు కోరబడుచున్నవి. టెండర్లను, చింతపల్లి ప్రభుత్వ పశుపోషణ కేంద్రము, వెటర్నరీ ఇన్స్పెక్టర్ అసిస్టెంటు సర్జన్ గారు 25-3-57 తేదీ మ॥ 3 గంటల వరకు దాఖలు చేసికొనుగు. వివరము అధికారినుండి కోరవలసిన ఆహార వస్తువుల పట్టీలు, టెండరు మరియులగల నెంబరుఫారముల రేట్లు 1 టికి రు 5-1-3 వంతున పెట్టించి పొందవచ్చును. ఈ సొమ్ము తిరుగురాదు. ఫారములు ఇచ్చుటకు మాత్రమేగలదు.

వెటర్నరీ అసిస్టెంటు సర్జన్ బి. [illegible], పశువుల పెంపకం ఫారము, చింతపల్లి, విశాఖపట్నం జిల్లా.

పశువైద్య కళాశాల వార్షికోత్సవం

బాపట్ల, మార్చి 2: ఇక్కడ ఆంధ్ర పశువైద్య కళాశాల ద్వితీయ వార్షికోత్సవం ఫిబ్రవరి 27 వ తేదీని జరిగినది. కళాశాల విద్యార్థుల 'మార్చి పోస్టు'తో వార్షికోత్సవం ప్రారంభమైనది. కళాశాల ప్రధానోపన్యాసకులు డాక్టర్ పి. యస్. రాజులు వందనం స్వీకరించారు.

సాయంకాలం జరిగిన సభకు చీరాల కళాశాల ప్రధానాధ్యాపకులు డాక్టర్ టి. రామారావు అధ్యక్షత వహించారు. డాక్టరు రాజులు వార్షిక నివేదిక సమర్పించారు.

విద్యార్థుల ఆటల పోటీలలో ఛాంపియన్ షిప్ రెండవ సంవత్సరం విద్యార్థి క. రంగారావు గెలుపొందారు.

ఆటల పోటీలలో గెలుపొందిన వారికి అధ్యక్షులు బహుమతులు పంచిపెట్టారు.

కళాశాల ఉప ప్రధానాధ్యాపకులు డాక్టర్ జి. వి. శాస్త్రి వందన సమర్పణ చేశారు. తరువాత విద్యార్థులచే వినోద ప్రదర్శనముజరిగినది. (స్వ. వి.)

గుండుగొలనులో హరిజన దినోత్సవం

ఏలూరు, మార్చి 1: భీమడోలు సమాజాభివృద్ధి కేంద్రంవారి యాజమాన్యం క్రింద గుండుగొలను గ్రామంలో హరిజన దినోత్సవం జరిగినది. కేంద్ర అధికారి శ్రీ పి. బాలకృష్ణ, స్థానిక పంచాయతి అధ్యక్షుడు శ్రీ భోగరాజు పేర్రాజు, శ్రీ అచ్యుతరాజు ప్రభృతులు చినమాలపల్లి గ్రామస్థుల సహాయంతో ఉదయం హరిజనవాడలో పారిశుద్ధ్య కార్యక్రమం అమలుజరిపారు. రెండు పొగరాని పొయ్యిలు, రెండు బోర్ హోల్ మరుగుదొడ్లు ఏర్పరచడమైనది. మూలపల్లి చుట్టూఉన్న నీటిబోదె బాగు చేశారు.

సాయంకాలం మూలపల్లిలోని బాల బాలికల ఆటలపోటీలు, స్త్రీల గృహాలంకరణ పోటీలు జరిగినవి. అనంతరం శ్రీ బి. వియ్యన్న అధ్యక్షతన బహిరంగసభ జరిగినది. శ్రీ పేర్రాజు, శ్రీ బాలకృష్ణ, శ్రీమతి రామతులశిమ్మమున్న గవారు హరిజనోత్సవ ప్రాధాన్యం గురించి ప్రసంగించారు. (స్వ. వి.)

చిత్తూరు పురపాలక సంఘం

హైకోర్టులో ఉపాధ్యక్షుని రిట్ దరఖాస్తు

చిత్తూరు, ఫిబ్రవరి 27: పురపాలక సంఘ ఉపాధ్యక్షుడు శ్రీ ఎ. బాలసుబ్రహ్మణ్యం తమపదవికి చేసిన రాజీనామాను ఉపసంహరించుకుంటూ పంపిన ఉత్తరాన్ని అధ్యక్షుడు త్రోసిపుచ్చి రాజీనామాను అంగీకరించినందువల్ల ఆయన హైకోర్టులో రిట్ దాఖలుచేశారు.

రిట్ విచారణ పూర్తి అయ్యేవరకూ పురపాలకసంఘ ఉపాధ్యక్షుని ఎన్నిక తిరిగి జరపరాదని హైకోర్టు ఉత్తరువులు జారీచేసింది.

పురపాలకసంఘం నిన్న శ్రీ సి. సి. శ్రీనివాసన్ అధ్యక్షతను సమావేశమై పై వివాద విచారణలో వాదించేందుకయ్యే కర్చులను భరించాలని తీర్మానించింది. (స్వ. వి.)

భీమవరానికి 15 వేల మంది యాత్రికులు

భీమవరం, మార్చి 2: మహాశివరాత్రి పర్వదినాన జిల్లాలోని వివిధ గ్రామాలనుంచి 15,000 మంది యాత్రికులు భీమవరంవచ్చి సోమగుండం తటాకంలో స్నానాలుచేసి, గునుపూరిలోను ఉమాసోమేశ్వరస్వామి, ఇక్కడి భీమేశ్వరస్వామి ఆలయంలోను పూజలు చేశారు. శివలింగానికి అభిషేకాలుచేశారు. నిన్న ఉత్సవ విగ్రహాలను ఊరేగించారు. తెప్పోత్సవము కూడా జరిగినది.

యాత్రికుల సౌకర్యార్థం స్థానిక పురపాలకసంఘం 1,000 రూపాయలు ఖర్చుచేసి తగుఏర్పాట్లు చేసినది. (స్వ. వి.)

వరంగల్లులో కాంగ్రెసు ప్రచారం

వరంగల్లు, మార్చి 2:—వరంగల్లు పట్టణ నియోజకవర్గంనుంచి శాసనసభకు జరుగుతున్న ఎన్నికలలో కాంగ్రెసుకు ప్రజాసోషలిస్టుపార్టీకి పోటీ తీవ్రంగా ఉంటుందని తెలుస్తున్నది. కాంగ్రెసు తరఫున శ్రీ షుకూర్ బేగ్, పి. ఎస్. పి. తరఫున శ్రీ సత్యనారాయణ పోటీ చేస్తున్నారు. ఈ నియోజకవర్గంలో మార్చి 11-న పోలింగు జరుగుతుంది.

వరంగల్లు నియోజకవర్గం నుంచి లోక్ సభకు కాంగ్రెసు అభ్యర్థిగా శ్రీ సాదత్ అలీఖాన్, పి. టి. ఎఫ్. అభ్యర్థిగా శ్రీ రాఘవరావు పోటీ చేస్తున్నారు. ఇరువురుకూడా ప్రస్తుత పార్లమెంటు సభ్యులుగా ఉన్నారు.

కాంగ్రెసుతరఫున ఎన్నికలప్రచారం సాగించడానికి వరంగల్లు పట్టణ కాంగ్రెసుసంఘం ఒక ఉపసంఘాన్ని ఏర్పాటు చేసినది. ఉపసంఘంలో శ్రీయుతులు టి. ఎస్. మూర్తి, సి. కొంతయ్య, కె. లక్ష్మీనారాయణ సభ్యులు.

కాంగ్రెసు అభ్యర్థులు శ్రీయుతులు షుకూర్ బేగ్, సాదత్ అలీఖాన్ పట్టణంలో యింటి యింటికి వెళ్ళి కాంగ్రెసును బలపరచమని ప్రజలను అభ్యర్థిస్తున్నారు. రామన్నపేట, పాపయ్యపేటలలో బహిరంగసభలలో కూడా వారు ప్రసంగించారు. (స్వ. వి.)

ఆయుర్వేద వైద్యులకు మిడిమిడిజ్ఞానం పనికిరాదు

సభాపతి కాళేశ్వరరావు హితవు

విజయవాడ, ఫిబ్రవరి 28: "ఆయుర్వేద వైద్యాన్ని అధ్యయనం చేసే విద్యార్థులు బాగా కృషిచేసి, చక్కని పాండిత్యం సంపాదించాలి. దీర్ఘ వ్యాధులను బాగుచేయడంకు, ఆయుర్వేదాన్ని మించిన వైద్య విధానం మరొకటిలేదు. వైద్యులు ఏదో మిడిమిడి జ్ఞానం సంపాదించి ఇంజక్షన్లు చేయటమే తమ ప్రధాన లక్ష్యంగా పెట్టుకోరాదు." అని ఆంధ్రప్రదేశ్ శాసనసభాపతి శ్రీ అయ్యదేవర కాళేశ్వరరావు 25 వ తేదీన శ్రీ వెంకటేశ్వర ఆయుర్వేదకళాశాల, సంస్కృతి పాఠశాలల 34 వ వార్షికోత్సవానికి అధ్యక్షత వహిస్తూ విద్యార్థులకు హితవు చెప్పారు.

సభా ప్రారంభంలో కళాశాల నిర్వహణ సంఘాధ్యక్షుడు శ్రీ లక్కరాజు లక్కరాజు పంతులు సభికులకు, అభ్యాతులకు స్వాగతం చెప్పి, సభాధ్యక్షునిస్నాతి కోపన్యాసం ఇవ్వటానికి వచ్చిన పట్టణ వైద్య సంఘం అధ్యక్షుడు శ్రీ పిన్నమనేని వెంకటేశ్వరరావు కూ పూలమాలలు వేశారు.

శ్రీ కాళేశ్వరరావు ఇంకా ఇలా చెప్పారు:" శ్రీ॥ శ్రీ॥ శ్రీపోరి రామశాస్త్రి స్థాపించిన ఈ కళాశాల చాలా కాలంగా ఆయుర్వేదానికి అపారమైన సేవ చేస్తోంది. శ్రీరామశాస్త్రి నాకు చిర పరిచితులు. ఆంధ్ర దేశంలో వారు గొప్ప వైద్యులుగా పేరు సంపాదించారు. స్వరాజ్య సంపాదనకోసం ఆరోజులలో మేము ప్రారంభించిన ఉద్యమంలో దేశీయ విజ్ఞానాభివృద్ధికూడా ఒక అంశమే."

"పాశ్చాత్య వైద్యం ఎంతగా అభివృద్ధి చెందినప్పటికి మనం దేశీయ వైద్య విధానాన్ని విస్మరించరాదు. ఆయుర్వేద వైద్యం బీదవారికి సైతం అందుబాటులో ఉంటుంది. కనక దానిని పునరుద్ధరించటం చాలా అవసరం. ప్రభుత్వం ఇందుకు తప్పకుండా పూనుకుంటుంది. అప్పుడు మీ కళాశాలకు కూడా ధనసహాయం లభిస్తుంది."

శ్రీ వెంకటేశ్వరరావు తమ స్నాతికోపన్యాసంలో ఇలా అన్నారు: "ఆయుర్వేద వైద్యం ఒకప్పుడు అత్యున్నత స్థానంలో ఉండేది. కానీఇప్పుడు తగు ప్రోత్సాహం లేకపోవడాన్ని అభ్యసిస్తున్న వారు చాలా తక్కువగా ఉన్నారు. పాశ్చాత్య వైద్యం ఈనాడు అతిశీఘ్రంగా పురోగమిస్తోంది. ఆయుర్వేద పునరుద్ధరణ కార్యక్రమంలో పాశ్చాత్య వైద్య విజ్ఞానం యొక్క ప్రయోజనాన్ని కూడా బాగా వినియోగించుకోవాలి. వైద్యుడు తన వృత్తి యొక్క పవిత్రతను గుర్తించి సంఘసేవకు పూనుకోవాలి. విద్యార్థివలె ఎప్పుడూ విజ్ఞానాభివృద్ధి చేసుకుంటూతన శక్తి సామర్థ్యాలను మెరుగుపరచుకోవాలి.

శ్రీయుతులు వై. సూర్యనారాయణరావు, వి. వి. సుబ్బారావు ప్రభృతులు కూడా ప్రసంగించారు.

డాక్టరు కోరి లక్ష్మీకాంతశాస్త్రి వందన సమర్పణం చేశారు.

కాటార్ (అబిసీయా)రాజు శ్రీ షేక్ అలిబిన్ అబ్దుల్లా అబుల్లా అల్ సాని—ఢిల్లీకి వెళ్ళివచ్చారు. విదేశాంగశాఖ ముఖ్యకార్యదర్శి శ్రీ యస్. ఆర్. బిళ్లే స్వాగత మిచ్చారు.



సమితి రాజకీయసంఘంలో ఆల్జీరియా సమస్యపై చర్చ జరుగుతున్నప్పుడు: భారత ప్రతినిధి కృష్ణమేనన్, ఫ్రెంచి ప్రతినిధి శ్రీ గ్వెలాం జార్జ్ పిసో.

శ్రీ బి. సుబ్బారావు: శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయానికి అసిస్టెంటు రిజిస్ట్రారుగా నియమితులైనారు.

పొగాకు రైతు సమస్యల చర్చకుగుంటూరులోసభ

ఈ 14 న ఏర్పాటుచేస్తున్నట్లు వ్యవసాయ మంత్రి ప్రకటన

హైదరాబాదు, మార్చి 4: రాష్ట్రంలోని పొగాకు రైతులు ఎదుర్కొంటున్న సమస్య లన్నింటినీ చర్చించేందుకు ఉత్పత్తిదారులూ కొనుగోలుదారులూ, అధికారులు గుంటూరులో ఈ నెల 14 న సమావేశమవుతున్నారు. ఈ సమావేశాన్ని వ్యవసాయశాఖ మంత్రి పి. తిమ్మారెడ్డి చేశారు.

వాతావరణ పరిస్థితులనుబట్టి పంట ఎక్కువ పండడం - లేదా తక్కువ పండడం ఉంటుంది కనుక ఈహెచ్చుతగ్గులను దృష్టిలో పెటుకుని పొగాకు ఎక్సయిజు సుంకం వ్యవహారాన్ని పరిశీలించడం అవసరమని కేంద్ర ప్రభుత్వానికి సర్వచెప్పే సంగతికూడా గుంటూరు సభలో చర్చకువస్తుంది. రైతుల విజ్ఞప్తి ననుసరించి ఈసభను మంత్రి ఏర్పాటు చేయిస్తున్నారు. ఆసందర్భంలో మంత్రి ఇట్లా ప్రకటించారు: "ఉభయగోదావరి, కృష్ణా గుంటూరు, ఖమ్మం జిల్లాలలో ఇటీవల నేను పర్యటించినప్పుడు పొగాకు రైతుల చిక్కులను వివరిస్తూ అనేక విజ్ఞప్తులు నాకు వచ్చినవి. మన నాణ్యపంటలలో ప్రధానమైనదైన పొగాకును గురించి కేంద్రప్రభుత్వం గాని, రాష్ట్రప్రభుత్వం గాని తగినంతశ్రద్ధవహించటం లేదు. పొగతోటలు వెయ్యడానికి చాలా పెట్టుబడికావాలి. ప్రకృతి అనుకూలించాలి. ఇంకొచాలా చిక్కులుంటవి. ఎన్నికష్టాలుపడి పండిస్తే చివరికి నాణెం సరిగ్గాలేదంటారు. పొగాకును కొనే కేంద్రాలు ఎప్పుడూ ఉంటవనే హామీ లేకపోవడంవల్ల ఎప్పటికప్పుడు రైతులు హడావుడిగా పంటను అమ్ముకోవలసి వస్తుంది. కొనేవాళ్ళు ఎక్కువమంది ఉంటే గిట్టుబాటుధర వచ్చే అవకాశం కొంత ఉంటుందని గతానుభవం. చిన్నచిన్న వ్యాపారస్థులు విరమించగా మిగిలే ఒకటి రెండు పెద్ద వ్యాపారసంస్థలూ, మన పొగాకుకు ప్రపంచమంతా గిరాకీ ఉన్నా ధరను నిలుపునా తగ్గించి వేస్తాయి. మనరాష్ట్రంలో పొగాకు ధర ఎప్పుడూ కొనుగోలుదారుని దయాదాక్షిణ్యాలపై ఆధారపడి ఉండడం దురదృష్టం. ఈ సమస్యలన్నింటినీ సభలో చర్చించవలసి ఉన్నది."

పెనుపేగి, ఫిబ్ర 28: ఏలూరు తాలూకా పెదపేగి శివారు మూర్యారావుపేట గ్రామంలో కొత్తగా నెలకొల్పిన ప్రాథమిక పాఠశాలకు తాలూకా కాంగ్రెసు సంఘసభ్యులు శ్రీ వేమంట వెంకటేశ్వరరావు ప్రారంభోత్సవం జరిపారు. బ్లాక్ డెవలప్ మెంటు అధికారి శ్రీ పి. కృష్ణమనూకార సహకారాలతో ఈ పాఠశాల నెలకొల్పబడినది.

మద్రాసు రాష్ట్రంలో ఎన్నికలు

కామరాజ్ పోటీచేసేచోట చురుకుగా పోలింగ్

మద్రాసు, మార్చి 4: మద్రాసు రాష్ట్రంలో జరిగిన మొదటి ఘట్టం ఎన్నికల ఫలితాలు కొద్దికొద్దిగా బయటపడుతూ ఉండగా రెండవఘట్టం ఎన్నికలందు యీ దినం దాదాపు 34 లక్షల జనం పోలింగు చేయటానికి సన్నాహం జరిగింది. ఈ 2వ ఘట్టంలో 7 గురులోక్ సభ ప్రతినిధులనుమరియు 89 మంది రాష్ట్రసభ ప్రతినిధులను ఓటర్లు ఎన్నుకోవలసి ఉన్నది.

తిరుచ్చందూరు నియోజకవర్గంలో లోక్ సభ అభ్యర్థి శ్రీ టి. గణపతి పోటీ లేక ఎన్నికైనందున అక్కడ లోక్ సభ పోలింగు జరగలేదు.

సాత్తూరులో చురుకుగా పోలింగు

ముఖ్యమంత్రి శ్రీ కామరాజ్ కు సాత్తూరులో శ్రీ యస్. జయరామ రెడ్డియార్ కును (సి. ఆర్. సి) ముఖాముఖి పోటీ సాగుతూంది. ఇక్కడ కాంగ్రెసు, తదితరపార్టీలు తమ బలాబలాలను నిరూపించటానికి సర్వబలమును ఈ పోటీ చేర్చిఉన్నవి.

పోలింగు యీ ఉదయం ప్రారంభం నుంచే అతి చురుకుగా జరిగింది. పోలింగ్ ప్రారంభం కావటానికి ఒక గంటకు పూర్వంనుంచే ప్రతి పోలింగు స్టేషనులో బారులుతీర్చి ఓటర్లు కాచుకొని ఉన్నారు. పురుషులకన్నా స్త్రీల వరుసలు ఎక్కువగా ఉండినవి. పోలింగు సాగేకొద్దీ జనం ఎక్కువగా వచ్చారు. సాత్తూరులో మూడుగంటలసేపు పోలింగు జరిగిన తరువాతకూడా పోటుగైన క్యూవరుస తగ్గలేదు. మధ్యాహ్నానికి సగభాగం ఓటర్లుతమఓట్లనుదాఖలుచేశారు.

ఇద్దరు యూనియన్ ఉపమంత్రులు, శ్రీ పి. వి. అలగేశన్, శ్రీమతి మరకతం చంద్రశేఖర్, చెంగల్పట్టులో ఒక ద్విసభ్యనియోజకవర్గంలో డా॥ ఎ. కృష్ణస్వామి (ప్రస్తుత సభ్యుడు) శ్రీ యస్. శివరాజ్ గార్లతో లోక్ సభకు పోటీచేస్తున్నారు. ఇక్కడకూడా పోలింగు చాలా చురుకుగానే సాగింది.

కాళీపాలయం, సత్యమంగలం, బుంగలపూర్, కడంబూర్ పట్టణప్రాంతాలలో మాత్రం ఓటింగు ఆశించినమాదిరి అంత చురుకుగా ఉండలేదు. గ్రామాలలో ఓటింగు కొంతవరకు బాగా సాగింది.

ప్రత్యర్థుల భేటీ

సాత్తూరులో పోటీచేస్తున్న ముఖ్యమంత్రి శ్రీ కామరాజ్ ఆయన ప్రత్యర్థి శ్రీ యస్. జయరామ రెడ్డి విరుధనగరులో ఒక పోలింగ్ స్టేషను నందు అకస్మాత్తుగా కలుసుకున్నారు. ఉభయులు చిరునవ్వుతో ఒకరినొకరు అభినందించుకున్నారు గాని యేమీ మాట్లాడలేదు.

ఈరోజున చెంగల్పట్టు, కోయంబత్తూరు; రామనాథపురం, సేలం, తిరునల్వేలి, తిరుచి జిల్లాలలో ఎన్నికలు జరిగాయి. కాంగ్రెసు, అన్నిలోక్ సభ స్థానాలను, 89 రాష్ట్ర సభ స్థానాలను పోటీ చేసింది. కమ్యూనిస్టులు లోక్ సభకు ముగ్గురిని శాసనసభ స్థానాలకు 7 గురిని నిలిపి ఉన్నారు. లోక్ సభకు, 18 స్వతంత్రులు, అసెంబ్లీకి 17 మంది స్వతంత్రులు పోటీచేస్తున్నారు.

శ్రీ సి. ఆర్. నరసింహన్ (కాం) కృష్ణగిరి పార్లమెంటుస్థానానికి ముగ్గురు స్వతంత్రులతోనేగాక విఖ్యాత పారిశ్రామికవేత్త శ్రీ జి. డి. వాయుడుతో పోటీ చేస్తున్నారు. ఈ నియోజకవర్గంలో పోలింగు సామాన్యంగా జరిగింది.

శాసనసభా స్థానాలకు, వ్యవసాయ మంత్రి శ్రీ యం. భక్తవత్సలం (శ్రీపెరుంబూదూరు) శ్రీమతి జ్యోతి వెంకటాచలం (మధురాంతకం) శ్రీ యస్. బి. ఆదిత్యన్ (సాలాన్కుళం) శ్రీ ఏ. వి. థామస్ (రాధాపురం-తిరునల్వేలి) అభ్యర్థులై ఉన్నారు:

వెమకటి ఎన్నికలలో అరుప్పుకోట నియోజకవర్గం నుంచి లోక్ సభకు రాష్ట్రసభకు రెంటికీ గెలిచిన ఖ్యాతి పడసిన ఫార్వర్డు బ్లాక్ నాయకుడు శ్రీ యం తులు ముత్తురామలింగదేవర్ యీ ఎన్నికలలో లోక్ సభకు రాష్ట్ర సభకు కూడా రామనాథపురం, మదురపులత్తూర్ నియోజకవర్గాలలో అభ్యర్థిగా నిలిచి ఉన్నారు.

కోయంబత్తూరు మధురజిల్లాలలో పోలింగు ప్రారంభమున మరుకుగా జరిగింది.

నగరంలో కామరాజ్ ప్రచారం

మద్రాసు, మార్చి 4: మద్రాసు ముఖ్యమంత్రి శ్రీ కామరాజ్ నాడార్ యీక్రింది స్థలాలలో కాంగ్రెస్ ఎన్నికప్రచారం చేస్తారు. శ్రీ నాడార్ సాత్తూరునుంచి విమానంలో రేపుప్రొద్దున మద్రాసు వస్తారు.

రేపు 5 వ తేదీ సా॥ 6 గం. అయినావరం మార్కెటు మైదానం. రాత్రి 7 గం. పెద్దపల్లి సందు చాకలపేట. రాత్రి 8 గం. అల్బర్టుజేసుదాసన్ మైదానం (రాయపురం)

6 వ తేదీ సా॥ 6-30 గం. కాన్రాన్ స్మిత్ నగరు పెరంబూరు బారెక్సు రాత్రి 7-30 గం. తిరుపల్లివీధి 8 వ డివిజను 8 గం. అన్నైకారకోనాట్ వీధి 9 వ డివిజను రాత్రి 8-30 గం. లాలాగుంపు 5 వ డివిజను. 9 గంటలు పిళ్ళయార్ కోయిలవీధి 27 డివిజను.

7 వ తేదీ సా॥ 6-30 గం. చెరువు మైదానం (పెరంబూరు) 7-30 గం. రాట్నప్పపార్కు (రాయపురం)

గుడివాడ నియోజకవర్గంలో ప్రచారం

కైకలూరు; మార్చి 1: గుడివాడ లోక్ సభ నియోజకవర్గంలోని కైకలూరు తాలూకాలో కాంగ్రెసు అభ్యర్థి శ్రీ దుగ్గిరాల బలరామకృష్ణయ్య శాసనసభ్యుడు శ్రీ కమ్మిలి అప్పారావు శ్రీయుతులు రాజనాల సుబ్బారావు, మాగంటి సత్యనారాయణమూర్తి, కొమురామలింగశాస్త్రి ప్రభృతులు వివిధ గ్రామాలు దర్శించి, కాంగ్రెసును ఎన్నికలలో బలపరచమని ప్రజలను అభ్యర్థిస్తూ ప్రచారం కొనసాగిస్తున్నారు. అన్ని గ్రామాలలోను ప్రజలు ఉత్సాహంతో ముందుకు వచ్చి వారి ప్రసంగాలు వింటూ, కాంగ్రెసు అభ్యర్థిని బలపరచమని హామీ ఇస్తున్నారు.

అఖిలభారత, ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ నాయకుల ఉత్సాహ ప్రోత్సాహములతో నడుపబడు ప్రథమ ఆంధ్రప్రదేశ్

కాంగ్రెస్ కిసాన్ యాత్రా స్పెషల్

6000 మైళ్లు (కాశ్మీరు సహా ఉత్తర దేశ యాత్ర) 20 రోజులు

28-3-57 నెల్లూరునుండి బయలుదేరును.

బస్సు చార్జీలు: రెండు పూటల భోజనంసహా

రేట్లు: రు. 300/-, 425/-, 475/. అడ్వాన్సు రు. 30/-

15-3-57 తేదీలోగా పంపి తమ సీటు రిజర్వు చేసుకొన ప్రార్థన.

వివరములకు: "సెక్రటరీ" C/o వెల్వడపు బ్రదర్స్.

కాన్వెంటువీధి, విజయవాడ-1. టెలిగ్రామ్స్:VELBROS ఫోన్: 808

ఎక్కువ ఎంట్రీలు పంపినవారికి ప్రత్యేక బహుమతి రు. 1,000.

రిజిష్టర్డ్ నెం. 42 గెలవండి రు. 75,000 పోటీ నెం. 66.A.

మొదటి బహుమతి (అల్ కంక్లుసు) రు. 60,000 రెండవ బహుమతి (మొదటి 3 నెంబర్లు కరక్టుగు) రు. 15,000. ప్రతి ఎంట్రీ రు. 1, 6 ఎంట్రీలకు రూ. 5. మిగింపు తేది 23-3-57 ఫలితముల తేది 30-3-57. 1 నుండి 5 వరకుగల అంకెలను వాడిన అంకెను వాడకుండ మొత్తము చెసినచో 15 రాబడెలెను. బహుమతులు పనూలనుబట్టి మారుచుండును. ఫలితము అ4. సాదాకాగితముమీద ఎంట్రీలు పేసి ఎంట్రీ ఫీజుక్రింద ఎం. ఒ. రసీదు లేక అన్ క్రాస్డ్ ఐ.పి.ఒ. లో పంపవలెను. ఇంగ్లీషులో వ్రాయండి.

ARUNA NILAYAM, (66-A) (A. P.) MADRAS-7.

నెం. 64-A ఫలితం: 4-1-3-5-2; 1 వ బహుమతి రు. 926-11-0. (41 మందికి) 2 వ బహుమతి రు. 247-9-0 (96 మందికి).

హిందూ మత ధర్మాదాయ సంస్థ పరిపాలనశాఖ, ఆంధ్రప్రదేశ్, గుంటూరు.

నోటీసు మెమో నెం. 10935/55-11/28-2-57

1951, హిందూమత ధర్మాదాయచట్టములోని 85 (1) సెక్షన్ నిబంధన ప్రకారము నోటీసు.

శ్రీకాకుళం జల్లా, శ్రీకాకుళం తాలూకా తెక్కలి గ్రామంలో వేంచేసియుండు శ్రీ గోపాలకృష్ణ చంద్రస్వామి దేవస్థానము ట్రస్టీ వారు క్రింది షెడ్యూలులో వివరించిన ప్రకారము సదరు దేవస్థానమునకు చెందిన యస్2-09 క్లు మేరక పొలమును తెక్కలి బోర్డు హైస్కూలువారు, స్థానిక అభివృద్ధి పనుల క్రింద హాస్టలు కట్టించుకొనుటకై లోపాయకారి సంప్రదింపుల ద్వారా రు. 2090/-లకు విక్రయించదలచి దరఖాస్తు చేసియున్నారు. గాన, ఇందు విషయమై ఆసక్తిగల వ్యక్తులు సదరు పిటిషన్ మంజూరు చేయుటలో తమకుగల ఆక్షేపణలు లేక సలహాలు వ్రాతమూలకముగా 15-3-57 తేదీలోగా యీ క్రింది సంతకము దారు వారి ఆఫీసునకు చేరునట్లు పంపవలసినది.

పై విషయములో గుంటూరు బ్రాడీపేటనందలి, కమిషనరువారి ఆఫీసులో 15-3-57 తేదీన సాయంత్రం 2-0 గంటలకు విచారణ జరుపబడును.

హాజరు కానంతట ఎక్సుపార్టీగా తీర్మానము యివ్వబడును.

షెడ్యూలు

(ఎ) అమ్మకమునకు చూపిన వ్యవహారము తరహా.

(బి) పై వ్యవహారములో చూపిన భూముల సరియైన వివరములు, శర్వే నెంబరు, విస్తీర్ణం, హద్దులున్నూ, మరియు మునిసిపాలిటీలలోను, మద్రాసు నగరములోను వున్న ఆస్తుల విషయమై వార్డు నెంబరు, ఇంటి నెంబరున్నూ కూడా వివరముగా తెలుపవలసియున్నది.

గ్రామము.	పట్టా నెం.	సర్వే నెం.	విస్తీర్ణం.	పల్లం లేక మెరక.	భూమి తరహా.
తెక్కలి గ్రామంలో					
భద్రిరోపు.	252-ఏ	8-80	యస్॥ 2-09	మెరక	ఇనాం.
తూర్పు:	గోపాలకృష్ణ చంద్రస్వామి తోపు.				
దక్షిణం:	,,	,,			
పడమర:	,,	,,			
ఉత్తరం:	రైల్వే లైను.				

(సి) పై వ్యవహారమునకు చెందిన ఆస్తులకు రివెన్యూ - భూమిశిస్తు, సెస్సులు, క్విట్ రెంటు, గ్రౌండ్ రెంటు, అప్టిసన్సు, వగైరా రు. 7-6-0.

భూమి అమ్మకమున కైనచో, సదరు పొలము క్రయము, లేక రాగల రాబడి రు. 2090/-

కమీషనరు.

విశాఖపట్నం అఫిషల్ రిసీవరు గారి కోర్టులో

I. P. 22/55.

పిటిషనరు:—గ్రంథి హనుమంతరావుగారి కృష్ణమూర్తి.

పై నంబరు Insolvent తాలూకు యీ దిగువ సుచనలు రాసిన స్థిరాస్తులు 5-4-57 తేదీ వుదయం 11 గం॥లకు పైకోర్టులో బహిరంగముగా వేలం చేయబడును. వేలం షరతులు వగైరా ఆఫీసు తెరచియుండుకాలమున ఇన్షిడ్యారును చూచుకొనగలరు.

స్థిరాస్తి షెడ్యూలు భూములు విశాఖపట్నంజిల్లా అనకాపల్లి పట్ట

గంటల పంచాంగం

శ్రీ దుర్ముఖి సం॥ ఫాల్గున మా॥ చతుర్థి 1957 మార్చి 5 మంగళవారం సూ॥ చతుర్థి రా॥ 4-52 రే॥ 9-42 వర్జ్యం లేదు.

శు॥ పంచమి మార్చి 6 బుధవారం సూ॥ పంచమి రా॥ 5-46 అ॥ శ్వి॥ 11-30 వర్జ్యం 7-12 ల 8-55 కు వర్జ్యం 21-38 ల 23-19 కు.

ఆంధ్రపత్రిక

ఒరుకే యవి యొవరించిన
వరవర యప్రియము తన మనంబున కగు దా
పొరుంతు నవి పేయుకునికి
కరయుబము వరమదర, పశముంబెల్లన్
(మహాభారతము)

శ్రీ దుర్ముఖి సం॥ ఫాల్గున శు॥ చతుర్థి
మంగళ వారం

కాంగ్రెస్ విజయాలు

మరొక వారం పది రోజులలో ఆంధ్రప్రదేశ్ ఎన్నికలు పూర్తి అవుతవి. ఆంధ్రప్రదేశ్ శాసనసభలో కాంగ్రెస్ పక్షానికి అప్పుడే ఖచ్చితమైన మెజారిటీ లభించింది. తెలంగాణా ప్రాంతంలో క్రిందటి ఎన్నికల్లో ఎన్నదగిన విజయాన్ని సాధించిన పి. డి. యఫ్. ప్రజల విశ్వాసాన్ని చాలా వరకు కోల్పోయినట్లు స్పష్టమైనది. విశాలాంధ్ర నియోజక వర్గం నుంచి మాజీమంత్రి డా॥ యం. చెన్నారెడ్డి ఇరవైవేల వోట్లకు పైగా మెజారిటీతో ఎన్నికైనారు. వీరికి 38,346 వోట్లు రాగా వీరి ప్రత్యర్థి ప్రస్తుత పార్లమెంటు సభ్యుడు డా॥ యన్. యం. జయసూర్యాకు 17,211 వోట్లుమాత్రమే వచ్చినవి. ఇంతవరకూ నాలుగు నియోజక వర్గాల ఫలితాలు తెలిస్తే, ఆ నాలుగింట్లోనూ కాంగ్రెస్‌అభ్యర్థులే గెలుపొందినారు. ఆదివారం అర్ధరాత్రి వరకూ తెలిసిన ఫలితాలనుబట్టి రాష్ట్ర శాసనసభలకు ఎన్నికైన మొత్తం 318 మంది సభ్యులలోనూ 247 మంది కాంగ్రెస్ అభ్యర్థులే. కమ్యూనిస్టుపార్టీ ఆరు స్థానాలనూ, ప్రజాసోషలిస్టుపార్టీ 16 స్థానాలను సంపాదించుకో కల్గినవి. స్వతంత్రులు 28 స్థానాలను గెల్చుకున్నారు. ఒక్క కేరళ రాష్ట్రంలోతప్ప మిగతా అన్ని రాష్ట్రాల్లోనూ కాంగ్రెస్ మొదటి ఎన్నికల్లోకంటే ఎక్కువటట్లను సంపాదింపకలిగినట్లు కన్పిస్తున్నది. చెన్నరాష్ట్రంలో ప్రముఖ నాయకుడైన డాక్టర్ పి. టి. రాజన్‌పై కాంగ్రెస్ అభ్యర్థి శ్రీ కె. పాండియరాజ్ అరువేల వోట్ల మెజారిటీతో గెలుపొందారు.

ప్రముఖ కాంగ్రెస్ నాయకులు కొందరు ఉత్తరప్రదేశ్, బీహారు రాష్ట్రాల్లో పరాజయం పొందారు. అయితే బొంబాయి రాష్ట్రంలో కాంగ్రెసేతర పక్షాలు యింతవరకూ ఒక్క నియోజకవర్గంలోనైనా విజయం పొందలేదు. దేశం మొత్తం మీద ప్రజలు యీ ఎన్నికల ప్రాధాన్యాన్ని, ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను అత్యధిక వోట్లతో ఎన్నుకోవలసిన అవసరాన్ని గుర్తించినట్లే కన్పిస్తుంది. రాష్ట్ర శాసన సభల స్థానాలు దాదాపు మూడు వేలుండగా ఇంతవరకూ-ఆంధ్ర అసెంబ్లీస్థానాలను మినహాయించితే, 320 స్థానాలకు మాత్రమే ఫలితాలు ప్రకటింపబడినప్పటికీ, కాంగ్రెస్‌బలం క్రిందటి ఇరు సంవత్సరాల్లోనూ అంతగా తగ్గలేదని, కొన్ని ప్రాంతాల్లో కాంగ్రెస్ బలం హెచ్చిందని ఈ ఫలితాలనుబట్టి భావింపవచ్చును.

ఆంధ్ర రాష్ట్రంలో ఒక్క పార్లమెంటుస్థానాలకుమాత్రమే ఎన్నికలు జరుగుతూ వున్నవి. ప్రజలు ఉత్సాహంగానే ఎన్నికల్లో పాల్గొంటున్నట్లు ఇంతవరకూ వచ్చిన వార్తలవల్ల తెలుస్తున్నది. అభ్యర్థుల నిర్ణయంపట్ల కొన్ని ప్రాంతాల్లో అసంతృప్తి వున్నప్పటికి, యీ క్లిష్టపరిస్థితులలో కాంగ్రెస్ అభ్యర్థులకు అఖండ విజయాన్ని చేకూర్చవలసిన అవసరాన్ని ఆంధ్ర వోటర్లు గుర్తించినట్లే కన్పిస్తున్నది. లోక్‌సభలో ఆంధ్రప్రదేశ్‌కు వున్న 43 స్థానాల్లోనూ కాంగ్రెస్‌కు నాలుగుస్థానాలు పోటీ లేకుండానే లభించినవి. రెండు సంవత్సరాలక్రితం జరిగిన ఎన్నికల్లో వలెనే యీ ఎన్నికల్లోనూ కాంగ్రెస్‌కు అఖండ విజయం లభించగలదు. అయితే ఓటర్లు కాంగ్రెస్ అభ్యర్థులకు అత్యధిక వోట్లు లభించేటట్లు చూడవలసివున్నది. ప్రపంచ రాజ్యాలన్నీ ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ బలం యెలా వుంటుందోనని శ్రద్ధగా ప్రతివోటునూ విచారిస్తున్నవి. కనుకనే కాంగ్రెస్ అభ్యర్థుల విజయంకంటే వారు ఎన్నివోట్ల మెజారిటీతో ఎన్నికైనారన్నది చాలా ముఖ్యమవుతున్నది.

కాశ్మీర్ సమస్య

ప్రపంచ న్యాయస్థానమంటే పాకిస్తాన్ భయం

కరాచీ, మార్చి 2: కాశ్మీర్ విషయంలో అంతర్జాతీయ న్యాయస్థానం ముందునిలబడ్డానికి పాకిస్తాన్ భయపడిపోతున్నట్లు పాక్ విదేశాంగమంత్రి శ్రీ ఫిరోజ్ ఖాన్‌నూన్ నేడు కరాచీలో పత్రికా విలేఖరులతో మాట్లాడిన మాటలనుబట్టి విశదం అవుతున్నది.

శ్రీ నూన్, పాకిస్తాన్ అంతర్జాతీయ న్యాయస్థానం ముందుకు ఎన్నడు వెళ్ళదన్నారు. దురాక్రమణ బలీనం, ప్రభుశక్తి, మిం దరైన అన్నివిషయాలను భద్రతామండలి తేల్చిందని, అందువల్ల ప్రపంచ న్యాయస్థానందగ్గరకు పొమ్మనడంలో అర్థంలేదని చెప్పారు. "అసలు ఆ కొర్చుకు ఎవరుపోవాలి" అనిప్రశ్నించారు. ఒకవిలేఖరి "భద్రతాసంఘమే పోతుంది" అని సమాధానం చెప్పగా, పాకిస్తాన్ పోరుఅని శ్రీ నూన్ జవాబు చెప్పారు.

శ్రీ నూన్‌దృష్టిలో కాశ్మీర్ సమస్య పరిష్కారానికిదగ్గరలోకి వచ్చేసినట్లుతోస్తున్నది. శ్రీ జారింగుకొత్యాంధ్రపిస్తుందనే ఈయన ఆశిస్తున్నారు. అయన అట్లనగా ఒకవిలేఖరి "మీరు నిజంగానమ్ముతున్నారా?"అనిఅడగ్గా, "భగవంతుడికి తెలియాలి! శ్రీ నెహ్రూను అడుగు" అని శ్రీ నూన్ సమాధానం చెప్పారు.

శ్రీ నెహ్రూ భద్రతామండలి తీర్మానాలను ఆమోదిస్తే, కాశ్మీర్ సమస్య శాంతియుతంగా పరిష్కారం అవుతుంది. ఇప్పుడు ఈవ్యవహారాన్ని సమితి సర్వసభ్య సమావేశానికి తీసుకుపోవడంఅంటూ వుండడానికూడా శ్రీ నూన్ ఈ సందర్భంలో చెప్పారు.

అల్జీరియాలో 175 దేశభక్తుల హత్య

ఫ్రెంచి సైనికుల కిరాతకం

ఆల్జీర్స్, మార్చి 8: గత 45 గంటలలోనూ ఫ్రెంచి సైనికులు 175 మంది ఆల్జీరియా దేశభక్తులను చంపివేసినట్లు తెలుస్తోంది. మధ్య, తూర్పు ఆల్జీరియా ప్రాంతాలలో జరిగిన సంఘర్షణలలో వీరు చనిపోయారు.

కాక్‌టక్‌టైడ్ మండలంలో శుక్రవారంనాడు జరిగిన భీకరపోరాటంలో 92 మంది దేశభక్తులు చనిపోయారు. హెలికాప్టర్‌లలోను, విమానాలలోను ఫ్రెంచి సైనికులు బెల్లి, ఈ దేశభక్తుల శిబిరాలను ధ్వంసం చేస్తున్నారు. కాబిలే, ఆల్జీర్స్‌మండలాలలో నిన్న 28 మంది జాతీయవాదులను ఫ్రెంచి సైనికులు హతంచేశారు. ఒకచోట జరిగిన సంఘర్షణలో 27 మంది ఫ్రెంచి సైనికులు మరణించగా, 17 మంది గాయపడినట్లు జరిగింపబడు

పశ్చిమ పాకిస్తాన్ పునర్విభజన యత్నం

రాష్ట్ర శాసనసభలో లీగ్ రిపబ్లిక్ నేషనలిస్టుపార్టీ సభ్యుల తీర్మానాలు

లాహోరు, మార్చి 8: ఏకరాష్ట్రంగా ఏర్పాటు చేసిన పశ్చిమ పాకిస్తాన్‌ను తిరిగి వేరు వేరు రాష్ట్రాలుగా విభజించాలని సిఫార్సుచేస్తూ, ఒక అనధికార తీర్మానాన్ని పశ్చిమ పాకిస్తాన్ శాసనసభలో ప్రవేశపెట్టే ప్రయత్నం జరుగుతోంది. రాష్ట్ర పునర్విభజనకు సంబంధించిన విషయాన్ని ఈ సభ చర్చనీయాంశాలలో గూడా చేర్చారు.

షేక్ మరీద్ అహ్మద్, (రిపబ్లికన్) శ్రీ జి. అల్లాన (ముస్లింలీగు) శ్రీ గులాం ముస్తాఫా భుర్గారి (నేషనల్ పార్టీ) శ్రీ సతుదుద్దీన్ ఖ్వాలే (స్వతంత్ర) లు, ఇలాటి వాటుగు తీర్మానాలను ప్రవేశపెడుతున్నారు. ఇందులో చివరకు ఏదో ఒక తీర్మానాన్ని సభ చర్చకు తీసుకోవచ్చు.

రిపబ్లికన్‌పార్టీ సభ్యుడు తన తీర్మానంలో పశ్చిమ పాకిస్తాన్‌ను ఒక సబ్-ఫెడరేషన్‌గా ఏర్పాటుచేసి, అందులోని వాటు ప్రాంతాలను వాటుస్వయం పాలనగల రాష్ట్రాలనుగా దిద్దవలసిందిగా పాక్ పార్లమెంటుకు సిఫార్సు చేయవలసిందని కోరుతున్నారు. శ్రీ అల్లానా, శ్రీ భుర్గారి తీర్మానాలుగూడా ఇదే పద్ధతిలో వున్నాయి. స్వాలే తీర్మానంలో ఈ రాష్ట్రాలకు సరిహద్దులనుగూడా నిర్ణయించాలని, ఆ పని ప్రజా ప్రతినిధుల ఇష్టాన్ని అనుసరించి జరగాలని కోరుతున్నారు.

ఖాన్‌సాహెబ్ మంత్రివర్గ పతనానికి కృషి

ఈ లోగా ముస్లింలీగు, నేషనలిస్టు పార్టీలు ఖాన్‌సాహెబ్ మంత్రివర్గాన్ని పడగొట్టడానికి మంతనాలు సాగిస్తున్నాయి. ఇవికూడా ఈ పశ్చిమ పాకిస్తాన్ ఏకరాష్ట్ర వికేంద్రీకరణం అధారంగానే సాగుతున్నాయి.

ఇండోనీషియాలో అఖిలపక్ష ప్రభుత్వం

సుకర్నో, హట్టాలకు విభేదాలు లేవు

సింగపూర్, మార్చి 8: ఇండోనీషియా అధ్యక్షుడు శ్రీ సుకర్నో, ఉపాధ్యక్ష పదవికి రాజీనామా ఇచ్చిన డాక్టర్ హట్టాల మధ్య అభిప్రాయ భేదాలు లేవనీ, ఉభయులూ సహకారంతో కృషి చేయగలమని వేరు వేరుగా విరిద్దరూ తమకు తెలిపారనీ ఇండోనీషియాలోని సింహళ రాయబారి శ్రీ యం. శర్వానముట్టు ప్రకటించారు. పరిమిత ప్రజాస్వామ్యం నెలకొల్పాలన్న శ్రీ సుకర్నో పథకాన్ని ఇండోనీషియా ప్రజలలో పగంబంది పూర్తిగా సమర్థిస్తున్నారని కూడా ఆయన తెలిపారు. దేశంలో విప్లవం తీసికొనిరావాలని శ్రీ సుకర్నో గాని, డాక్టరు హట్టాగాని భావించడం లేదన్నారు.

పాశ్చాత్య పద్ధతిపాలన పోవాలని సుకర్నో

జజర్తా, మార్చి 3: ఇండోనీషియాలోని ప్రస్తుత పాశ్చాత్య ప్రజాస్వామ్య విధానం మారాలనీ, ప్రస్తుత పరిస్థితులలో పరిమిత ప్రజాస్వామ్యం నెలకొల్పాలనీ ఇండోనీషియా అధ్యక్షుడు డాక్టర్ సుకర్నో మరోమారు స్పష్టం చేశారు.

ఇండోనీషియాలో పరిమిత ప్రజాస్వామ్య విధానాన్ని నెలకొల్పాలన్న తమ పథకాన్ని ఆచరణలో పెట్టవలసిన అవసరాన్ని తూర్పు జావా గవర్నరు కార్యాలయం ఎదుట సమావేశమైన ప్రజానీకం హాలికి శ్రీ సుకర్నో వివరించారు. ఈ పథకాన్ని అమలు చేయడంవల్ల స్వతంత్ర విదేశాంగ విధానాన్ని విడనాడ వలసినపనిలేదన్నారు. అంతర్జాతీయ రంగంలో మనం అన్ని వర్గాలతోనూ సఖ్యంగా ఉండడానికి, దేశంలో శాంతి భద్రతలు నెలకొల్పడానికి తమ పథకం వినియోగిస్తుందన్నారు.

శ్రీ సుకర్నో సూచించిన పథకాన్ని అమలు చేయడానికి వీలులేదనీ అధ్యక్షుడు నూతన మంత్రి వర్గానికి ఆధ్యర్యం వహించడమో, లేదా సలహా ఈయడమో చేయాలని ఈ మధ్య డాక్టర్ హట్టా వ్రాసిన వ్యాసాలకు సమాధానంగా శ్రీ సుకర్నో ఈ ప్రకటన చేశారని అనుకొంటున్నారు.

కేంద్ర ప్రతినిధులతో సంప్రతింపులు

తూర్పు ఇండోనీషియా సంసిద్ధత

జకార్తా, మార్చి 2: కేంద్రప్రభుత్వ ప్రతివిధులతో చర్చించడానికి సుముఖంగా వున్నట్లు తూర్పుఇండోనీషియా సైనిక ప్రభుత్వం ప్రకటించింది. అంతకుముందు యీప్రాంతంనుంచి కేంద్రానికి కన్నెపంట సూరింట 80 శాతంలు

దక్షిణాఫ్రికా ప్రభుత్వ "ఆత్మగౌరవం"!!

కేప్‌టౌన్, మార్చి 8: బస్సు కిట్లను ఒక చెన్నీ అధికంచేసినందుకు నిరసనగా, దక్షిణాఫ్రికాప్రజలు బస్సులను బహిష్కరించారు. ఈ చిక్కును పరిష్కరించడానికి ప్రభుత్వం ఒక ప్రతిపాదన చేసింది. బస్సు ఎక్కినప్పుడు ఈ అధికంచేసే చెన్నీ చెల్లించి, బస్సుదిగేముందు ఈ చెన్నీని వసూలుచేసికొమని ఆఫ్రికా ప్రజలను కోరారు. ఈ అధికరేటుకు సంబంధించిన సామ్యతమపరం కాకపోయినా, ఈ రేటును వసూలు చేయడంలో ప్రభుత్వం ఎంతో ఆత్మగౌరవంతో వ్యవహరిస్తోందో, ఆఫ్రికా ప్రజలుకూడా తమ పట్టుదలపట్ల అంతే ఆత్మగౌరవంతోనూ వ్యవహరించారు. ఈ ఇచ్చిన చెన్నీ తిరిగి ఇచ్చివేసినా సరే, అసలు చెల్లించనే చెల్లించమని చెప్పి, ప్రభుత్వ ప్రతిపాదనను ఆఫ్రికనులు త్రోసిపేశారు.

ఉభయుల మధ్యా జరిగిన సంప్రదింపులు విఫలం కావడంవల్ల సుక్రవారంనుంచీ ఈ బస్సులను ప్రభుత్వం ఉపసంహరించింది.

హంగరీ తిరుగుబాటుదార్లస్థితి

వియన్నా, మార్చి 8: హంగరీలో తిరుగుబాటుదార్లు విడిపించిన ఖైదీలు నందరినీ తిరిగి జైళ్లలో నిర్బంధించారనీ, వీరికి సాయంగచర్య జరపే అవకాశం ఏమీలేదనీ ఒక కమ్యూనిస్టు పత్రిక వ్రాసింది. ఇలాంటి ప్రయత్నంచేసే తిరుగుబాటుదార్లను నిర్దాక్షిణ్యంగా ప్రభుత్వసైన్యం నాశం చేస్తుందని కూడా ఈపత్రిక వ్రాసింది. హంగరీ సోషలిస్టు కార్మికసమితులో (కమ్యూనిస్టు పక్షానికి కొత్తపేరు) ఇంతవరకూ రెండులక్షలమంది సభ్యులు చేరారని ఈ పత్రిక తెలిపింది. ఇది వరలోని కమ్యూనిస్టుపక్షసభ్యుల సంఖ్యలో ఇది నాల్గవవంతు.

అసిఫ్‌నగరంలో కాంగ్రెసు ప్రచారం

సైకిళ్లపై ఊరేగింపు

హైదరాబాదు, మార్చి 4: అసిఫ్‌నగరం నియోజకవర్గంనుంచి కాంగ్రెసు అభ్యర్థిగా పోటీచేస్తున్న మంత్రి శ్రీ వల్లూరి బసవరాజు అభ్యర్థిత్వాన్ని బలపరుస్తూ 1500 గుంది నిన్న సైకిళ్ళ మీద ఊరేగింపు జరుపుతూండగా, ఘాళీపేటప్రాంతంలో స్వతంత్రఅభ్యర్థి తాలూకు మనుషులలో కొందరు ఊరేగింపును అటకాయించారు. అంతలో పోలీసులు వచ్చినందున అంతటితో సర్దుబాటయింది. ఊరేగింపు మల్లేపల్లిలో విడిపోయింది. అక్కడ జరిగినసభలో శ్రీ నరసింగ్‌ప్రసాద్ వైస్వాల్ తదితరులు ప్రసంగించారు. మంత్రి శ్రీ బసవరాజును గెలిపించవలసిందిగా ప్రజలకు విజ్ఞప్తిచేశారు.

తూర్పు పాకిస్తాన్‌కు హిందువుల రాక

కరాచీ, మార్చి 2: తూర్పు పాకిస్తాన్‌కు గత ఏడాది జనవరి-నవంబరు మధ్య కాలంలో 1373501 మంది హిందువులు భారతదేశంనుంచి వచ్చారని పాక్ ప్రభుత్వ ప్రతినిధి ఒకరన్నారు. అయితే తూర్పు పాకిస్తాన్ నుంచి 1610040 మంది హిందువులు భారతదేశం వెళ్ళారని కూడా చెప్పారు.

తూర్పు పాకిస్తాన్ నుంచి హిందువుల వలస విపరీతంగా పెరుగుతోందన్న భారత పత్రికల వార్తలపై ఆయన ఆలస్య వ్యాఖ్యానించారు.

ఈసంఖ్యలు "వలస" రాక" గాంధీకి సంబంధించినంత వరకు ఎంత నిజమో మాత్రం తెలియదన్నారు. అనేకమంది బంధువులను చూసేందుకుగాని వ్యాపారపనులమీదగాని సమ్మతిపోతూ వుంటారని చెప్పారు.

మాత్రమే వుండాలని సైనిక ప్రభుత్వం వర్గకాలు ప్రకటించింది.

అత్యవసర పరిస్థితి

తూర్పు ఇండోనీషియాలో అత్యవసర పరిస్థితి ఏర్పడినట్లు ఆప్రాంతం పరిపాలించే సైనిక దళాల అధిపతి ఒక ప్రకటన చేయమని ప్రభుత్వం ఆదేశించలేదని ప్రభుత్వవర్గాలు తెలుపుతున్నాయి.

ఇప్పుడు కేంద్ర ప్రభుత్వం క్రింద జావా, ఇండోనీషియా, బోర్నియో, మాత్రమే వున్నాయి.

సైనిక దళాధిపతి సెమల్ ఒక ప్రకటన చేస్తూ ఇండోనీషియా భద్రతా దృష్ట్యా యీచర్య తీసుకున్నామని, కేంద్రం నుంచి విడివడిపోమని తెలిపారు.

ఈజిప్టుపై సమితిలో దోషం ఆరోపించాలని తంత్రాంగం

సైనికోపసంహారణపై ఇజ్రేల్ మంత్రివర్గంలో విభేదాలు

న్యూయార్కు, మార్చి 3: ఒకవంక గాజా అకాబా తీరాలనుంచి సైనికోపసంహారణకు వ్యవధికావాలంటూ జాప్యంచేస్తూ, మరోవంక అకాబా సింధుశాఖలో ఇజ్రేల్ నౌకాబలాన్ని చేరుస్తున్నదని వార్తలు వస్తున్నాయి.

సైన్యం ఉపసంహరిస్తే గాజాలో సమితి సైన్యాధికారాన్ని నెలకొల్పే విషయంలో అమెరికా విదేశాంగమంత్రి శ్రీ డలెస్ ఇజేల్ రాయబారి శ్రీ ఇబాన్‌కు ఏవోకొన్నిహామీలు ఇచ్చారనీ, ఇవి పురస్కరించుకుని ఇజ్రేల్ ప్రధాని ఉపసంహరణ గురించి ఇవాళ నిక్కచ్చిగా ప్రకటించదల్చుకున్నారనీ తెలుస్తున్నది. అయితే ఈ హామీలు తృప్తికరంగా లేవని మిశ్రమ మంత్రివర్గానికి చెందిన రెండు పక్షాలవారు ఉపసంహరణ నిర్ణయాన్ని ప్రతిఘటించాలని తీర్మానించుకున్నారు.

అకాబా సింధుశాఖలో తమనౌకా రవాణా హక్కును క్రియలో పృవపరుచుకోగలరని కినివారం నాడు ఇజ్రేల్ విదేశాంగమంత్రి శ్రీమతి గోల్డా మీర్ ఐక్యరాజ్యసమితిలో ప్రకటించారు.

అప్పుడే ఇజ్రేల్ రెండు నౌకలను ఆఫ్రికామీటి తీసుకువచ్చి అకాబా సింధుశాఖలో ప్రవేశపెట్టిందని "నూయార్క్ టైమ్స్" పత్రిక తెలుపుతున్నది. ఈ నౌకలను ఈజిప్టు అడ్డగిస్తే ప్రతీకారం తీసుకోగలరని శ్రీమతి మీర్ హెచ్చరించారు.

ఇప్పుడు అకాబాలో రవాణా స్వేచ్ఛ విషయంలో అమెరికా, ఫ్రాన్సుల మద్దతుచూసుకుని ఇజ్రేల్ కొత్తసమస్య ఒకటి సమితికి తెచ్చిపెట్టాలని తలపెట్టిందని సమితివర్గాలవారు అనుమానిస్తున్నారు.

అకాబా సింధుశాఖలో హక్కులను గురించిన సమస్య పురస్కరించుకొని సమితిలో ఈజిప్టుపై దోషారోపణ చెయ్యవచ్చునని, తిరిగి ఇదొక పెద్ద సమస్యగా సమితిలో చర్చలేవదీసి, అకాబా ప్రాంతంలో కూడా సమితి సైన్యాన్ని స్థిరపరచడానికి ప్రయత్నించవచ్చునని ఇజ్రేల్ ఆశిస్తూ ఉండవచ్చు.

భారత ప్రతినిధి శ్రీ కృష్ణమేనన్ శుక్రవారంనాడే అకాబా సింధుశాఖలో రవాణా హక్కులను నిర్ణయించే అధికారం సమితికి లేదని స్పష్టంగా చెప్పివేశారు. ఈ సింధుశాఖలో రవాణానుసరించి వివాదం ఏదైనా ఉంటే, అది ఈజిప్టు సౌదీ అరేబియాల మధ్య రావలసిందే కాని ఇజ్రేల్‌కు జోక్యం లేదనికూడా శ్రీ మేనన్ చెప్పారు.

అకాబా సమస్యను ప్రపంచ న్యాయస్థాన పరిశీలనకు అప్పగించడానికి అరబ్ రాజ్యాలు సమ్మతించవు. అంతర్జాతీయ నౌకాయాన సంస్థ సముద్రతీర ప్రాంతాలలో రాజ్యాల హక్కులను గురించి ఇంకా చర్చిస్తున్నావా.

ఇజ్రేల్ ప్రకటనకు అరబ్‌ల అసంతృప్తి

సైనికోపసంహరణగురించిన ప్రకటనను ఇజ్రేల్ మంత్రివర్గం వాయిదా వెయ్యడం, ఉపసంహరణకు చాలా వ్యవధిపట్టుతుందని ఇజ్రేల్ అధికారులు సూచించడం, అమెరికా విదేశాంగ మంత్రి శ్రీ డలెస్‌తో ఇజ్రేల్ రాయబారి శ్రీ ఇబాన్ మంతనాలు ఇవన్నీ అరబ్ ప్రతినిధి వర్గాలవారికి ఆందోళన కలిగిస్తాయి.

ఉపసంహరణ కార్యక్రమం విషయమై సమితి సైనికాధిపతి జనరల్ బర్న్స్‌తో ఇజ్రేల్ సైనికాధిపతి జనరల్ దాయాన్ చర్చలను ఇజ్రేల్ ప్రభుత్వం వాయిదా వేయించింది. చర్చలకు ఇంకా తరుణం రాలేదని అధికారులు అన్నారు.

సమితిలో శుక్రవారంనాడు అమెరికా ప్రతినిధి శ్రీ లాడ్జి ప్రసంగంలో ఇజ్రేల్ ఆశించిన హామీలు లేనందువల్ల, ఆ ప్రసంగంలో కొన్ని అంశాలపై వివరణకోసం ఇజ్రేల్ రాయబారి శ్రీ ఇబాన్ అమెరికా విదేశాంగ మంత్రి శ్రీ డలెస్‌ను కలుసుకుని ఇవాళ మాట్లాడారు.

సోమవారంనాడు తిరిగి సమితి సమావేశ మౌతున్నది.

శ్రీమతి గోల్డామీర్ ప్రసంగంలో, గాజాలో సమితి సైనికాధికారం నెలకొల్పుతారనీ, అకాబాలో తమ నౌకా రవాణా స్వేచ్ఛను సమితి బలపరచగలదనీ ఆశించి సైన్యం ఉపసంహరించుకోడానికి నిర్ణయించినట్లు విశదీకరించారు.

కాని గాజా అకాబాలను గురించి ఆవిధంగా మరతులు పెట్టునట్లు మాట్లాడానికి వీలులేదంటూ అరబ్ రాజ్యాలు లేవు సమితిలో ఆక్షేపణ ప్రకటించాలని నిశ్చయించాయి. గాజాఅకాబాలను గురించి ఏదిచెప్పినా ఈజిప్టు చెప్పవలసిందే అనీ, అక్కడ సమితి సైన్యాల అధికారం ఈజిప్టు సమ్మతికి లోబడి ఉండవలసిందేననీ ఈ రాజ్యాలు స్పష్టపరుస్తాయి.

ఇజ్రేల్ సైన్యాన్ని ఉపసంహరిస్తుంది

న్యూయార్కు, మార్చి 3: ఈజిప్టు భూభాగంనుంచి ఇజ్రేల్ తన సైన్యాన్ని తక్షణం పూర్తిగా ఉపసంహరించగలదని, అమెరికాలోని ఇజ్రేల్ రాయబారి శ్రీ ఆబాఇబాన్ టెలివిజన్‌గోష్ఠిలో ప్రకటించారు.

ఈ సందర్భంలో ఇజ్రేల్ అభిప్రాయాలను తేలు విశదీకరించగలరని శ్రీ ఇబాన్ చెప్పారు.

అమెరికా విదేశాంగమంత్రి శ్రీ డలెస్‌తో ఇవాళ మాట్లాడిన తరువాత శ్రీ ఇబాన్ పైవిధంగా ప్రకటించారు.

గాజాలో "అంతర్జాతీయ పరిపాలన" నెలకొల్పే ఏర్పాట్లు, అకాబాలో రవాణాస్వేచ్ఛ పరిరక్షణకోసం సమితి సైన్యాన్ని ఎక్కడ ఎంతెంత ఉంచాలనే వివరాలను ఇజ్రేల్ మంత్రివరు జెరూసలెంలో చర్చిస్తున్నదని ఇబాన్ చెప్పారు.

ఉపసంహరణలో జాప్యం ఎంగుకవుతున్నదో లేవు స్పష్టంగా తెలియపోతుందన్నారు.

సోమవారంనాడు సమితి సమావేశమయ్యేలోగా ఇజ్రేల్ మచ్చుకయినా సైనికోపసంహారణకు ఉపక్రమించకపోతే, సమితిలో అరబ్ రాజ్యాలు ఇజ్రేల్‌పై ఆంక్షల తీర్మానం ఆమోదించాలని పట్టుపట్టగలరని పాశ్చాత్య వర్గాలు భయపడుతున్నారు.

ఇజ్రేల్ మంత్రి మండలి విషమస్థితి

పార్లమెంటులో అవిశ్వాస తీర్మానం

జెరూసలెం, మార్చి 4: డలెస్ ఇబాన్ సమాలోచనలు, ఐసెన్‌హోవర్ సందేశాలను ఇజ్రేల్ మంత్రి మండలి ఇవాళ రోజంతా చర్చిస్తున్నప్పటికీ సైనికోపసంహరణ గురించి తుది నిర్ణయానికి రాలేకపోయింది. తిరిగి రేపు మంత్రి మండలి చర్చిస్తుంది. తరువాతి పార్లమెంటులో సైనికోపసంహరణ నిర్ణయాన్ని ప్రకటించి విశ్వాసతీర్మానం ఆమోదించాలని ప్రధాని శ్రీ బెన్ గూరియన్ ఇవాళ అడుగుతారు. ప్రతిపక్షాల వారు ఇవాళ అవిశ్వాస తీర్మానాన్ని ప్రతిపాదిస్తున్నారు.

నిన్న రాత్రి మిశ్రమ మంత్రి మండలికి చెందిన అయిదు పక్షాలలో రెండుపక్షాలు సైనికోపసంహరణకు ప్రతికూలంగా తీర్మానించి పార్లమెంటులో ప్రధాని ప్రతిపాదనను ప్రతిఘటించాలని తీర్మానించాయి.

ఈ పక్షాలతరఫున మంత్రిమండలిలో ఇద్దరేసి మంత్రులున్నారు. ఈ పక్షాలు పార్లమెంటులో ప్రధాని ప్రతిపాదనను ప్రతిఘటిస్తే మంత్రివర్గం నుంచి వీరు నలుగురూతొలగవలసివస్తుందని ప్రధానిఅనుకుంటారట.

120 మంది సభ్యులుగల పార్లమెంటులో ఈ రెండు పక్షాలకూ చెందినవారు 19 మంది ఉన్నారు. వీరు ఎదురు తిరిగినప్పటికీ మిగిలిన ప్రభుత్వపక్షాలకు తగిన బలాధిక్యత (61) పార్లమెంటులో ఉన్నది. అందువల్ల మంత్రివర్గం పతనంకాకపోయినా, నుంత్రుల రాజీనామాలు ఉండవచ్చు.

కాని మంత్రివర్గంలో వచ్చిన విభేదాలు దాదాపు సమసిపోయినవని నిన్న ప్రధానికి సన్నిహితులయినవారు కొందరన్నారు.

నిన్న రోజంతా మంత్రి మండలి చర్చించిన విషయాలలో, శ్రీ ఇబాన్, శ్రీ డలెస్ సమాలోచనలపై శ్రీ ఇబాన్ పంపిన నివేదిక, శ్రీ డలెస్ యిచ్చిన హామీలు, శ్రీ ఐసెన్‌హోవర్, శ్రీ బెన్ గూరియన్‌కు పంపిన సందేశం ముఖ్యమయినవని తెలుస్తున్నది.

డలెస్ హామీ

గాజా ప్రాంతంలో తిరిగి ఈజిప్టు అధికారాన్ని నెలకొల్పకుండా అమెరికా ప్రతిఘటిస్తుందని శ్రీ డలెస్ హామీ ఇచ్చినట్లు వీరు చెప్తున్నారు. కాని యీ హామీలు మిశ్రమమంత్రి వర్గంలో రెండుపక్షాల మంత్రులకు తృప్తికలిగించలేదనీ, వారికి యింకా అనుమానాలు ఉండిపోయాయనీ, అందువల్లనే మంత్రివర్గం ఇంతదీర్ఘంగా చర్చించవలసి వస్తున్నదనీ వీరన్నారు.

నిన్న ప్రధాని శ్రీ బెన్‌గురియన్ అమెరికా రాయబారి శ్రీ ఎడ్వర్డ్ లాసన్‌తో అరగంటపైగా మాట్లాడారు.

సంపాదకునకు లేఖలు

క్రిష్ణలంకలలో రైతుల దుస్థితి

ఆర్యా, కృష్ణలంకలలో ప్రధానమైన ఆర్థిక పైరుపాటు పుగాకు. ఈ సంవత్సరం కృష్ణమండలపరిధి లోపల ఆర్థిక వ్యవస్థ తారుమారైపోయినది. ఒక బరదికొరదు, రెండు బరదులు కొరదు. వాటుగుపాగ్లు బరదులకు లంకలు కుదిరాయినవి. ఇదికాక అతీతమైన వర్షములవల్ల ఈ సంవత్సరం పుగాకు లన్నీ కొనిపోయినవి. అధికవర్షమునకు పరిపైనులు కొలేరు. రెండుపాట్లు నాటు పట్టు కొనిపోయినవి. ఇదికాక మూలో పుగాకు తోటలు వేయుటపడలేదు. ఇది కాక ఎకరము ఒకటికి రెండువందలదూపాయల చేరు కేవగుపింది, ఆమోనియా ఎరువుగా వాడవలసివచ్చినది. కొన్నిచోట్ల పగటున 300 రూపాయల ఎరువుకూడా వాడినారు. ఒక ఎకరము పుగతోటకు కనీసం వ్యవసాయ ఖర్చులు, ఎరువు, నీరు కలసి మొత్తం 600 రూపాయలు అయినది. ఎకరము ఒకటికి సగటున రెండుపుట్లు, మూడు పుట్లు పుగాకు ఆకు అయినది.

వ్యాధులు—ఈ సంవత్సరం పేనుబంక, ఆకు తిని పోవుట, లద్దెపురుగు రోగము, మల్లెరోగములు తీవ్రముగా వ్యాపించినవి. వీటిని నివారించుటకు 'ఎడిస్' వగైరామందులు ఎకరము ఒకటికి 80 రూపాయలు అయినది. అన్నిదుస్థితులు దాటి పండించిన ఆకును అమ్ముటకు తీవ్రమైన కష్టము లేర్పడినవి. ఈ పుగాకు అమ్ముకోగాని ఈ లంక రైతుకు గింజలుగాని గొడ్డుమేతిగాని లేదు. అప్పిచ్చువారు లేరు. తీవ్రమైన ఆర్థిక దుస్థితిలో రైతు ఇరుక్కునియున్నాడు.

కృష్ణలంకలలోబాగాలాభములు తిన్న పుగాకుకంపెనీలు కూటమి కిష్కింధపాలెం, వెల్లటూరు, పోలార్లంకలలోను కలవు. వీరు అందరుకలసి ఈసంవత్సరము కట్టుకట్టి పుగాకుధరను తగ్గించినారు. పుగాకు వ్యాపారంలో ఆరితేరిన ఈ కంపెనీలు లక్షలాది రూపాయలును గడించియున్నారు. మలబారు, సేలం, విజయనగరము ప్రాంతములలో వ్యాపారము చేయుచు పుగాకును ఎగుమతి చేయుదురు.

వేటికి

ప్రజాళికల సాఫల్యానికి కాంగ్రెసును గెలిపించాలి

రాష్ట్ర ఆరోగ్యమంత్రి విజ్ఞప్తి

హైదరాబాదు, మార్చి 4: "భారత దేశానికి ప్రపంచంలో శ్రీ నెహ్రూ సంపాదించిన కీర్తి ప్రతిష్ఠలను ఇనుమడింప చేయడానికి ఈ ఎన్నికలలో కాంగ్రెసు అభ్యర్థులను గెలిపించాలి. దేశాభ్యున్నతికి సంకల్పించిన పంచవర్ష ప్రణాళికలను జయప్రదం చేయడానికి కాంగ్రెసు అభ్యర్థులనే గెలిపించడం అవసరం." అని మీర్జా అలీ సుడా, నులకగిరి, నేరేడుమెట్ట, రామకృష్ణాపురం, మేలీ అలీ గ్రామాలలో జరిగిన కాంగ్రెసు ఎన్నికల ప్రచార సభలలో ఆరోగ్యశాఖమంత్రి శ్రీ మెహ్దీనవాజ్ అన్నారు.

జూబిలీ హిల్స్ నియోజకవర్గంలోని జనరల్ స్థానానికి కాంగ్రెసుఅభ్యర్థిగా రాష్ట్ర శాసనసభకు శ్రీ మెహ్దీనవాజ్ పోటీ చేస్తున్నారు; హరిజన ప్రత్యేక స్థానానికి శ్రీమతి సుమిత్రాదేవి పోటీ చేస్తున్నారు. లోక్ సభకు ఈనియోజకవర్గంనుంచి శ్రీ అహమ్మద్ మొహిఉద్దీన్ పోటీ చేస్తున్నారు. ఈ పర్యటనలో వారు కూడా పాల్గొని కాంగ్రెసు అభ్యర్థులను గెలిపించవలసినదిగా ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

జూబిలీహిల్స్ శాసనసభ నియోజకవర్గంలోని జనరల్ స్థానానికి కాంగ్రెసు అభ్యర్థి శ్రీ మెహ్దీనవాజ్‌తో స్వతంత్ర అభ్యర్థి శ్రీ బి. రాజారెడ్డి, పి. డి. ఎఫ్. అభ్యర్థి, శ్రీ జ. హనుమంతరావు పోటీ చేస్తున్నారు. హరిజన స్థానానికి కాంగ్రెసు అభ్యర్థి శ్రీమతి సుమిత్రాదేవితో, స్వతంత్ర అభ్యర్థి శ్రీమతి ఆశాజీవి, ప్రజాసోషలిస్టు అభ్యర్థి శ్రీ గడ్డం బాలక్ దాగ్ పోటీ చేస్తున్నారు. లోక్‌సభ స్థానానికి శ్రీ అహమ్మద్ మొహిద్దీన్‌తో ప్రజాసోషలిస్టు అభ్యర్థి శ్రీ ఎస్. బి. గిరి పోటీ చేస్తున్నారు.

మీర్జా అలీసుడాలోని మారుతీభజన సమాజం కార్యాలయానికి మంత్రి మెదట వెళ్ళారు. శ్రీ కొండా మధుసూధనరెడ్డి తిరిగివస్తూ మంత్రికి స్వాగతం చెప్పారు. ఆ ప్రాంతం సికిందరాబాదుకు రెండు మూడు మైళ్ళల్లోనే ఉన్నా రస్తా బాగా లేదనీ, పారిశుద్ధ్య ఏర్పాట్ల సంగతిని జిల్లాబోర్డు సరిగా చూడడం లేదనీ, ఆ ప్రాంతాన్ని త్వరగా పురపాలకసంఘ ప్రాంతంలో చేర్చుకోవాలనీ, మంత్రికి వారు విన్నవించారు. సానుభూతితో పరిశీలిస్తానని మంత్రి సమాధానం చెప్పారు.

రైల్వే ఉద్యోగుల క్లబ్‌ను మంత్రి తరువాత చూచారు. క్లబ్బు కార్యదర్శి శ్రీ మారిరెడ్డి సత్యనారాయణ స్వాగతం చెప్పారు. అక్కడి యువకుల కృషిని మంత్రి ప్రశంసించారు.

జాతీయ వికాస కార్యక్రమంగా మలకగిరి, మీర్జాఅలీగూడా మధ్య నిర్మిస్తున్న గ్రామచావడిని మంత్రి చూచారు. శ్రీ దండు నాగయ్య ఇచ్చిన విరాళంతో నిర్మిస్తున్న పాఠశాలను కూడా మంత్రి చూచారు. జాతీయ వికాస కార్యక్రమాలకు బాగా చక్కటిపనులు సిందిగా ప్రజలకు మంత్రివిజ్ఞప్తిచేశారు.

శ్రీ అంజనేయస్వామి ఆలయం, శివాలయం, దయానంద-యువజన సంఘం ప్రాంతాన్నీ మంత్రి చూచారు. శ్రీ బాపూజీ రిక్రియేషన్ క్లబ్‌వద్ద శ్రీయుతులు మధుసూధనరెడ్డి, పురంశెట్టి యాదగిరిగారలు మంత్రికి స్వాగతంచెప్పారు.

నేరేడుమెట్టలో

నేరేడుమెట్ట గ్రామంలో మంత్రికి ఇతర కాంగ్రెసు అభ్యర్థులకూ గ్రామస్థులు స్వాగతం చెప్పారు. దేవాలయాలనూ, పాఠశాలనూ మంత్రి చూచారు. మంత్రికి పంచాయతీ అగ్రహారం శ్రీ కృష్ణయ్య స్వాగతం చెప్పారు. సభకు శ్రీ రాజయ్య అధ్యక్షత వహించారు. చేదలకు మంత్రి చేసిన ఉపకారాలను శ్రీ మధుసూధనరెడ్డి వివరించి, కాంగ్రెసు అభ్యర్థులను గెలిపించవలసిందిగా విజ్ఞప్తి చేశారు.

వైద్య సౌకర్యాలు అత్యావసరమని గ్రామస్థులు విన్నవించగా సానుభూతితో పరిశీలిస్తామని మంత్రి చెప్పారు. శ్రీయుతులు కృష్ణమూర్తి, రాములు మొదలయినవారు ప్రసంగించారు.

రామకృష్ణాపురంలో

కిందటిసారి ఈ నియోజకవర్గంనుంచి ఎన్నికయినవారు తమగ్రామానికి మంచినీటి సౌకర్యంవంటి విషయాలేవీ పట్టించుకోలేదనీ ఈసారి గెలుపొందే వారయినా ఈ సౌకర్యాలను ఏర్పాటు చేయించాలనీ రామకృష్ణాపురంలో మంత్రికి గ్రామస్థులు వివరించారు.

పహాడీషరీఫ్ గుడా

పహాడీషరీఫ్ గుడాలో జరిగిన పోటాపోటీ సభలో ప్రజలకు కాంగ్రెసు చేసిన సహాయ కార్యక్రమాలను మంత్రి వివరించి కాంగ్రెసు అభ్యర్థులను గెలిపించవలసిందిగా విజ్ఞప్తి చేశారు.

నగరి పోలీసులపై హత్యానేరం

రాజావు కాలేదని మాట్లాడినందుకు తీర్పు

[illegible] ఫిబ్రవరి 27: నగరిపోలీసు [illegible] సంవత్సరం ఏప్రిల్ 17 వ [illegible] ఆశా-వ్యక్తిని మద్యం [illegible] నేరం క్రింద అక్రమంగా [illegible] చేసిన నేరారోపణ [illegible] అతనపు సెషన్స్‌జడ్జి [illegible] వారిని విడుదల [illegible] పక్షుల తరఫున ప్రభుత్వ [illegible] పకుడు, నేంద్రతుల తరఫున [illegible] ఆర్. బి. రామకృష్ణరాజు, [illegible] రామచంద్రన్, కె. సి. వెంకటప్రతిపాదించారు. (స్వ. వి.)

ఇంకొల్లులో అగ్నిప్రమాదం

రు 10 వేల విలువగల పొగాకు దగ్ధం

ఇంకొల్లు, మార్చి 3: ఈగ్రామంలో నిన్న ఉదయం పుగాకు కొట్టుకున్నప్పు అంటుకుని, సుమారు పదివేలరూపాయల విలువకలిగిన పొగాకు తగులబడిపోయినది. ఆగ్రిలరీ కాడెట్ కోర్కు చెందిన విద్యార్థులు మంటలు ఆర్పివ్యాపించకుండా నిరోధించారు. పొగాకుకొట్టు మొన్నరాత్రి అంతా లోపల మండుతూ ఉండి ఉదయం మంటలుపైకి వచ్చి ఉంటవని ఇక్కడి వారు భావిస్తున్నారు.

ఉద్యోగవార్తలు

హైదరాబాదు, మార్చి 3: అదిలాబాదు జిల్లా సెటిల్మెంటు జడ్జి శ్రీ విఠల్‌రావు కోర్టుట్రస్టు సబ్ జడ్జి ఉద్యోగంలోకి తిరిగివచ్చారు. ఆయనకు బదులు అదిలాబాదు జిల్లా సెటిల్మెంటు జడ్జిగా పెలవునుంచి వచ్చిన తరువాత శ్రీ రామ్‌లాల్ కపూర్ పనిచేస్తారు.

హైదరాబాదులోని జిల్లాల అదనపు ప్రత్యేక సెటిల్మెంటు న్యాయస్థానాన్ని ఈనెల మొదటి తేదీనుంచి రద్దుచేశారు. కనుక ఇంతవరకూ ఆ న్యాయస్థానంలో సెటిల్మెంటు జడ్జిగా వ్యవహరించిన శ్రీ పి. మాధవరావుకు సబ్ జడ్జి ఉద్యోగంలోకి తిరిగించారు.

అనంతపురంలోని ఫ్యాక్టరీల ఇన్‌స్పెక్టరు శ్రీ ఆర్. జనార్దనరావుకు 15 రోజుల పెలవు మంజూరయింది. పెలవు పూర్తి అయిన తరువాత మళ్ళీ అదే ఉద్యోగంలో ఆయన పనిచేస్తారు.

బాబట్ల వ్యవసాయ కళాశాల ప్రధానాధ్యాపకుడుగా [illegible] శ్రీ టి. వెంకటరమణారెడ్డి నియమితులయినారు.

మహాగుజరాత్, సంయుక్త మహారాష్ట్రవాదులకు శృంగభంగం

బొంబాయి ఎన్నికలలో ఫలితాలు తెలిసిన 16 స్థానాలు కాంగ్రెసుకే

మద్రాసులో ఇద్దరు మంత్రుల గెలుపు; బళ్లారిలో ముండ్లూరి గంగప్ప విజయం

బొంబాయి, మార్చి 4: వివిధరాష్ట్రాల్లో నిన్న ప్రకటించిన 64 స్థానాలలో 48 కాంగ్రెసుకు లభించాయి.

మిగిలిన 14 పి. ఎస్. పి. 3, కమ్యూనిస్టుపార్టీ 2, జనసంఘం 4, గణతంత్రపరిషత్తు 2, స్వతంత్రులు 5 సంపాదించారు.

బొంబాయిలో యీ ఉదయంవరకు తెలిసిన మొత్తం 16 స్థానాలు కాంగ్రెస్‌పార్టీకే దక్కాయి.

ప్రతిపక్షాలు యింతవరకు యిక్కడ ఒక్క స్థానాన్ని గూడా సాధించలేకపోయాయి.

ఆంధ్రప్రదేశ్‌లో వికారాబాద్ ద్విసభ్యనియోజకవర్గం నుంచి, హైద్రాబాద్ మాజీమంత్రి డాక్టర్ చెన్నారెడ్డి, శాసనసభ్యుడు శ్రీ అరిగె రామస్వామి (కాంగ్రెస్) రాష్ట్ర శాసనసభకు ఎన్నిక అయినారు.

వివిధ రాష్ట్రాలలో నిన్న గెలుపొందిన కాంగ్రెస్ ప్రముఖుల్లో బొంబాయి ఆర్థికమంత్రి డాక్టర్ జీవరాజ్ మెహతా, వెనకటి కూర్గు ముఖ్యమంత్రి (శ్రీ) సి. యమ్. పూణాచా, (మైసూర్). అస్సాం స్థానిక స్వపరిపాలనమంత్రి శ్రీ అబ్దుల్ మత్లీబ్ మజుందార్, పంజాబ్ విద్యామంత్రి సర్దార్ గుర్‌బచన్‌సింగ్ బాజ్వా, మద్రాసు మంత్రులు శ్రీయుతులు సి. సుబ్రహ్మణ్యం, యమ్. ఏ. మాణిక్యవేలు ఉన్నారు.

బళ్లారి నియోజకవర్గంనుంచి స్వతంత్ర అభ్యర్థి శ్రీముండ్లూరి గంగప్ప సుమారు నాలుగు వేల ఓట్లు తేడాతో కాంగ్రెస్ అభ్యర్థిని ఓడించి మైసూరు శాసనసభకు ఎన్నికఅయినారు.

బొంబాయిలో భాషావాదుల శృంగభంగం

బొంబాయిరాష్ట్రంలోనిసౌరాష్ట్ర, విదర్భప్రాంతాలనుంచి నిన్న ప్రకటితమైన మొత్తం 8 స్థానాలు కాంగ్రెస్‌కే సిద్ధించాయి.

మరాఠీ, గుజరాతీ భాషాప్రాతిపదికపై, యీ ఎన్నికలలో పోటీ చేస్తున్న మహాగుజరాత్ జనతాపరిషత్, సంయుక్త మహారాష్ట్ర సమితి, యీ ప్రాంతాల్లో ఒక్కస్థానాన్నిగూడా యింతవరకు సంపాదించలేకపోయాయి ఈ 8 స్థానాలలో 7 పూర్వాష్ట్రానికి 1 విదర్భకు సంబంధించినవి.

బొంబాయి ఆర్థికమంత్రి డాక్టర్ జీవరాజ్ మెహతా, అత్రేలీ నియోజకవర్గంనుంచి, అత్యధిక ఓట్లు తేడాతో రాష్ట్రశాసనసభకు ఎన్నిక అయినారు. వీరికి 18,253 ఓట్లుపోలైనాయి. వీరితో పోటిచేసిన హిందూ మహాసభ స్వతంత్ర అభ్యర్థులు, ధరావతులు పోగొట్టుకున్నారు.

బొంబాయి పబ్లిక్ వర్క్స్‌శాఖ ఉపమంత్రి శ్రీ ప్రేమ్‌జీ భూపత్‌జీ ధాకర్ గూడా శాసనసభకు ఎన్నిక అయినట్లు రాత్రి అందిన వార్తనుబట్టి తెలుస్తున్నది.

అస్సాంలోనిన్నటి 6 స్థానాలు కాంగ్రెసుకే

గౌహతి, మార్చి 3: అస్సాంలో నిన్న, తెలిసిన 6 స్థానాలు కాంగ్రెస్ వశమైనాయి. రాష్ట్ర స్వపరిపాలన మంత్రి, శ్రీ అబ్దుల్ మత్లీ మజుందార్, ప్రజాసోషలిస్టు అభ్యర్థిపై నెయ్యి పైచిలుకుఓట్ల తేడాతో విజయం సాధించారు.

పంజాబ్‌లో 12 కు 11 కాంగ్రెసుకు

అంబాలా, మార్చి 3: పంజాబ్‌లో కాంగ్రెస్ యివాళ, 12 స్థానాలకు 11 గెల్చుకున్నది. ఒక్కస్థానంమాత్రం కమ్యూనిస్టులపరం అయింది. రాష్ట్ర విధానసభకు యివాళ ఎన్నికఅయిన వారిలో పంజాబ్ విద్యామంత్రి సర్దార్ గుర్‌బచన్‌సింగ్ బాజ్వా అంబాలా జిల్లాకాంగ్రెస్ సంఘం అధ్యక్షుడు ఖాన్ అబ్దుల్ గఫార్ ఖాన్ ప్రముఖులు.

మైసూర్‌లో స్వతంత్ర అభ్యర్థి గంగప్ప గెలుపు

బెంగుళూరు, మార్చి 3: మైసూర్ రాష్ట్రంలో గతి నాలుగుగోజలనుంచి పరిశీలనగా యీపోటీలను పరిశీలించిన, కాంగ్రెస్, యివాళ రెండుస్థానాలను పోగొట్టుకున్నవి.

బళ్ళారి నియోజకవర్గంనుంచి, స్వతంత్రఅభ్యర్థి శ్రీ ముండ్లూరుగంగప్ప 35467 ఓట్లతేడాతో కాంగ్రెస్ అభ్యర్థి శ్రీ అబ్దుల్ రజాక్ సాబ్‌ను ఓడించి శాసనసభకు ఎన్నికఅయినారు. గత సంవత్సరం, బళ్లారిపట్నం విషయమై వివాదం సంభవించినప్పుడు, ఆపట్నంపై ఆంధ్రులహక్కును నిరూపించే నిమిత్తం శ్రీ గంగప్ప తమ శాసనసభ్యత్వానికి రాజీనామాయిచ్చి తిరిగి ఎన్నికకు నిలిచారు. అయినే వీరికి అప్పట్లో అపజయం సంభవించింది. మళ్లీ యిప్పుడు వీరు స్వతంత్ర అభ్యర్థిగా కాంగ్రెస్‌తో పోటీ చేసి విజయులైనారు.

తుంకూర్ జిల్లాలోని గుబ్బి నియోజకవర్గంలో గూడా మరొక స్వతంత్ర అభ్యర్థి గెలుపొందారు. ఇక్కడ పోటీ చేసిన కమ్యూనిస్టు, మరో యిద్దరు అభ్యర్థులు తమ ధరావతులను కోల్పోయారు.

మైసూర్ శాసనసభకు యివాళ ఎన్నిక అయిన నలుగురు కాంగ్రెసు సభ్యులలో రాష్ట్ర పరిశ్రమల మంత్రి శ్రీ సి. యమ్. పూణాచా, ఉన్నారు. వీరు జనకటి కూర్గు రాష్ట్ర ముఖ్యమంత్రి.

ఉత్తర ప్రదేశ్‌లో 8 కి 4 కాంగ్రెసుకు

లక్నో, మార్చి 3: ఈ రాత్రి వరకు ప్రకటితమైన 8 శాసన సభాస్థానాలలో 4 కాంగ్రెసుకు, 1 పి. యస్. పి. కి 3 స్వతంత్రులకు లభ్యం అయినాయి. ఉత్తర ప్రదేశ్‌లో కమ్యూనిస్టు పార్టీగానీ, జనసంఘం గానీ, యింతవరకు ఒక్క స్థానాన్ని గూడా గెలుచుకోలేక పోయాయి.

84 ఓట్ల తేడాతో కాంగ్రెస్ విజయం

మీరట్‌లోని దాస్నా నియోజకవర్గంలో కాంగ్రెసు అభ్యర్థిగా పోటీ చేసిన శ్రీ కున్వర్ మహమూద్ అలీఖాన్, 84 ఓట్ల తేడాతో స్వతంత్ర అభ్యర్థిపై విజయం సాధించారు.

ఒరిస్సాలో గణతంత్ర పరిషత్‌కు మరో 2 స్థానాలు

ఒరిస్సాలో ప్రకటించిన మూడు స్థానాలలో కాంగ్రెసుకు 1, గణతంత్ర పరిషత్ కు 2 స్థానాలు లభించాయి.

మధ్యప్రదేశ్‌లో 10 కి 5 కాంగ్రెస్ వశం

భోపాల్, మార్చి 3: ఇవాళ నెల్లడి అయిన మొత్తం 10 స్థానాల్లో కాంగ్రెసు 5, జనసంఘం, 4, పి. యస్. పి. 1 స్థానాన్ని సంపాదించాయి.

మద్రాసు మంత్రి మాణిక్యవేలు గెలుపు

మద్రాసు, మార్చి 3: మద్రాసులో యివాళ ప్రకటించిన 5 స్థానాలు కాంగ్రెసుకే దక్కాయి.

ఆర్థికమంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం కోయిల్ పాలయం నియోజకవర్గంనుంచి సుమారు 9 వేల వోట్ల తేడాతో, ప్రజాసోషలిస్టుపార్టీ అభ్యర్థి శ్రీ గురుస్వామి నాయుడును ఓడించిశాసనసభకుఎన్నిక అయినారు.

ఉత్తర ఆర్కాటు జిల్లాలోని మరింపురం నియోజకవర్గంనుంచి, రాష్ట్ర రెవెన్యూ మంత్రి శ్రీ ఎమ్. ఏ. మాణిక్యవేలు, ద్రవిడ మున్నేట్రకజగం అభ్యర్థి శ్రీ మురుగయ్యపై 6 వేలపైచిలుకు ఓట్ల తేడాతో గెలుపు సాధించారు.

పి. టి. రాజన్ ఓటమి

ఉత్తమపాలయంనియోజకవర్గంనుంచి ప్రతిపక్షతెరాసన సభ్యుడు శ్రీ పి. టి. రాజన్ ఓటమిని యిక్కడ ప్రముఖంగా పేర్కొంటున్నారు. శ్రీ రాజన్ ఇదివరలో జస్టిస్ పార్టీ మంత్రిగా పనిచేశారు.

ఈ నియోజకవర్గంలో కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీచేసిన శ్రీ పాండిరాజ్‌కు 30 వేలపైచిలుకు ఓట్లు పడ్డాయి. శ్రీ రాజ్‌ను వీరు, 6 వేల వోట్ల తేడాతో వోడించారు.

వలవనూర్‌లో ద్రవిడ మున్నేట్రకజగం గెలుపు

మద్రాసు, మార్చి 4: దక్షిణ ఆర్కాట్‌లో వలవనూరు నియోజకవర్గంనుంచి, ద్రవిడ మున్నేట్రకజగం అభ్యర్థి ఏ. గోవిందస్వామి నాయకర్ రాష్ట్ర శాసనసభకు ఎన్నికయినారు.

వీరు, కాంగ్రెస్ అభ్యర్థిని 15 వేల ఓట్ల తేడాతో ఓడించారు. మున్నేట్రకజగం, శాసనసభలోని మొత్తం 205 స్థానాల్లో 114 కు అభ్యర్థులను నిలిపింది.

పంజాబ్‌లో కాంగ్రెస్‌కు 2 నష్టం

చండీఘర్, మార్చి 3: పంజాబ్‌లోని హోషియార్పూర్ ద్విసభ్య నియోజకవర్గంలో కాంగ్రెస్ 2 స్థానాలను పోగొట్టుకున్నది.

ఈ నియోజకవర్గంలో స్వతంత్ర అభ్యర్థి శ్రీ బల్బీర్ సింగ్, కాంగ్రెసు అభ్యర్థికంటె 14 వేల ఓట్లను అధికంగా సంపాదించారు.

ఇదే నియోజకవర్గంలో రిజర్వు, స్థానానికి షెడ్యూల్డు కులాలసమాఖ్య, అభ్యర్థిగ, పోటీచేసిన శ్రీ కరందంద్, 459 వోట్ల తేడాతో కాంగ్రెసు అభ్యర్థిపై విజయం సాధించారు.

కేరళలో కమ్యూనిస్టు, పి. యస్. పి.

తిరువేంద్రం, మార్చి 4: ఉల్లూరు నియోజకవర్గంనుంచి, కమ్యూనిస్టుఅభ్యర్థిగా పోటీచేసిన శ్రీ వి. "శ్రీధర్" రాష్ట్ర శాసనసభకు ఎన్నిక అయినారు. వీరితో పోటీచేసిన కాంగ్రెసు, ఆర్. యస్. పి. స్వతంత్ర అభ్యర్థులకు ధరావతులు పోయాయి.

విలప్పిల్ నియోజకవర్గంలో పి. యస్. పి. అభ్యర్థి శ్రీ పొన్నార్ జి. శ్రీధర్, సుమారు నాలుగువేలఓట్ల తేడాతో కమ్యూనిస్టు అభ్యర్థిని ఓడించికేరళ శాసనసభకు ఎన్నికఅయినారు. ఇక్కడ కాంగ్రెసు పోటీచేయలేదు.

కేరళ శాసనసభకు ఇంతవరకు ఫలితం తెలిసిన ఏడుస్థానాలలో పి. ఎస్. పి. కి 3, కమ్యూనిస్టులకు 2 కాంగ్రెసుకు 1, స్వతంత్రానికి 1 లభించాయి.

మధ్యప్రదేశ్ ఆర్థిక మంత్రి విజయం

ఇండోర్, మార్చి 4: మధ్య ప్రదేశ్ ఆర్థిక మంత్రి శ్రీ శ్రీలాల్ కంగ్వార్ నగర పశ్చిమ నియోజకవర్గంనుంచి శాసనసభకు ఎన్నిక అయినారు. వీరు ప్రజాసోషలిస్టు అభ్యర్థిని 10 వేల ఓట్ల తేడాతో ఓడించారు.

మద్రాసులో కాంగ్రెసుకు మరో స్థానం

మద్రాసు, మార్చి 4: తంజావూరులో తిరువయ్యార్ నియోజకవర్గంనుంచి కాంగ్రెసు అభ్యర్థిగా పోటీ చేసిన శ్రీ ఆర్. స్వామినాథ మెర్గొందార్ శాసనసభకు ఎన్నికయ్యారు. వీరితో పోటీ చేసిన కమ్యూనిస్టు, స్వతంత్ర అభ్యర్థుల ధరావతులు గల్లంతు అయినాయి.

కేరళంలో కాంగ్రెసుకు మరో 2 స్థానాలు

పాలాట్టాయం, మార్చి 4: కేరళలోని పుత్తుపల్లి నియోజకవర్గంనుంచి శ్రీ పి. సి. చెరియన్ (కాం) కంబరపల్లి నియోజకవర్గం నుంచి శ్రీ కె. టి. తామస్ తామస్ (కాం) రాష్ట్ర శాసన సభకు ఎన్నిక అయినారు.

కేరళలో మరొక కాంగ్రెస్ విజయం

కొటాయమ్, మార్చి 4: పైకం నియోజనవర్గంలో కాంగ్రెస్ అభ్యర్థి శ్రీ కె. ఆర్. నారాయణన్ గెలుపొందారు.

బొంబాయిలో పి.యస్.పి. తొలివిజయం

సూరత్, మార్చి 4: ధరంపూర్ నియోజకవర్గంనుంచి పి. యస్. పి. అభ్యర్థి శ్రీ రామ్‌భాయ్ బాలూభాయ్ జాఫర్ రాష్ట్ర శాసనసభకు వెళ్లారు. బొంబాయి రాష్ట్రంలో ప్రతిపక్షాలకు విజయం లభించటం యిదే ఆరంభం.

మద్రాసులో స్వతంత్ర అభ్యర్థి గెలుపు

కోయంబత్తూరు, మార్చి 4: ఉడుమల్పేట నియోజకవర్గంనుంచి స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసిన శ్రీ యస్. టి. సుబ్బయ్య గౌండర్ 8 వేల ఓట్లపైచిలుకు తేడాతో కాంగ్రెస్ అభ్యర్థిని ఓడించి, రాష్ట్ర శాసన సభకు ఎన్నిక అయినారు.

మద్రాసు, మార్చి 3: మద్రాసు రాష్ట్ర మోటారు కార్మికుల సంఘాధ్యక్షుడు శ్రీ యం. సీతారామ్ నాయుడు నగరంలో రాబోవు పద్నాలుగవ నియోజకవర్గంనుంచి శ్రీ కె. టి. తామస్ తామస్ (కాం) రాష్ట్ర శాసన సభకు ఎన్నిక అయినారు.

కేరళలో మరొక కాంగ్రెస్ విజయం

కొటాయమ్, మార్చి 4: పైకం నియోజనవర్గంలో కాంగ్రెస్ అభ్యర్థి శ్రీ కె. ఆర్. నారాయణన్ గెలుపొందారు.

బొంబాయిలో పి.యస్.పి. తొలివిజయం

సూరత్, మార్చి 4: ధరంపూర్ నియోజకవర్గంనుంచి పి. యస్. పి. అభ్యర్థి శ్రీ రామ్‌భాయ్ బాలూభాయ్ జాఫర్ రాష్ట్ర శాసనసభకు వెళ్లారు. బొంబాయి రాష్ట్రంలో ప్రతిపక్షాలకు విజయం లభించటం యిదే ఆరంభం.

మద్రాసులో స్వతంత్ర అభ్యర్థి గెలుపు

కోయంబత్తూరు, మార్చి 4: ఉడుమల్పేట నియోజకవర్గంనుంచి స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసిన శ్రీ యస్. టి. సుబ్బయ్య గౌండర్ 8 వేల ఓట్లపైచిలుకు తేడాతో కాంగ్రెస్ అభ్యర్థిని ఓడించి, రాష్ట్ర శాసన సభకు ఎన్నిక అయినారు.

మద్రాసు, మార్చి 3: మద్రాసు రాష్ట్ర మోటారు కార్మికుల సంఘాధ్యక్షుడు శ్రీ యం. సీతారామ్ నాయుడు నగరంలో రాబోవు పద్నాలుగవ నియోజకవర్గంనుంచి శ్రీ కె. టి. తామస్ తామస్ (కాం) రాష్ట్ర శాసన సభకు ఎన్నిక అయినారు.

రాష్ట్రసభలకు నెగ్గిన అభ్యర్థులు

రాష్ట్రం	స్థానాలు	కాం.	కమ్యూ.	పి.ఎస్.పి.	జనసం	సో.	స్వ.	ఇతరులు	మొత్తం.
ఆంధ్రప్రదేశ్	301	154	13	1	—	—	2	31	201
అస్సాం	108	23	2	3	—	—	7	3	38
బీహారు	330	3	—	1	—	—	—	—	4
బొంబాయి	396	18	—	1	—	—		—	19
కేరళ	126	4	2	3	—	—	1	—	10
మధ్యప్రదేశ్	288	75	—	3	6	3	4	4	95
మద్రాసు	205	10	—	—	—	—	2	1	13
మైసూరు	208	20	—	—	—	—	3	—	23
ఒరిస్సా	140	3	—	—	—	—	—	4	7
పంజాబు	154	39	3	1	1	—	3	1	48
రాజస్థాన్	176	12	—	—	—	—	—	—	12
ఉత్తరప్రదేశ్	430	43	—	7	—	1	10	—	61
బెంగాల్	238	1	—	—	—	—	—	—	1

వికారాబాదులో చెన్నారెడ్డి రామస్వామి గెలుపు

ప్రతి పక్షాలకు, స్వతంత్రులకు ఇంతవరకూ శూన్యం

హైదరాబాదు, మార్చి 3: వికారాబాదు ద్విసభ్య నియోజకవర్గంనుంచి రాష్ట్ర శాసనసభకు కాంగ్రెసు అభ్యర్థులు శ్రీయుతులు ఎమ్. చెన్నారెడ్డి, అరిగె రామస్వామి గారలు పెద్ద మెజారిటీతో ఎన్నికయినారు.

పూర్వ హైదరాబాదు రాష్ట్ర మంత్రివర్గంలో డాక్టరు ఎమ్. చెన్నారెడ్డి వ్యవసాయశాఖ మంత్రిగానూ, శ్రీ రామస్వామి రెవెన్యూశాఖ ఉపమంత్రిగానూ పనిచేశారు.

వికారాబాదు ద్విసభ్య నియోజకవర్గంలోని జనరల్ స్థానానికి కాంగ్రెసు అభ్యర్థి డాక్టరు చెన్నారెడ్డి స్వతంత్ర అభ్యర్థి డాక్టరు ఎన్. ఎమ్. జయసూర్యగారలు పోటీ చేశారు; 21,185 వోట్ల మెజారిటీతో డాక్టరు చెన్నారెడ్డి గెలుపొందారు; రిజర్వుడ్ స్థానానికి కాంగ్రెసు అభ్యర్థి శ్రీ అరిగె రామస్వామితో స్వతంత్ర అభ్యర్థి శ్రీ చంద్రయ్య పోటీ చేశారు. దాదాపు 21 వేల వోట్ల మెజారిటీతో శ్రీ రామస్వామి గెలుపొందారు. 1952 ఎన్నికలలో ఈనియోజకవర్గంనుంచే రాష్ట్ర శాసనసభకు శ్రీ డాక్టరు చెన్నారెడ్డి, శ్రీ రామస్వామి ఎన్నికయినారు.

ఇంతవరకూ మొత్తం నాలుగు స్థానాల వోట్ల లెఖ్ఖింపు పూర్తి అయింది; నాలుగుస్థానాలూ కాంగ్రెసుకే లభించినవి.

వికారాబాదు ద్విసభ్య నియోజకవర్గం వోట్ల వివరాలివి:

జనరల్ స్థానం:

డాక్టరు ఎమ్. చెన్నారెడ్డి (కాం) 38,346

డాక్టరు ఎన్. ఎమ్. జయసూర్య (స్వ) 17,211

రిజర్వుడ్:

శ్రీ అరిగె రామస్వామి (కాం) 31,169

శ్రీ చంద్రయ్య (స్వ) 10,177

మార్చి 4 పోలింగు వివరాలు

శ్రీకాకుళం

శ్రీకాకుళం, లోక్‌సభ నియోజకవర్గంలోని శ్రీకాకుళం, బ్రాహ్మణతర్ల శాసనసభా నియోజకవర్గాలలో పోలింగు మార్చి 4 వ తేది ఉదయం ప్రారంభమైనది. పోలింగు చాలా మందంగా ఉన్నది.

శ్రీకాకుళం పట్టణం గుజరాతీపేటలోని స్త్రీల పోలింగు కేంద్రంలో ఉదయం ఎవరూ ఓటు వేయనే లేదు. పట్టణంలో నూటికి పదివంతులకుమించి ఓట్లు పోల్ కాలేదు.

ఈనియోజకవర్గంలో పోటీచేస్తున్న కాంగ్రెసు అభ్యర్థి శ్రీ బి. రాజగోపాలరావు, స్వతంత్ర అభ్యర్థి శ్రీ కరిమి నారాయణ అప్పలనాయుడు, ప్రతి కేంద్రానికి వెళ్ళి అక్కడి ఏర్పాట్లు చూస్తున్నారు. స్వ. వి.)

కాకినాడ

కాకినాడ లోక్‌సభ ద్విసభ్య నియోజకవర్గంలోని పల్లిపాలెం శాసనసభ నియోజకవర్గంలో ఈరోజున పోలింగు ప్రారంభమైనది. ఈ శాసనసభ నియోజకవర్గంలో 98 గ్రామాలు 154 పోలింగు కేంద్రాలు ఉన్నవి. ఓటర్ల సంఖ్య 1,28, 334.

మధ్యాహ్నానికి ఓటర్లలో నూటికి 20 వంతుల మంది మాత్రమే ఓటు వేశారు. పోలింగు చాల మందంగా ప్రశాంతంగా జరుగుతున్నది.

హైదరాబాదులో కాంగ్రెసు ప్రచారం

ఓటర్లకు గోపాలరెడ్డి నరేంద్రజీ విజ్ఞప్తి

హైదరాబాదు, మార్చి 4:— హైదరాబాదు ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ ఎన్. నరోత్తంరెడ్డి, లోక్‌సభ కాంగ్రెసు అభ్యర్థి శ్రీ వివాయక రావు విద్యాలంకార్, యూనిట్ పురా ప్రాంతం కాంగ్రెసు అభ్యర్థి శ్రీ మహబూబ్‌ఖాన్ యూనిట్ పురా ప్రాంతంలో నిన్న ఇంటింటికీ వెళ్ళి కాంగ్రెసు తరఫున ప్రచారంచేశారు.

కులమతవర్గాల వంటి వాటితో నిమిత్తం లేని పరిపాలనను నెలకొల్పడానికి కాంగ్రెసు కృషి చేస్తోందని మలక్‌పేట నియోజకవర్గంలో జరిగిన కాంగ్రెసు ఎన్నికల ప్రచార సభలో పండిత నరేంద్రజీ వివరించారు. కాంగ్రెసు అభ్యర్థులను గెలిపించవలసిందిగా విజ్ఞప్తి చేశారు.

మల్లెపల్లిలో

ప్రపంచంలో శ్రీ నెహ్రూ కీర్తి ప్రతిష్ఠలు ఇంకా ఎక్కువ కావడానికి వీలుగా యీ ఎన్నికలలో కాంగ్రెసు అభ్యర్థులను గెలిపించవలసిందిగా మలక్‌పేటలో శనివారం జరిగిన ఎన్నికల ప్రచారసభలో రాష్ట్రీయ వ్యవహారాల మంత్రి శ్రీ బెజవాడ గోపాలరెడ్డి విజ్ఞప్తి చేశారు. ప్రజల స్థితిగతులుబాగుపడేందుకు కాంగ్రెసు ప్రభుత్వాలు చేసిన కృషిని వివరించారు. శ్రీ నరసింగరావ్ పాల్గొనడా సభలో ప్రసంగించారు.

కాశ్మీర్ శాసనసభకు బక్షీ విజయం

పోటీలేకుండా మరొక 20 మంది ఎన్నిక

శ్రీనగర్, మార్చి 4: కాశ్మీర్ ముఖ్యమంత్రి బక్షీ గులాం మహమ్మద్, రాష్ట్ర శాసనసభకు ఎన్నిక అయినారు. అఖిల జమ్మూ కాశ్మీర్ జాతీయ పరిషత్తు శ్రీ బక్షీ అధ్యక్షులు. శ్రీ గులాం మహమ్మద్‌తో పాటు, యీ పరిషత్తు ప్రధాన కార్యదర్శి శ్రీ అబ్దుల్ రషీద్ బక్షి, రాష్ట్ర రెవెన్యూమంత్రి సయిద్ మీర్

పాకిస్తాన్ పట్ల టోరీలకు మక్కువ

శాంతి విచ్ఛిత్తికి ఒక కుట్ర

అని బెవాన్ పత్రిక వివరణ

'ప్రజాభిప్రాయ సేకరణ' అల్లరికి దోవ

న్యూఢిల్లీ, మార్చి 2: "ప్రజల్ని నిర్ణయించుకోనివ్వండి" అని నినాదాలిచ్చే పెద్దలు తమ దేశంలోని ప్రజలనే తమ ఇష్టం వచ్చిన నిర్ణయాలను చేసుకోనివ్వకుండా అడ్డుతగులుతూ వుంటారని కనుక, యీ నినాదాల మెరుపు చూసి సోషలిస్టులు మోసపోరాదని హెచ్చరిస్తూ బ్రిటిష్ కార్మికపక్ష అతివాదవర్గ నాయకుడు శ్రీ అనూరిన్ బెవాన్ పత్రిక "ది ట్రిబ్యూన్" నేడు కాశ్మీరుపై భారత వాదాన్ని తాము ఎందుకు సమర్థిస్తున్నదీ ఒక వ్యాసం ప్రచురించింది. కాశ్మీరులో ప్రజాభిప్రాయ సేకరణ తృప్తికరమైన పరిష్కారం కాజాలదని అభిప్రాయం పెల్లడించింది. ఒకవేళ అటువంటిదే జరిగి, పాకిస్తాన్‌కు అనుకూలంగా తీర్పు వస్తే, తతిమా "ఇస్లామిక్ రిపబ్లిక్" వలెనే కాశ్మీరులో కూడా ఆక్రమణ, అవినీతి పరిపాలన సాగించడం, శరణార్థుల రాకపోకలు, హిందూ - ముస్లిం విద్వేషాలు, బాగా పెరిగి పదేళ్ళనాటి కల్లోల చరిత్ర పునరావృతం కాగలదని హెచ్చరించింది. సమితి ఆదేశాలను ధిక్కరించే పరిస్థితులున్నప్పుడు "ప్రజాభిప్రాయ సేకరణ" సాగించడం ప్రజాస్వామ్య లక్షణం ఎలా అవుతుందని ప్రశ్నించింది.

వ్యాసం పూర్తి పాఠంలో యిలా వున్నది: "భద్రతా సమితి తీర్మానాన్ని భారతదేశం మన్నించనందుకు మన కార్మిక నాయకులు కూడా చాలామంది ఖండించడానికి సిద్ధంగా వున్నారు. కాని భారతవాదన ఎన్నడూ సరిగా బ్రిటిష్ ప్రజలకు అర్థమయ్యే అవకాశం కలగలేదు."

రెండు దేశాలు ఏకం కాగలవు

"భారతదేశానికి పెద్ద యెత్తున ప్రచారం సాగించే అలవాటులేదు. సాంఘిక ఆర్థికరంగాలలో భారతదేశ విజయాలను కూడా అంతగా ప్రచారం చేయలేదు. అసలు విద్వేషాలు రేకెత్తించడం భారత నాయకుల లక్షణం కాదు. అందుకనే పాకిస్తాన్ ఏర్పాటునుకూడా ఎంతో ప్రశాంతంగా ఆమోదించారు. పరస్పర సమ్మతిద్వారా ఎప్పుడో ఒకప్పుడు తిరిగి రెండూ ఏకం కాకపోవని భారత విశ్వాసం. సంఘర్షణలు రెచ్చగొడితే ఆ ముహూర్తం మరీ దూరం అయిపోతుందని కూడా భారతదేశానికి తెలుసు."

పాక్ నాయకులకు సహనం లేదు

"భారత నాయకుల వైఖరి యిలా ఎంతో ప్రశాంతంగా వుండగా, పాక్ నాయకుల వైఖరి చాలా అసహనంతో కూడివున్నది. ఏ ప్రధాని వచ్చినా కాశ్మీరును గురించి చింగులు త్రొక్కుతారు. అసభ్య పదజాలం ప్రయోగిస్తారు. అసలు గుట్టు ఏమిటంటే పాకీయ్యు దేశప్రజల సమస్యలు పరిష్కరించలేక వారి దృష్టిని మరో వైపుకు మళ్ళించ ప్రయత్నించడమే."

శాంతి కూటమి విచ్ఛిన్నానికి పాక్ కుట్ర

ఆగ్నేయాసియాలో నూతన స్వతంత్ర దేశాలన్నిటిని ఒక తాటి మీదకు తెచ్చి ఏ యుద్ధకూటమితోను చేరనివ్వకుండా, ఏ కొగితెంమీద వ్రేలు ముద్రలు వేయనివ్వకుండా, ఒక శాంతి కూటాన్ని ఏర్పరచడానికి భారతదేశం ప్రయత్నిస్తూంటే, పాకిస్తాన్ యీ ప్రయత్నాన్ని విచ్ఛిన్నంచేసి బాగ్దాద్ మనిలా, సంధులలో చేరింది. ప్రచ్ఛన్న యుద్ధం చరమదశలో వుండగా యూరప్‌లోవలె ఆసియాను కూడా ముక్కలు చెద్దామని డుల్లెస్ చూశారు. అందుకే అమెరికా ఉపాధ్యక్షుడు నిక్సన్ ఆసియా అంతా సుదీర్ఘ సంచారం చేశాడు. కాని భారతదేశంలో మాత్రం ఈయన ఆటలు సాగలేదు. ఇక గత్యంతరం లేక కమ్యూనిస్టు వ్యతిరేక లేటస్థవాద వ్యతిరేక గ్రహాలను ఏర్పాటు చేశారు అమెరికన్లు. దీనికి మూలరాయి పాకిస్తాన్. సయాం, దక్షిణ కొరియా, దక్షిణ వియత్నాం, ఫార్మోజా, ఫిలిప్పైన్స్, యీ కూటమిలో అంతర్భాగాలు."

"ఇది జరిగాక, పాకిస్తాన్‌కు అత్యంత ఆధునిక ఆయుధాలను అమెరికా సమకూర్చింది. అరబ్ దేశాల రాజులు లేమిమాకు లభించినవి అమెరికన్ ఆయుధాలను ఇజ్రేల్‌పై పుపయోగిస్తామని ఎలా అంటూ వుంటారో అలాగే పాక్ రాజకీయ వేత్తలు కూడా తమ దేశంను సందర్శించే పత్రికారచయితలతో తమ కమ్యూనిస్టు వ్యతిరేక అమెరికా ఆయుధాలను తగు సమయం వచ్చినపుడు భారతదేశం పై ప్రయోగిస్తామని చెపుతూ వుంటారు."

టోరీల ప్రేమకుగల కారణం

"కనుక అమెరికాలో పాటు మన టోరీలు కూడా పాకిస్తాన్ పట్ల ఎందుకింత అభిమానం ఒలకబోస్తూ వుంటారో ఎందుకు కాశ్మీరుపై పాక్ వివాదాన్ని సమర్థిస్తూ వుంటారో తెలుసుకోవచ్చు. అయితే భారతదేశం పై ఇలా విరుచుకుపడేముందు సోషలిస్టులు జాగ్రత్తగా అన్ని పరిస్థితులు పరిశీలించాలి."

ప్రజాభిప్రాయ సేకరణ

"కాశ్మీరులో ప్రజాభిప్రాయ సేకరణ గురించి అనేక లేఖలు ట్రిబ్యూన్‌కు చేరాయి. అయినే ఇక యీ విషయం వివరంగా పరిశీలిద్దాం. ప్రజాభిప్రాయ సేకరణకు భారత దేశం ఏనాడో ఆమోదించింది. అయితే పరిస్థితుల పరిస్థితులలో ఇది జరగాలని కోరింది. ఐక్యరాజ్య సమితి కూడా 1948, 1949, సమావేశాలలో ఆమోదించిన తీర్మానాలలో యీ పరిస్థితు లేవిటో వివరించింది. అవి ఇంతవరకు నెరవేరనే లేదు. ఆ తీర్మానాలు రద్దయినట్లు సమితి ప్రకటించనూ లేదు, ప్రజాభిప్రాయ సేకరణ క్రొత్త పరిస్థితులలో సాగాలని సూచించలేదు. తీర్మానాల ప్రకారం పాక్ సేనలు వైదొలగాలి. సాయుధ మూకలుకూడా వెళ్ళిపోవాలి. ఇవి రుగ్రమణ సాగించాయనడంలో సందేహం లేదు. ఇవి వుపసంహరించు కున్నాక, శాంతి భద్రతల కవసరమైన భారత సేనలు మాత్రమే వుండాలని తీర్మానాలు కోరాయి. భారత పరిపాలనను కూడా తీర్మానాలు ఆమోదించాయి.

"అయితే శ్రీ నెహ్రూ యీ నిర్ణయాలకు అంతగా పట్టింపు ఇవ్వలేదు. పైగా పాక్ సేనలను కూడా కొద్దిగా వుంచుకోమన్నారు. కాశ్మీర్‌ను దురాక్రమణ నుంచి రక్షించిన భారత సేనల సంఖ్య విషయమై పాక్ వాదాన్ని మాత్రం ఆయన ఖండించారు. ఈ పరిస్థితులలో పాకిస్తాన్ సమితి తీర్మానాలను ధిక్కరించింది. ఇంకా ధిక్కరిస్తూ సేనలను పెంచుతోంది."

పాకిస్తాన్‌లో నే ఎన్నికలు లేవు

కాశ్మీర్‌ను పాకిస్తాన్ కబళించి వుంటే ప్రజాభిప్రాయ సేకరణే అసలు జరిగివుండేదికాదు. తూర్పు బెంగాల్‌లో తప్ప అసలు పాకిస్తాన్‌లోనే ఎన్నికలు జరగలేదు. ఇక పాక్ కాశ్మీరులో జరగలేదంటే ఆశ్చర్యమేముంది!

"భారత కాశ్మీరులో 1951 లో ఎన్నికలు జరిగాయి. తిరిగి జరగబోతున్నాయి. ఇది ఆపాలనే పాకిస్తాన్ వాంఛ. దీనికోసమే కాశ్మీరు సమస్యను తిరిగి లేవదీసింది. భద్రతా సమితిని భారతదేశం ధిక్కరించలేదు. ఫలానా విధంగా చెయ్యమని సమితి ఆదేశించి వుండలేదు. కాశ్మీరు భారత అంతర్భాగం కాదని మాత్రం భద్రతాసమితి అభిప్రాయం నెల్లడించింది."

మహారాజా ఇష్టం ప్రకారమే జరిగింది

"బ్రిటిష్ పార్లమెంటు ఆమోదించిన భారత స్వాతంత్ర్య చట్టం ప్రకారం కాశ్మీరు మహారాజా తమ ఇష్టం ప్రకారం భారతదేశంలో చేరిపోయారు. కనుక కాశ్మీరు భారత అంతర్భాగం అయింది. అయినా ఎన్నికలు జరిపిస్తానని భారతదేశం మాట ఇచ్చింది. మొదటిసారి ఎన్నికలలో మెజారిటి పక్ష అభ్యర్థులను కొందరు స్వతంత్రులు వోడించారు కూడా. లేదు జరిగే ఎన్నికలను ప్రపంచ ప్రతికారచయితలంతా ఆసక్తితో గమనిస్తారు. కాశ్మీరు చేరికపై ప్రజాభిప్రాయ సేకరణను భారత నాయకులు ఇప్పుడు వ్యతిరేకిస్తున్న సంగతి తెలిసినదే. అలాగే ట్రిబ్యూన్ కూడా వ్యతిరేకిస్తోంది. ప్రజాస్వామ్యం అంటే పార్లమెంటు లేదా శాసనసభకు ఎన్నికలు, అక్కడ పూర్తి చర్చలు, ప్రజా ప్రతినిధుల వత్తిడి. ఒక బలీయమయిన సమస్యపై ఓటర్లను ఒక్క క్షణంలో "అవునో" "కాదో" తేల్చి చెప్పెయ్యమనవద్దు. ఉత్తర ఐర్లాండులో ప్రజాభిప్రాయం సేకరిస్తే బ్రిటిషు ప్రభుత్వానికి కొద్ది మెజారిటి వస్తుందను కుందాం. అయితే సమస్య తీరిపోతుందా? జాతీయ వాద అనుకూల ప్రాంతాలుకూడా చాలా బలముగా వుంటాయి. సమ్మతిద్వారా ఏకీకరణచేసే శాంతియుత విధానానికి ఇది దెబ్బ. మనం ఒకసారి హిట్లర్‌ను గుర్తు చేసుకుందాం. సుడెటన్‌ల్యాండ్, సార్, డాన్‌జిగ్‌లలో జర్మనులను రెచ్చగొట్టి సార్‌లో ప్రజాభిప్రాయ సేకరణ జరిపించి గెలిచాడా లేదా? పైపస్‌లో మాత్రం? ఎటుమొగ్గుతారు? అని మనం అక్కడివారిని అడిగితే టర్కీ జాతీయులు ఆందోళన చెందుతారు. ఇవి పోగొట్టాలంటే వారికి మత, రాజకీయ రక్షణలు కల్పిస్తూ గ్రీసుతో పైపస్‌ను కలిపే పద్ధతిపై శాసనసభకు ఎన్నికలు జరపాలి."

"కాశ్మీర్, భారత, పాకిస్తాన్‌లలో మతోద్రేకాలు లేకుండా రెచ్చగొట్టవచ్చు. పక్షపాతక్షోభం అక్కడ భయంకరమైన సంఘటనలు జరిగాయి. శ్రీ నెహ్రూలాంటివారు యీ ఉద్రేకాలను అదుపులో వుంచగలుగుతున్నారు. మత రాజ్యం ఆయనకు గిట్టదు. ముస్లిములు మంత్రిపదవులతో సహా ఉన్నతి పదవులన్ని ఆక్రమించారు. కాని పాకిస్తాన్‌లో హిందువులకు చట్టరీత్యా ఆ అవకాశాలు లేకుండా చేశారు. భారత దేశంలోనైతే కాశ్మీరులో కూడా సమాన హక్కులను అదుపులో వుంచుతున్నారు. కాశ్మీరు మధ్యయుగపు భావాలనుంచి విడివడి శీఘ్రగతిలో అభివృద్ధి అవుతోంది. విద్యా, వైద్య, గ్రామీణాభివృద్ధి, రంగాలలో ఎంతో ముందుకుపోతోంది. నూతన పరిశ్రమలు ప్రారంభిస్తున్నారు. కాశ్మీరును స్వాధీనం చేసుకోవడం భారతదేశం ఇష్టం లేదు. ఆజ్ఞానం, దారిద్ర్యం, నిరుద్యోగం అన్న ప్రగాఢ భావంతో పోరాడుతోంది."

"అక్కడ ప్రజాభిప్రాయ సేకరణ జరిగి పాకిస్తాన్ శ్రీ లలిమా ఇస్లామిక్ రిపబ్లిక్‌లో చేరినే పరిపాలన సాగుతోంది. శరణార్థుల రాకపోకలు తిరిగి ప్రారంభం, కొనసాగుతాయి, కొనుకటి ఫీభత్సం దుర్మార్గాలు నశిస్తాయి."

తూరు పాకిస్తాన్‌కు స్వాతంత్ర్యం

కోరాలని అవామీలీగ్ నిర్ణయం

ఢాక్కా, మార్చి 1: [illegible] కాన్ఫరెన్స్, విదేశీ వ్యవహారాలు [illegible] తతిమా అన్ని విషయాలలోను తూర్పుపాకిస్తానుకు పూర్తి స్వేచ్ఛ కావాలని రాష్ట్ర శాసనసభ్యులు [illegible] సమావేశంలో చర్చకు రానున్న [illegible] తీర్మానాన్ని బలపర్చడ [illegible] అవామీలీగ్ నిర్ణయించింది. [illegible] పార్టీ సభ్యులకు ఆ విషయం [illegible] ఆదేశ మిచ్చింది. [illegible] పాకిస్తాన్ ముఖ్యమంత్రి [illegible] రహిమాన్ ఖాన్ అధ్యక్షులవుతారు.

భీమవరంలో అఖిలభారత బాల్ బాడ్మింటన్ పోటీల నిర్వాహకవర్గం—ఆటలలో చైనల్సులో పాల్గొన్న తిరుచిరపల్లి, వరంగల్లు జట్లు, బహుమతులు ఇచ్చిన శ్రీమతి జి. సుబ్బరాజు.

కర్నూలులో గతవారం షేక్ దావూద్ కవికి సన్మానం చేశారు. ఎడమనుంచి శ్రీ యం. డి. వెంకటసుబ్బయ్య, శ్రీ జటావల్లభుల పురుషోత్తము శ్రీ జాస్తి వేంకటనరసయ్య, శ్రీ షేక్ దావూద్ కవి, శ్రీ కోట సుందరరామశర్మ, శ్రీ డి. వి. సుబ్బాశాస్త్రి.

వింత అనుభవం

'మేఘదూత్' చోదకునికి నెహ్రూ అభినందన

న్యూఢిల్లీ, మార్చి 2: రాయదూర్ వద్ద బలవంతంగా విమానం నిలిపివేసి, ప్రమాదాన్ని నివారించిన 'మేఘదూత్' చోదకుడు శ్రీ రూఫస్‌ను, తక్కిన పరివారాన్ని శ్రీ నెహ్రూ ప్రశంసించారు. ఎలాంటి ప్రమాదం లేకుండా, విమానం దిగడం ఎంతో ఆనందమైందనీ, మీకు ఎలాంటి చిక్కు కలగకుండా ఉండాలని ప్రతి భారతీయుడు హృదయపూర్వకంగా వాంఛిస్తున్నాడనీ కమ్యూనిస్టుపక్ష కార్యదర్శి శ్రీ అజయ్‌ఘోష్ వ్రాసిన లేఖకు ఇచ్చిన సమాధానంలో చోదకుల నైపుణ్యాన్ని శ్రీ నెహ్రూ మెచ్చుకున్నారు.

ఆ సమయంలో మన విమాన చోదకులు ఎంతో ప్రశాంతంగాను, సమయస్ఫూర్తిగాను, నిపుణతతో వ్యవహరించారని, శ్రీ నెహ్రూ అన్నారు. గాలిలో నిప్పంటుకొనడం అతి ప్రమాదకరమే. దానిని వెంటనే ఆర్పకపోతే, ఏమైనా అయిఉండేది. ఇంతలో నేను అదృష్టవంతుణిని అనుకుంటా. ఏది ఏమైనా ఇది చాలా వింత అనుభవం అన్నారు నెహ్రూ.

ఈ లేఖలను గెంటినీ 'న్యూసజ్' అనే కమ్యూనిస్టుపత్రి వారపత్రికలో ప్రకటించారు.

మేఘదూతను నడపినవారిలో శ్రీ ఆర్. ఎ. రూఫస్ కెప్టెన్‌గా ఉన్నారు. జయసింగ్, లెఫ్టినెంట్ శర్మ పాడింగ్టన్, నాయర్, కర్నల్ నాయర్ పాత్రిక, కేవు తక్కిన విమాన చోదక బృందంలోనివారు.

ఒంగోలు ప్రాంతంలో కలరావల్ల ఒకని మృతి

ఒంగోలు, మార్చి 2: ఇక్కడికి అయిదుమైళ్ళ దూరంలో ఉన్న ఇనమనమెట్లూరు గ్రామంలో కలరావచ్చిన ఇరువురిని స్థానిక ప్రభుత్వ ఆస్పత్రిలో చేర్చడమైనది. వారిలో ఒకరు మృతి చెందారు.

తోటూకోలోని ఇతర ప్రాంతాలలో కూడా కలరా వ్యాపిస్తున్నట్లు వార్తలు వచ్చినవి.

పురపాలక సంఘ ఆరోగ్య శాఖాధికారులు పట్టణంలో కలరా నివారణకి తగు చర్యలు జరుపుతున్నారు. (స్వ.వి.)

ఈ ఏడాదిలో ఈజిప్ట్ ప్రతి

చర్చలకై వాణిజ్య ప్రతినిధివర్గం రాక

న్యూఢిల్లీ, మార్చి 3: ఈజిప్షియన్ వాణిజ్య ప్రతినిధివర్గం ఒకటి భారత ప్రభుత్వంతో చర్చలు జరపడానికి త్వరలో వస్తున్నది. ఈజిప్టు ప్రతి ఏడాదీ, 1957 లో ప్రతి సంవత్సరం, మొదలగు సమస్యలు చర్చిస్తారు.

భారత ప్రతినిధివర్గం

బాంగ్‌కాక్‌లో వచ్చేవారం జరుగనున్న ఆసియా ఆర్థికసంఘ వాణిజ్య శాఖ సమావేశానికి వెళ్లనున్న భారత ప్రతినిధివర్గానికి వాణిజ్య శాఖ సంయుక్త కార్యదర్శి శ్రీ కె. బి. లాల్ నాయకత్వం వహిస్తారు. బుధవారం నాడు శ్రీ లాల్ బయలుదేరుతారు. మొత్తం ప్రతినిధివర్గానికి మంత్రి శ్రీ కర్మార్కర్ నాయకత్వం వహిస్తారు. ఆర్థికసంఘ సమావేశం (అన్ని శాఖలు పాల్గొంటాయి) యీనెల 15 నుంచి ప్రారంభమవుతుంది.

ప్రభుత్వ తీర్థకొల పరపతి విధానం ఆధారంగా పరస్పర సహకారం పెంపొందించుకోవడానికి చర్చించే నిమిత్తం "వైడ్ క్రాఫ్ ఎక్స్‌పోర్ట్ సంస్థ" పాలకవర్గ అధ్యక్షుడు శ్రీ బెర్నార్డ్ బిట్నర్ త్వరలో వస్తున్నారు.

సాంఘిక సంక్షేమ సలహా సంస్థ

చిత్తూరుజిల్లా కేంద్ర బాలానంద సంఘం విజ్ఞప్తి

చిత్తూరు, ఫిబ్రవరి 21: జిల్లా కేంద్ర బాలానంద సంఘ సర్వసభ్య సమావేశం ఇటీవల శ్రీ ఎ. దామోదరం అధ్యక్షతన జరిగింది. సంఘానికి మరో మూడేళ్ల పాటు అధ్యక్షులుగా శ్రీ ఎ. దామోదరంను ఏకగ్రీవంగా యెన్నుకొంటూ, కార్యనిర్వాహక వర్గాన్ని ఏర్పాటు చేసుకొనే అధికారం యిచ్చారు. యీ క్రిందివారిత్తో అధ్యక్షుడు కార్యనిర్వాహక వర్గాన్ని ఏర్పాటు చేశారు.

శ్రీ ఎ. దామోదరం (అధ్యక్షులు, కోశాధికారి), శ్రీయుతులు ఎ. శ్రీనివాసులు నాయుడు, జి. భవానీశంకర్ (ఉపాధ్యక్షులు), శ్రీ జి. మునిరత్నం నాయుడు (ప్రధాన కార్యదర్శి), శ్రీయుతులు ఎం. ఎస్. రావు, జి. దేశప్ప (సహాయ కార్యదర్శులు), శ్రీయుతులు వై. ఎస్. లక్ష్మీనరసింహం, ఎస్. రామకృష్ణమూర్తి, డి. చంద్రశేఖరనాయుడు, డి. వాసుదేవ్, ఒ. గురువిశెట్టి, పి. ఆర్. శివశంకరరెడ్డి, కె. ఎల్. దాము, జి. విశ్వనాథరెడ్డి, ఎ. ఎల్లయ్య, ఎన్. సౌందర్, కె. జయరామనాయుడు (కార్యనిర్వాహక వర్గ సభ్యులు).

ఆంధ్రప్రదేశ్ సాంఘిక సంక్షేమ సలహాసంస్థలో ఆంధ్రరాష్ట్రంలోని బాలసంఘాలకు ప్రాతినిధ్యం లేనందుకు తమ విచారాన్ని తెలియజేస్తూ, శిశు సంక్షేమ కార్యక్రమాల నిర్వహిస్తున్న బాల సంఘాలకు ప్రాతినిధ్యం సంక్షేమ సలహా సంస్థలో యివ్వాలని [illegible] సమావేశం ఏకగ్రీవంగా తీ[illegible]

బాంగ్‌కాక్‌లో ప్రశాంతత

విదేశీ రాయబారులకు ప్రభుత్వస్వాగతం

బాంగ్‌కాక్, మార్చి 3: నిన్నటి నేడు ప్రశాంతంగా వున్నది. నిన్నటికంటే ఇవ్వాళ చాలా తక్కువమంది సైనికులు కన్పించారు. పాయుధ శకటాలుకూడా అంతే లేవు.

ఎన్నికల ఫలితాలింకా వస్తూనే వున్నాయి. ఫీల్డుమార్షల్ పిబుల్‌సాంగ్రాం ప్రభుత్వస్థానానికి ఇప్పటికి పగం స్థానాలు లభించాయి. ఇంకా 32 స్థానాల ఫలితాలురావాలి. ప్రభుత్వానికి64, డిమెక్రాట్లకు26, అతివాదపక్షాలకు 16, చిల్లరపార్టీలకు స్వతంత్రులకు మరికొన్ని లభించాయి.

గతరాత్రి ప్రధాని విద్యార్థి నాయకులతో చర్చించారు.

ప్రజలు ప్రశాంతంగావుండాలని ప్రభుత్వంపట్ల, రాజ్యాంగంపట్ల విశ్వాసంవుంచాలని, దేశంలో కొందరు ప్రముఖులు విదేశీసహాయంతో ప్రభుత్వంపై కుట్రపన్నుతున్నారనీ ప్రధానిచేసిన ప్రకటన ప్రతులను విదేశీరాయబార కార్యాలయాలకు అందజేశారు.

శరణార్థుల ఆస్తి

పాక్ చట్టంపట్ల ఆందోళన

న్యూఢిల్లీ, మార్చి 2: శరణార్థుల ఆస్తిపాస్తుల నిర్వహణ విషయమై పాకిస్తాన్ పార్లమెంటు ఇటీవల ఆమోదించిన బిల్లుపట్ల సర్వేమ పాకిస్తాన్ అల్ప సంఖ్యాకవర్గాలు చాలా ఆందోళన చెందుతున్న విషయాన్ని అధికార వర్గాలు ధృవపరుస్తున్నాయి. ఈ బిల్లు మూలంగా శరణార్థుల ఆస్తుల నిర్వహణాధికారులకు విశేషాధికారాలు లభిస్తాయి. అల్ప సంఖ్యాకులను వారు పీడించవచ్చు. మన దేశంలో శరణార్థుల ఆస్తిపాస్తుల సక్రమపాలన విషయమై 1953-1954 లలోనే సరియైన న్యాయసమ్మతమైన చట్టాలు రూపొందాయి. నిర్వాహకుల అధికారాలు తగ్గించివేశారు. మొదట్లో 1953 లోనే పాకిస్తాన్ యిట్టి సూచనలు చేసింది. వాటిని మనం మన్నించినా పాకిస్తాన్ ప్రభుత్వం మాత్రం ఇప్పటికి ఒక చట్టాన్ని—అదయినా ఒక చెట్లో యిస్తూ మరొక చేతితో లాగివేసే విలు వుంటే ట్లుగా—రూపొందించింది. అసలు శరణార్థి, శరణార్థి ఆస్తి, అంటే స్పష్టమైన నిర్వచనాలే చేయలేదు.

బాగా అదా! ఒకే ఒకసారి తోముకుంటే

కాల్గేట్ డెంటల్ క్రీమ్

85% వంతుల వరకు

దంతక్షయం

దుర్గంధం

కలిగించే

క్రీములను

తొలిగిస్తుంది

కాల్గేట్‌కు నిదర్శనమున్నది! ఒకే ఒక సారి తోముకుంటే దుర్గంధాన్ని తక్షణం అవుతుంది.

ప్రతి రోజూ ఉదయం మొదటిసారిగా కాల్గేట్‌తో పళ్లుతోముకున్నవుడే దుర్గంధానికి కారణమైన క్రిములలో నూటికి 85 వంతులను తొలగిస్తుంది. నోటిలో పుట్టే దుర్గంధాన్ని కాల్గేట్ తక్షణమే అవుతుందని పదింట ఏడింట విషయంలో బుజువైంది.

కాల్గేట్ కునిదర్శనమున్నది! ఒకే ఒక సారి కాల్గేట్ తోముకుంటే దంతక్షయానికి కారణమైన క్రిములను 85% వంతులు తొలిగిస్తుంది

కాల్గేట్ తోముకున్నవుడల్లా దంతక్షయానికి కారణమైన క్రిములలో నూరింట 85 వంతులను తొలిగిస్తుంది! బుజించగానే కాల్గేట్ తోముకోవడంవల్ల దంతక్షయాన్ని ఎక్కువగా నిరోధించిందని పరిశోధనలలో బుజువైంది.

కాల్గేట్‌కు నిదర్శనమున్నది! రుచికి దేశంలో మన్ననపొందింది!

కాల్గేట్ కమ్మనిసువాసననే ఇండియామొత్తంలో స్త్రీ, పురుషులు, బాలబాలికలు కోరుకుంటారు. దేశంలో జరిగిన పరిశోధనలలో సువాసనకు కాల్గేట్‌నే ఎంచుకుంటారని తేలింది.

కాల్గేట్ ఒక్కటే ఈ మూడింటినీ చేస్తుంది! పండ్లను పరిశుభ్రం చేస్తూనే దుర్గంధాన్ని నివారించి, దంతక్షయాన్ని నిరోధిస్తుంది!



ఇండియాలో విశేషంగా అమ్మకమౌతున్న టూత్ పేస్టు ఎకానమీ సైజు కొనండి — అదా చేసుకోండి.

మిగుల్చువారు

మంచి

సేవ

చేస్తారు

మన రెండవ పంచవర్ష ప్రణాళిక రాబోయే ఐదు సంవత్సరాల కాలంలో నవ భారత నిర్మాణ మనే కార్య భారానికి మొత్తము రూ. 4,800 కోట్లు వెచ్చించ దలచుకుంది. ఈ పెద్ద మొత్తంలో 500 కోట్ల రూపాయలు నేషనల్ సేవింగ్స్ మీద ఆధారపడి వుంది. మీవంతు ఎంత చిన్న మొత్తమైనా సరే, దేశాభివృద్ధికి తోడ్పడుతుంది.

భారత దేశపు భావికై పెట్టుబడి పెట్టండి

నేషనల్ సేవింగ్స్

దేశ సౌభాగ్యానికి

ఈ చిన్న మొత్తములు దాచుటనే ఏర్పాటును గూర్చిన ఇతర వివరములను, వివరములను రాయవలెనా, ది నేషనల్ సేవింగ్స్ కమిషనర్, సిమ్లాకుగాని, మీ రాష్ట్రములోని రీజినల్ సేవింగ్స్ ఆఫీసర్‌కుగాని వెంటనే వ్రాయండి.

DA 56 212 TC

Printed and Published for Nageswara Rao Estates (private) Ltd., by S. Radha Krishna. at The Andhra Patrika Press, 6 & 7 Thambu Chetty St., Madras-1. Editor S. Sambhu Prasad.